S TV SAMAYAM

epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక | తెలుగు దినపత్రిక



సమయం

విలేకరులు కావలెను

ఫోన్ నెం : 99483 13985/ 89789 80131



సంపుటి: 19 | సంచిక: 67 | ఎడిటర్ : విక్రం కుమార్ | శనివారం 20 డిసెంబర్ 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 12 | వెల:రూ.5 |




# 41 మంది మావోయిస్టుల సరెండర్





**వీరిలో కీలక నేత ఎర్రగొల్ల రవి**

- తెలంగాణ రాష్ట్ర కమిటీకి చెందిన మరొకరు..
- మరో 11 మంది పీఎల్‌జీఏ కమిటీ సభ్యులు
- తొమ్మిది మంది దండకారణ్య టీమ్ మెంబర్స్
- తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి ఎదుట లొంగుబాటు

**న్యూఢిల్లీ :** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి అత్యుత్తమ రహదారి కనెక్టివిటీని కల్పించడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టి సారించారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా ఆయన కేంద్ర రహదారి రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో సమావేశమయ్యారు. రాజధాని నగరాన్ని దేశంలోని ప్రధాన నగరాలతో అనుసంధానించే కీలకమైన జాతీయ రహదారుల ప్రాజెక్టులకు సహకారం

మిగతా 2 లో

# ఎంపీలకు స్పీకర్ ఓంబిర్లా తేనీటి విందు



సరదాగా ముచ్చటించుకున్న సభ్యులు
హాజరైన ప్రధాని మోడీ, రాజ్‌నాథ్ సింగ్
ప్రధాని విదేశీ పర్యటనపై ప్రియాంక ఆరా

4

## పార్లమెంట్ నిరవధిక వాయిదా

చివరిరోజు ఎలాంటి కార్యక్రమాలు చేపట్టకుండానే ముగింపు

4



# అమరావతి కనెక్టివిటీయే లక్ష్యం

ఢిల్లీలో కేంద్ర మంత్రి గడ్కరీతో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ

కృష్ణా నదిపై ఆరు లేన్ల ఐకానిక్ వంతెన నిర్మించాలని విజ్ఞప్తి

రాజధానిని లాజిస్టిక్స్ నోడ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యమని వెల్లడి

5



2

## ఫిల్మ్ మేకర్స్‌కి బెస్ట్ స్టేట్

ఫిల్మ్, టెలివిజన్ ఎకో సిస్టమ్ మరింత అభివృద్ధి

షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో మంత్రి కోమటిరెడ్డి



## మంగళగిరి, రాజమండ్రి టీడీపీ అడ్డా

రాజమండ్రి పర్యటనలో లోకేశ్

.. వివరాలు 5లో



## కొల్లాపూర్ సరిహద్దుల్లో పులి సంచారం

పాదముద్రలు గుర్తించిన అటవీ అధికారులు

.. వివరాలు 2లో



## ఆ ఐదు గ్రామాలను తెలంగాణలో కలపండి

చంద్రబాబుకు జాగృతి అధ్యక్షురాలు కవిత వినతి

కేంద్రాన్ని కోరిన కవిత

.. వివరాలు 3లో

# ఉద్యోగ నియామకాల్లో పారదర్శకత

ఉద్యోగ నియామకాల విషయంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్లు వేగంగా స్పందిస్తున్నాయని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ల జాతీయ ఈ సదస్సులో దేశంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్లు ఎదుర్కొంటున్న సవాళ్లపై చర్చించారు.

2

- సమస్యలపై వేగంగా స్పందించి.. చర్యలు తీసుకోవాలి
- వికసిత భారత్ లక్ష్య సాధనలో సర్వీస్ కమిషన్ల పాత్ర కీలకం
- పబ్లిక్ సర్వీస్ కమిషన్ల జాతీయ సదస్సులో రాష్ట్రపతి ముర్ము




# ప్రజావాణితో సమస్యలకు పరిష్కారం

74శాతం ఫిర్యాదులు పరిష్కరించాం

రెండేళ్ల ప్రజావాణి వార్షికోత్సవంలో భట్టి



**హైదరాబాద్, డిసెంబర్ 19:** ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా సమస్యల పరిష్కారమే రాష్ట్ర ప్రభుత్వం ధ్యేయమని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఇందు కోసం తామంతా అహరహం శ్రమిస్తున్నామని అన్నారు. అలాగే సమస్యల పరిష్కారానికి ప్రజావాణి ప్రారంభించిన రెండేళ్లల్లో ఇప్పటి వరకు 74 శాతం ఫిర్యాదులు పరిష్కరించామని తెలిపారు. బేగంపేట ప్రజాభవన్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి ప్రజావాణి 2వ వార్షికోత్సవానికి భట్టి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ప్రజావాణి ఇన్‌ఛార్జి దివ్యదేవరాజన్ తదితరులు పాల్గొన్నారు.

మిగతా 2 లో



# రాజీనామా చేయించి ఎన్నికలకు రండి

**ఎవరి సత్తా ఏంతో ప్రజలు నిర్ణయిస్తారు**

**సీఎం రేవంర్‌రెడ్డికి కేటీఆర్ సవాల్**

.. వివరాలు 3లో

66 శాతం ప్రజలు కాంగ్రెస్‌తోనే ఉన్నారన్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. ఆ మాటలు నిజమైతే బీఆర్ఎస్ నుంచి ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేలతో రాజీనామాలు చేయించి ఉపఎన్నికలకు రావాలని డిమాండ్ చేశారు.




# ఫోన్ ట్యాపింగ్ కేసు

## ప్రభాకర్ రావు కస్టోడియల్ పొడిగింపు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 19:** తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో కీలక నిందితుడు, ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణ గడువును మరోవారం రోజుల పాటు పొడిగించింది సుప్రీం కోర్టు. డిసెంబర్ 25 వరకు కస్టోడియల్ విచారణ చేసేందుకు సుప్రీంకోర్టు అనుమతి ఇచ్చింది. గురువారం ప్రభాకర్ రావు వారం రోజుల కస్టోడియల్ విచారణ పూర్తి అయిన విషయం తెలిసిందే. అయితే ట్యాపింగ్ కేసులో మరికొన్ని రోజులు విచారణ చేయాలని సుప్రీంకోర్టును సిట్ కోరింది. వారం రోజుల కస్టోడియల్ విచారణ రిపోర్ట్‌ను ఉన్నత న్యాయస్థానానికి సిట్ అందజేసింది. దీంతో ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణను వారం రోజుల పాటు పొడిగింపుకు సుప్రీం కోర్టు అనుమతి ఇచ్చింది. డిసెంబర్ 26న పోలీస్ కస్టడీ నుంచి ప్రభాకర్ రావును విడుదల చేయాలని.. తదుపరి విచారణ వరకు ఎలాంటి వ్యతిరేక చర్యలు తీసుకోవద్దని స్పష్టం చేసింది. పోలీసుల దర్యాప్తుకు సహకరించాలని ప్రభాకర్ రావును సుప్రీంకోర్టు ఆదేశించింది. అంతేకాకుండా ఇంటి నుంచి ఆహారం తెచ్చుకునేందుకు, అవసరమైన మందులు తీసుకునేందుకు ప్రభాకర్ రావుకు సుప్రీం కోర్టు అనుమతి ఇచ్చింది. కాగా.. కొత్త సిట్ ఏర్పాటుతో ట్యాపింగ్ కేసు మరింత వేగవంతంగా విచారణ జరిగే అవకాశం ఉంది. హైదరాబాద్ సీపీ సజ్జనార్ నేతృత్వంలో సిట్ విచారణ కొనసాగనుంది. కొత్తగా ఏర్పాటు చేసిన సిట్‌లో 9 మంది అధికారులు ఉన్నారు. సీపీ సజ్జనార్‌తో పాటు రామగుండం సీపీ ఆంబరి కిషోర్ జా కూడా సిట్‌లో ఉన్నారు. గతంలో వెస్ట్ జోన్ డీసీపీగా ఉన్న సమయంలో ఫోన్ ట్యాపింగ్ కేసులో సిద్దిపేట సీపీ విజయ్ కుమార్ కీలకంగా వ్యవహరించిన విషయం తెలిసిందే. మాదాపూర్ డీసీపీ రితి రాజ్, మహేశ్వరం డీసీపీ నారాయణ రెడ్డితో పాటు రవీందర్, వెంకట గిరి, కేఎస్ రావు, శ్రీధర్, నాగేందర్ రావుతో కొత్త సిట్ ఏర్పాటు అయ్యింది.

# ఐటీ ఉద్యోగులకు గంజాయి సరఫరా

## రాయదుర్గలో భారీగా గంజాయి స్వాధీనం

**హైదరాబాద్, డిసెంబర్ 19:** రాష్ట్రంలో గంజాయి సరఫరాను అడ్డుకునేందుకు పోలీసులు అనేక రకాలుగా చర్యలు తీసుకుంటున్నారు. గంజాయిని అమ్ముతున్నా, కొనుగోలు చేసినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేస్తున్నారు. అయినప్పటికీ ఎక్కడో చోట గంజాయి సరఫరా జరుగుతూ పట్టుబడటం పోలీసులకు సవాల్‌గా మారింది. తాజాగా నగరంలోని రాయదుర్గం పోలీస్‌స్టేషన్‌లో భారీగా గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఐటీ ఉద్యోగులే టార్గెట్‌గా గంజాయి సరఫరా చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. పక్కా సమాచారంతో రంగంలోకి దిగిన మాదాపూర్ ఎస్వోటీ పోలీసులు.. గంజాయి సరఫరా చేస్తున్న సోహెల్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుని వద్ద నుంచి 17 కేజీల గంజాయి, 2 గ్రాముల ఎండీఎంఏ (ఓఆఓం) డ్రగ్‌ను స్వాధీనం చేసుకున్నారు. మహారాష్ట్రలోని నాందేడ్ నుంచి గంజాయి తెచ్చి ఐటీ ఉద్యోగులకు నిందితుడు సోహెల్ సరఫరా చేస్తున్నట్లు పోలీసుల విచారణలో బయటపడింది. సోహెల్‌తో పాటు గంజాయి వినియోగించిన ఐదు మంది కస్యూమర్లను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసిన రాయదుర్గం పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# కొల్లాపూర్ సరిహద్దుల్లో పులి సంచారం

## పాదముద్రలు గుర్తించిన అటవీ అధికారులు

## అప్రమత్తంగా ఉండాలని గ్రామంలో చాటింపు

**కొల్లాపూర్, డిసెంబర్ 19:** కొల్లాపూర్ రేంజ్ సోమశిల సెక్షన్ సరిహద్దు గ్రామాలలోని ఎంగంపల్లి తండా గ్రామ పరిధిలో పెద్దపులి సంచారం కలకలం రేపుతుంది. సమాచారం అందిన వెంటనే జిల్లా అటవీ శాఖ ఉన్నతాధికారులు డీఎఫ్‌వో, ఎఫ్‌డీవో, ఎఫ్ఆర్‌వో ఆదేశాల మేరకు కొల్లాపూర్ అటవీ శాఖ అధికారులు రంగంలోకి దిగారు. ఎంగంపల్లి తండా గ్రామ పరిసర ప్రాంతాలు, వ్యవసాయ పొలాలు, అటవీ సరిహద్దు ప్రాంతాల్లో అధికారులు విస్తృతంగా పరిశీలనలు చేపట్టారు. ఈ పరిశీలన సమయంలో పొలాల్లో కనిపించిన పాదముద్రలు, ఇతర ఆనవాళ్లను సాంకేతికంగా పరిశీలించిన అనంతరం అవి పెద్దపులికి చెందిన జాడలేనని అటవీ శాఖ అధికారులు కాశన్న, ముజీబ్ ఘోరి నిర్ధారించారు. ఎంగంపల్లి తండాతో పాటు అటవీ సరిహద్దు గ్రామ సర్పంచ్ గోపి నాయక్ ఆధ్వర్యంలో గ్రామాలలో ప్రజలకు అప్రమత్తంగా ఉండాలని చాటింపు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యంగా రాత్రి సమయాల్లో పొలాల వద్ద ఒంటరిగా వెళ్లవద్దని, చిన్న పిల్లలను అటవీ ప్రాంతాల వైపు పంపవద్దని, గొర్లు, పశువులను కాపాడే సమయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పులి కనిపించినా లేదా అనుమానాస్పద కదలికలు గమనించినా వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించాలని కోరారు. ఎవరు కూడా పంట పొలాల్లో ఉచ్చుల్లు గాని, కరెంట్ గాని పెడితే అటవీ చట్టం 1972 ప్రకారం 10 సంవత్సరాల జైలు శిక్ష ఉంటుందని తెలిపారు. ప్రజల భద్రతకు ఎలాంటి లోటు లేకుండా చర్యలు తీసుకుంటామని అటవీ శాఖ కొల్లాపూర్ రేంజ్ అధికారి మక్దూం హుస్సేన్ స్పష్టం చేశారు.



# ఉద్యోగ నియామకాల్లో పారదర్శకత

- సమస్యలపై వేగంగా స్పందించి..చర్యలు తీసుకోవాలి
- వికసిత భారత్ లక్ష్య సాధనలో సర్వీస్ కమిషన్ల పాత్ర కీలకం
- పబ్లిక్ సర్వీస్ కమిషన్ల జాతీయ సదస్సులో రాష్ట్రపతి ముర్ము



**హైదరాబాద్, డిసెంబర్ 19:** ఉద్యోగ నియామకాల విషయంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్లు వేగంగా స్పందిస్తున్నాయని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. రామోజీ ఫిల్మ్‌సిటీలో నిర్వహించిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ల జాతీయ సదస్సుకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సదస్సులో పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నా. 1950 తర్వాత యూపీఎస్సీ, పబ్లిక్ సర్వీస్ కమిషన్ల ఏర్పాటు మొదలైంది. ఈ విషయంలో అంబేద్కర్ కీలక పాత్ర పోషించారు. నియామకాల్లో పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యమివ్వాలి. ఎదురవుతున్న సవాళ్లకు త్వరితగతిన పరిష్కారం అవసరం అని అన్నారు. నియామకాల్లో పారదర్శకత, ప్రజల్లో విశ్వసనీయత పెంచడంపై దృష్టి సారించాలని పబ్లిక్ సర్వీస్ కమిషన్లకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సూచించారు. నియామకాల్లో ఎదురవుతున్న సవాళ్లకు త్వరితగతిన పరిష్కరించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. 2047 వికసిత భారత్ లక్ష్య సాధనలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ల పాత్ర కీలకమని పేర్కొన్నారు. అలాగే నియామకాల్లో పారదర్శకత, నైతికత అవసరమని స్పష్టం చేశారు. నైపుణ్యాలు నేర్పవచ్చని కానీ సమగ్రత లోపాన్ని మాత్రం భర్తీ చేయలేమన్నారు. టెక్నాలజీ సవాళ్లను ఎదుర్కొనేలా పబ్లిక్ సర్వీస్ కమిషన్లు ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని కమిషన్ చైర్మన్లకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సూచించారు. రెండు రోజుల పాటు ఈ సదస్సు జరగనుంది. దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్లు.. ఈ సదస్సుకు హాజరయ్యారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్లు ఎదుర్కొంటున్న సవాళ్లు, పరీక్షల నిర్వహణలో అనుసరించాల్సిన పద్ధతులు, పరస్పర సహకారంపై ఈ సదస్సులో చర్చించనున్నారు. సదస్సుకు హాజరైన రాష్ట్రపతి ముర్ముకు రామోజీ ఫిలిం సిటీలో ఘన స్వాగతం పలికారు. ఆమె వెంట తెలంగాణకు చెందిన పలువురు మంత్రులతోపాటు ఉన్నతాధికారులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మయూపీఎస్సీ చైర్మన్ అజయ్‌కుమార్, యూపీఎస్సీ కార్యదర్శి శశి రంజన్ కుమార్ తదితరులు హాజరయ్యారు. ఈ సదస్సు శనివారంతో ముగియనుంది. ఈ సదస్సుకు భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ హాజరుకానున్నారు. అంతకుముందు బొల్లారం రాష్ట్రపతి భవన్ నుంచి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము రామోజీ ఫిల్మ్‌సిటీకి చేరుకున్నారు. దేశంలోని పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్‌పర్సన్ల జాతీయ సదస్సుకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. శీతాకాల విడిది కోసం హైదరాబాద్ వచ్చిన ద్రౌపదీ ముర్ము.. బొల్లారంలోని రాష్ట్రపతి నిలయం నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో రామోజీ ఫిల్మ్‌సిటీకి చేరుకున్నారు. రాష్ట్రపతి వెంట గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, మంత్రి సీతక్క ఉన్నారు. దేశంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్లు ఎదుర్కొంటున్న సవాళ్లపై చర్చించారు. సదస్సు అనంతరం సాయంత్రం రామోజీ ఫిల్మ్‌సిటీలో వివిధ ప్రదేశాలను ద్రౌపదీ ముర్ము సందర్శించారు.

# ప్రజావాణితో సమస్యలకు పరిష్కారం

మొదటి పేజీ తరువాయి

ఈ కార్యక్రమంలో పలువురు లబ్దిదారుల తమ అను భవాల పంచుకున్నారు. అంకితభావంతో సేవలు అందించి.. ఫిర్యాదుల పరిష్కారానికి కృషి చేసిన అధికారులను సన్మానించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లా డుతూ... రాష్ట్రంలోని వివిధ వర్గాల నుంచి వస్తున్న అనే క సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక సాఫ్ట్‌వేర్ రూపొం దించి, అన్ని శాఖలతో సమన్వయం చేస్తున్నామని తెలిపారు. ప్రజావాణికి స్పందన లేదని విపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని ఆక్షేపించారు. ఎంత దుష్ప్రచారం చేసినా ప్రజా సమస్యలు పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. అధికారానికి దూరమైన విపక్షం ఎన్ని విమర్శలు చేసినా.. తాము మరింత ముందుకు వెళ్తామన్నారు. పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో వనరులు ప్రజలకు ఉపయోగపడేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజావాణి విజయవంతం చేసిన చిన్నారెడ్డి, దివ్యాదేవరాజన్‌కు భట్టి అభినందనలు తెలిపారు.



# నిజామాబాద్ జిల్లాలో దొంగనోట్ల కలకలం

## క్రాప్‌లోన్ కట్టేందుకు వెళ్లిన రైతు వద్ద దొంగనోట్లు

## సర్పంచ్ ఎన్నికల్లో పంచినవిగా అనుమానం

## పోలీసులకు ఫిర్యాదు.. దర్యాప్తు ప్రారంభం

**నిజామాబాద్, డిసెంబర్ 19:** బ్యాంక్ రుణం కట్టేందుకు వచ్చిన వ్యక్తి దగ్గర అన్నీ దొంగనోట్లు ఉండడంతో అధికారులు ఖంగుతిన్నారు. వెంటనే పోలీసులకు ఫోన్ చేసి ఫిర్యాదు చేశారు. బ్యాంకులో పంట రుణం చెల్లించేందుకు తీసుకొచ్చిన నగదు పూర్తిగా దొంగ నోట్లుగా బ్యాంకు అధికారులు గుర్తించారు. రైతు తీసుకొచ్చిన రూ. 2,08,500 లలో అన్నీ రూ.500 నోట్లు నకిలీగా తేల్చారు. ఈ ఘటన నిజామాబాద్ జిల్లా వర్ని మండల కేంద్రంలో చోటు చేసుకుంది. బ్యాంకు అధికారులు వర్ని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. నిజామాబాద్ జిల్లాలోని జలాల్పూర్ గ్రామానికి చెందిన రైతు నరెడ్ల చిన్నసాయిలు పంట రుణం చెల్లించేందుకు గురువారం సాయంత్రం వర్ని మండల కేంద్రంలోని కెనరా బ్యాంకుకు రూ. 2,08,500 తీసుకొచ్చాడు. ఈ క్రమంలో నగదును చెల్లించేందుకు క్యాష్ కౌంటర్‌లో ఇచ్చాడు. క్యాష్ కౌంటింగ్ యంత్రంలో నోట్లను లెక్కిస్తుండగా నకిలీ నోట్లు వచ్చాయి. అప్రమత్తమైన బ్యాంకు అధికారులు, సిబ్బంది డబ్బు ఎక్కడి నుంచి తెచ్చావని రైతును ప్రశ్నించడంతో అక్కడి నుంచి పరారయ్యాడు. రైతు తీసుకొచ్చిన రూ. 500 నోట్లను బ్యాంకు సిబ్బంది క్షుణ్ణంగా పరిశీలించగా.. అవన్నీ నకిలీ నోట్లేనని గుర్తించారు. నాలుగు రూ.500 నోట్ల కట్టలపై ఒక్కొక్క కట్టపై ఒకేరకమైన క్రమసంఖ్య ఉండటాన్ని గుర్తించారు. దీంతో నకిలీనోట్లని నిర్ధరించి గురువారం రాత్రి వర్ని పోలీసులకు ఫిర్యాదు చేశారు. బ్యాంకు అధికారి పంకజ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. నకిలీ నోట్ల వ్యవహారం వర్ని మండలంలో కలకలం సృష్టించింది. పరారీలో ఉన్న రైతు కోసం పోలీసులు గాలిస్తున్నారు. అయితే ఇదంతా మొన్నటి పంచాయితీ ఎన్నికల్లో పంచిన డబ్బుగా చర్చిస్తున్అరు. ఈజీగా డబ్బు సంపాదించేందుకు కొందరు కేటుగాళ్లు నకిలీ నోట్ల ప్రింటింగ్ కు పాల్పడుతున్నారు. దొంగనోట్లను ముద్రించి గుట్టుచప్పుడు కాకుండా చలామణిలోకి తీసుకొస్తున్నారు. సర్పంచ్ ఎన్నికల్లో జోరుగా దొంగ నోట్ల చలామణి అయినట్లు అధికారులు గుర్తించారు. రంగంలోకి దిగిన పోలీసులు విచారణ చేపట్టారు. 417 రూ.500 నోట్లు నకిలీగా పోలీసులు తేల్చారు. కాగా ఇవే నోట్లను ఓ అభ్యర్థి సర్పంచ్ ఎన్నికల్లో ఓటర్లకు పంపిణీ చేసినట్లు తేలడంతో గ్రామస్థులు లబోదిబోమంటున్నారు. ఓటు వేసేందుకు నోటు తీసుకున్న వారిలో గుబులు మొదలైంది. స్థానిక ఎన్నికల్లో దొంగనోట్లు చలామణి కావడంతో సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.



# 41మంది మావోయిస్టుల లొంగుబాటు

- డీజీపీ శివధర్ ఎదుట లొంగిన నక్సల్స్
- లొంగిన వారిలో రాష్ట్ర కమిటీ కార్యదర్శి ఎర్రగొల్ల రవి
- కామారెడ్డికి చెందిన వ్యక్తిగా గుర్తింపు



**హైదరాబాద్, డిసెంబర్ 19:** నిషేధిత మావోయిస్టు పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. డీజీపీ శివధర్ రెడ్డి సమక్షంలో 41 మంది మావోయిస్టు ఆయుధాలతో సహా లొంగిపోయారు. వీరిలో బటాలియన్, వివిధ డివిజనల్, ఏరియా కమిటీ స్థాయి నాయకులు కూడా ఉన్నారు. మొత్తం 24 ఆయుధాలు, 733 తూటాలు, 8 బీజీఎల్ షెల్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. లొంగిపోయిన మావోయిస్టుల్లో ఇద్దరు తెలంగాణ వాళ్లు ఉండటం గమనార్హం. పోలీసుల వివరాల ప్రకారం.. లొంగిపోయిన వారిలో ఆరుగురు డివిజనల్/కంపెనీ స్థాయి కమిటీ సభ్యులు, 12 మంది ఏరియా/ప్లాటూన్ కమిటీ సభ్యులు, 23 మంది సాధారణ పార్టీ సభ్యులు ఉన్నారు. ఇన్సాస్ ఎల్ఎంజీ, ఏకే47, ఎస్ఎల్ఆర్, ఇన్సాస్ రైఫిళ్లు, .303 రైఫిళ్లు తదితర ఆయుధాలు లొంగుబాటులో భాగంగా అప్పగించారు. మావోయిస్టు పార్టీలో సంస్థాగత బలహీనత, నాయకత్వంపై నమ్మకం తగ్గడం, అడవుల్లో తీవ్ర జీవన కష్టాలు, భద్రతా బలగాల ఒత్తిడి కారణంగానే తాము ప్రధాన జనజీవనంలోకి రావాలని నిర్ణయించుకున్నట్లు లొంగిపోయిన మావోయిస్టులు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపుకు స్పందనగా ఈ నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. లొంగిపోయిన వారికి రాష్ట్ర పునరావాస విధానం ప్రకారం డివిజనల్ కమిటీ సభ్యులకు రూ.5 లక్షలు, ఏరియా కమిటీ సభ్యులకు రూ.4 లక్షలు, పార్టీ సభ్యులకు రూ.లక్ష చొప్పున ప్రోత్సాహకం అందించనున్నారు. ఆయుధాలపై అదనపు రివార్డు ఇవ్వనున్నారు. మొత్తంగా రూ.1.46 కోట్లకు పైగా నగదు ప్రోత్సాహకాలు లభించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ లొంగుబాటుతో తెలంగాణలో మావోయిస్టు కార్యకలాపాలు మరింత బలహీనపడతాయని, మిగిలిన అజ్ఞాత కేడర్లు కూడా హింసను వీడి జనజీవనంలోకి రావాలని పోలీసులు పిలుపునిచ్చారు. నక్సలిజాన్ని రూపుమాపేందుకు, మావోయిస్టులను ఏరివేసేందుకు కేంద్రం ఆపరేషన్ కగార్‌ను తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఎంతోమంది మావోలు భద్రతబలగాల ఎన్ కౌంటర్‌లో మృతిచెందారు. మరికొందరు పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఈ క్రమంలో తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట 40 మంది మావోయిస్టులు లొంగిపోయారు. డీజీపీ సమక్షంలో జనజీవన స్రవంతిలో మావోయిస్టులు కలిసిపోయారు.. లొంగిపోయిన వాళ్లలో ముగ్గురు రాష్ట్రస్థాయి లీడర్లు.. కొందరు హిడ్మా బెటాలియన్ కమాండర్స్ ఉన్నారు. లొంగిపోయిన వారిలో కామారెడ్డికి చెందిన రాష్ట్ర కమిటీ కార్యదర్శి ఎర్రగొల్ల రవి, ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన ఆరుగురు డివిజన్ కమిటీ సభ్యులు, ఇద్దరు తెలంగాణ వాసులు ఉన్నారు. మిగతా మావోయిస్టులంతా ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారిగా డీజీపీ శివధర్‌రెడ్డి పేర్కొన్నారు. మావోయిస్టుల వద్ద నుంచి 24 తుపాకులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. లొంగిపోయిన వారిలో ఇద్దరు సెంట్రల్ విజన్ కమాండర్లు ఉన్నట్లు డీజీపీ వెల్లడించారు. తెలంగాణ పోలీసుల మేజర్ ఆపరేషన్ సక్సెస్ తో మావోయిస్ట్ పార్టీ కి మరో ఎదురు దెబ్బ తగిలినట్లైంది.

# ఆ ఐదు గ్రామాలను తెలంగాణలో కలపండి

- పెద్దవాగు ప్రాజెక్ట్ ఆధునీకరణ పనులు పూర్తి చేయాలి
- చంద్రబాబుకు జాగృతి అధ్యక్షురాలు కవిత వినతి
- ప్రసాద్ స్కీంలో భద్రాచలానికి 200 కోట్లు విడుదల చేయండి
- కేంద్రాన్ని కోరిక కవిత



**భద్రాద్రి కొత్తగూడెం, డిసెంబర్ 19:** పరిపాలన సౌలభ్యం కోసం ఐదు గ్రామాలను భద్రాచలంలో కలపాలని ఏపీ సీఎం చంద్రబాబుకు జాగృతి అధ్యక్షురాలు కవిత విజ్ఞప్తి చేశారు. అశ్వరావుపేట పెద్దవాగు ప్రాజెక్ట్ ఆధునీకరణ పనులు పూర్తి చేయాలని రెండు రాష్ట్ర ప్రభుత్వాలకు వినతి చేశారు. ప్రసాద్ స్కీంలో భద్రాచలం రామాలయానికి 200 కోట్లు నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివాసులు, గిరిజనుల సంక్షేమం కోసం చేసిన ఖర్చులపై సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి సీతక్క శ్వేతపత్రం విడుదల చేయాలని కవిత డిమాండ్ చేశారు. జాగృతిబాటలో భాగంగా ఆమె జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ పాలనలో ఆదివాసులు, గిరిజనులకు ఏం చేశారో వెల్లడించాలన్నారు. సింగరేణి పుట్టినిల్లు ఇల్లందులో కొత్త బొగ్గు బావులు మొదలు పెట్టాలని అన్నారు. సింగరేణి కార్మికులు సంక్షేమం కోసం కాకుండా సీఎం రేవంత్ ఫుట్‌బాల్ కోసం 10కోట్లు ఖర్చు చేశారని ఆరోపించారు. ముగ్గురు మంత్రులు ఉన్న జిల్లాలో కొత్తగూడెంకు ప్రాధాన్యం లేదని విమర్శించారు. ఒక మంత్రి కొత్తగూడెంను దత్తత తీసుకోవాలని.. కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాలు పెంచాలన్నారు. మణుగూరు ఓసీ 2 ప్రైవేటీకరణ అడ్డుకుంటామని స్పష్టం చేశారు. సీతారామ ప్రాజెక్టు నీళ్లు భద్రాద్రి జిల్లాలో పొలాలకు అందించాలని డిమాండ్ చేశారు. ఆంధ్రాలో విలీనమైన ఎటపాక పురుషోత్తమపట్నం, గుండాల, పిచుకులపాడు, కన్నాయిగూడెం గ్రామాలను భద్రాచలంలో కలపాలన్నారు. ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీకి నిధులు ఎందుకు విడుదల చేయలేదని ప్రశ్నించారు. కొత్తగూడెంలో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటులో గత ప్రభుత్వం, ఈ ప్రభుత్వం నిర్లక్ష్యం చేశాయని విమర్శించారు. కొత్తగూడెం బైపాస్ రోడ్డు త్వరగా పూర్తి చేయాలన్నారు. ఆదివాసులు, గిరిజనులకు రిజర్వేషన్లు ఉన్నాయని వారిని నిర్లక్ష్యం చేయొద్దన్నారు. సింగరేణి నిర్వాసిత గ్రామాల ప్రజలకు న్యాయం చేయాలని కవిత డిమాండ్ చేశారు.

# రెండేళ్లలోనే తెలంగాణకు కొత్త దిశ

- ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకున్నాం
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- పీఆర్‌వోల వర్క్‌షాప్‌లో కీలక వ్యాఖ్యలు



**హైదరాబాద్, డిసెంబర్ 19:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం, రెండేళ్ల పాలనలోనే తెలంగాణకు స్పష్టమైన కొత్త దిశను చూపించిందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార-పౌర సంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రజలు కోరుకున్న మార్పును కేవలం రెండేళ్లలోనే వారి కళ్ల ముందే నిలబెట్టామని, ప్రజల విశ్వాసాన్ని ప్రభుత్వం నిలబెట్టుకుందని స్పష్టం చేశారు. తెలంగాణ సమాచార పౌర సంబంధాల శాఖ, మీడియా అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో నాంపల్లిలోని మీడియా అకాడమీలో జిల్లా ప్రజా సంబంధాల అధికారులతో శుక్రవారం నిర్వహించిన పునశ్చరణ తరగతులకు మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “మేము అధికారం చేపట్టిన సమయంలో రాష్ట్రం అన్ని రంగాల్లో తీవ్రమైన సంక్షోభంలో ఉంది. ఒక్కో మెట్టు ఎక్కుతూ ఆ పరిస్థితి నుంచి బయటపడి, అభివృద్ధి-సంక్షేమాలను వేగంగా అమలు చేస్తున్నాం” అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ పేదవాడికి అండగా నిలిచామని తెలిపారు. వ్యవసాయం, విద్య, వైద్యం, గృహ నిర్మాణం, సన్నబియ్యం పంపిణీ, రేషన్ కార్డులు, ఉపాధి కల్పన వంటి రంగాల్లో ప్రజా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలబెడుతున్నాయని అన్నారు. అయితే ప్రభుత్వం చేపడుతున్న మంచి కార్యక్రమాలు ఆశించిన స్థాయిలో ప్రజల్లోకి చేరడం లేదని మంత్రి అభిప్రాయపడ్డారు. ప్రజలకూ ప్రభుత్వానికీ వారధిగా ఉండాల్సిన ప్రజా సంబంధాల అధికారుల పాత్ర మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాతో పాటు డిజిటల్ మీడియాను సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ప్రతి జిల్లాకు సమర్థవంతమైన జిల్లా ప్రజా సంబంధాల అధికారులను నియమించాలని, ఇతర విభాగాల నుంచి డిప్యూటేషన్‌పై వచ్చిన ఉద్యోగులను వెనక్కి పంపించాలని, అర్హులైన ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని, ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని ఐఅండ్ పీఆర్ కమిషనర్‌ను మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి, ఐడీసీ చైర్మన్ మువ్వ విజయబాబు, ఐ అండ్‌పీఆర్ స్పెషల్ కమిషనర్ సీహెచ్ ప్రియాంక, సీఎం సీపీఆర్వో జీ మల్సూర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిల్మ్ మేకర్స్‌కి బెస్ట్ స్టేట్‌గా తెలంగాణ



- ఫిల్మ్, టెలివిజన్ ఎకో సిస్టమ్ మరింత అభివృద్ధి
- షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో మంత్రి కోమటిరెడ్డి

**హైదరాబాద్, డిసెంబర్ 19:** దేశంలోనే ఫిల్మ్ మేకర్స్‌కి బెస్ట్ స్టేట్‌గా తెలంగాణను మార్చాలని రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. తెలంగాణలో ఫిల్మ్, టెలివిజన్ ఎకో సిస్టమ్‌ను మరింత అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. సులభంగా, సౌకర్యవంతంగా సినిమాల నిర్మాణానికి తెలంగాణ ఎంతో అనుకూలంగా మారిందన్నారు. సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు సహా పలువురు సినీ ప్రముఖులు, విశ్లేషకులతో కలిసి హైదరాబాద్ ప్రసాద్ ఐమ్యాక్స్‌లో హైదరాబాద్ ఇంటర్నేషనల్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ మొదటి ఎడిషన్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి వెంకట్ రెడ్డి.. ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. హైదరాబాద్ ఇంటర్నేషనల్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్-2025.. మన హైదరాబాద్‌కు, మన తెలంగాణకు ఒక మంచి ఆరంభం అని పేర్కొన్నారు. హైదరాబాద్ అంటేనే సినిమాగా పేరుగాంచింద న్నారు. దేశం నలుమూలల నుంచి ఇక్కడికి వచ్చి సినిమాలు చేస్తున్నారని పేర్కొన్నారు. పెద్ద సినిమాలు ఒకవైపు.. షార్ట్ ఫిల్మ్స్ మరోవైపు తీయడం వల్ల హైదరాబాద్ పేరు ప్రఖ్యాతలు మరింత పెరుగుతున్నాయని చెప్పుకొచ్చారు. కొత్త టాలెంట్ ఎక్కువగా షార్ట్ ఫిల్మ్స్ నుంచి వస్తోందన్నారు మంత్రి. షార్ట్ ఫిల్మ్స్ యువతకు ఫ్రీడమ్ ఇస్తాయని.. కొత్తగా ఆలోచించడానికి.. కొత్తగా ట్రై చేయడానికి.. తమ కథని తమ స్టైల్‌లో చెప్పడానికి.. అవకాశాన్ని కల్పిస్తాయన్నారు కోమటిరెడ్డి. ఈరోజు పెద్ద స్థాయిలో ఉన్న చాలామంది ఫిల్మ్ మేకర్స్ మొదట షార్ట్ ఫిల్మ్స్‌తోనే మొదలుపెట్టారని గుర్తు చేశారు మంత్రి. సినిమాటోగ్రఫీ మంత్రిగా తాను ఒక విషయం స్పష్టంగా చెప్తున్నానని.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం సినిమా రంగానికి పూర్తి మద్దతుగా ఉంటుందని భరోసా ఇచ్చారాయన. 'మంచి టాలెంట్‌కు అవకాశం రావాలి.. యువ ఫిల్మ్ మేకర్స్ ముందుకు రావాలి.. వాళ్లకు సరైన ప్లాట్‌ఫామ్ ఉండాలి.. అదే మా ప్రభుత్వ ఆలోచన.' అని ఉద్ఘాటించారు మంత్రి కోమటిరెడ్డి. తమ లక్ష్యం చాలా సింపుల్ అని.. దేశంలోనే ఫిల్మ్ మేకర్స్‌కి బెస్ట్ స్టేట్‌గా తెలంగాణను మార్చాలన్నారు. అనుమతులు ఈజీగా ఉండాలి. సదుపాయాలు బాగుండాలి. అందుకోసం ప్రభుత్వం సీరియస్‌గా పని చేస్తోంది. ఈ ఫెస్టివల్‌లో నాకు ప్రత్యేకంగా నచ్చిన విషయం ఒకటి ఉంది. నార్త్ ఈస్ట్ రాష్ట్రాల నుంచి వచ్చిన ఫిల్మ్ మేకర్స్ పాల్గొనడం అని అన్నారు. ఎనిమిది రాష్ట్రాల కథలు ఇక్కడ మనం చూస్తున్నాం. హైదరాబాద్ అంటే మినీ ఇండియా. ఇలాంటి కార్యక్రమాలు మన దేశాన్ని ఇంకా దగ్గర చేస్తాయి. ఇక్కడ ఉన్న ప్రతి ఫిల్మ్ మేకర్‌కు నేను చెప్పదలుచుకున్నది ఒక్కటే. అవార్డు వచ్చినా రాకపోయినా.. మీ కథకి విలువ ఉంది. 15-20 నిమిషాల షార్ట్ ఫిల్మ్ కూడా మనసులను తాకగలదు. ధైర్యంగా కొత్త కథలు చెప్పండి. ముందుకు వెళ్లండి.' అంటూ యువ ఫిల్మ్ మేకర్స్‌లో ఉత్తేజాన్ని నింపారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. హైదరాబాద్‌లో ఇంటర్నేషల్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ నిర్వహించడం తెలంగాణకు మైలురాయిగా పేర్కొన్న మంత్రి కోమటిరెడ్డి.. యువ ప్రతిభావంతులను వెలికితీసేందుకు, కొత్త ఆలోచలనకు అంకురార్పణ చేసేందుకు లఘు చిత్రాలు ఎంతో దోహదపడతాయన్నారు. సినిమాల్లో ప్రజల సంస్కృతి, జీవన విధానాన్ని ప్రతిబింబించాలని మంత్రి జూపల్లి.. ఔత్సాహిక దర్శక నిర్మాతలకు సూచించారు. కాగా, ఈ కార్యక్రమంలో ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజు, ఎఫ్‌డీసీ ఎండీ సీహెచ్ ప్రియాంక, నిర్వాహకులు ఉమా మహేశ్వరరావు, ఇతర ప్రతినిధులు, ప్రముఖులు పాల్గొన్నారు. ఎఫ్‌డీసీ, దాదా సాహెబ్ పాల్కే స్కూల్ ఆఫ్ ఫిల్మ్ స్టడీస్, తెలంగాణ టూరిజం శాఖ ఆధ్వర్యంలో ఐమ్యాక్స్‌లో రేపు, ఎల్లుండి ఇంటర్నేషల్ షార్ట్‌ఫిల్మ్ ఫెస్టివల్‌లో చిత్రాలను ప్రదర్శించనున్నారు. సుమారు 10 దేశాల నుంచి 700కుపైగా లఘు చిత్రాలు ప్రదర్శనకు రాగా.. వాటిలో ఉత్తమ చిత్రాలను జ్యూరీ సభ్యులు ఎంపిక చేసి ప్రదర్శించనున్నారు.



# ఫిరాయించిన ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఉప ఎన్నికలకు రండి

## ఎవరి సత్తా ఎంతో, ఎవరి శాతం ఎంతో ప్రజలే నిర్ణయిస్తారు

## సీఎం రేవంత్‌రెడ్డికి కేటీఆర్ సవాల్

**సిరిసిల్ల, డిసెంబర్ 19:** రాష్ట్రంలో 66 శాతం ప్రజలు కాంగ్రెస్‌తోనే ఉన్నారన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. సిరిసిల్ల వేదికగా సీఎం రేవంత్‌కు కేటీఆర్ సవాల్ విసిరారు. ఆ మాటలు నిజమైతే బీఆర్ఎస్ నుంచి ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేలతో రాజీనామాలు చేయించి ఉపఎన్నికలకు రావాలని డిమాండ్ చేశారు. అప్పుడు ప్రజలు ఎవరి పక్షాన ఉన్నారో స్పష్టంగా తేలిపోతుందని అన్నారు. శుక్రవారం సిరిసిల్లలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచిందన్న సీఎం వ్యాఖ్యలు నిజమైతే ఉపఎన్నికలకు సిద్ధంగా ఉండాలని కేటీఆర్ సవాల్ చేశారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలతో ఎన్నికలకు వస్తే ఎవరి సత్తా ఎంతో, ఎవరి శాతం ఎంతో ప్రజలే తీర్పు చెబుతారని వ్యాఖ్యానించారు. ఐదు నిమిషాల్లో మాట మార్చడంలో సీఎం సిద్ధహస్తుడని కేటీఆర్ విమర్శించారు. పదవుల కోసం వేలాడుతున్న ఫిరాయింపు ఎమ్మెల్యేల పరిస్థితి చూసి జాలిగా ఉందన్నారు. బయట కాంగ్రెస్‌లో చేరామని చెప్పి, స్పీకర్ ముందు అబద్ధాలు చెబుతున్నారని కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాస్ రెడ్డిపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఒకప్పుడు మంత్రులు, స్పీకర్లుగా పనిచేసిన వారు చిన్న పదవుల కోసం దిగజారారని మండిపడ్డారు. స్పష్టమైన ఆధారాలు ఉన్నా స్పీకర్ కూడా అబద్ధాలు చెప్పాల్సిన పరిస్థితి వచ్చిందని, ఇందుకు ముఖ్యమంత్రే బాధ్యుడని కేటీఆర్ ఆరోపించారు. ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేల రాజకీయ భవిష్యత్ పూర్తిగా అగమైందని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను రేవంత్ రెడ్డి సంతలో పశువుల్లా ఎత్తుకెళ్లారని తీవ్ర పదజాలంతో విమర్శించారు. రైతులను, మహిళలను మోసం చేసినందుకే కాంగ్రెస్‌కు ప్రజల నుంచి గుణపాఠం దక్కిందన్నారు. కాంగ్రెస్ దౌర్జన్యాలను ఎదిరించి సిరిసిల్లలో 80 గ్రామ పంచాయతీల్లో గులాబీ జెండా ఎగిరిందని తెలిపారు. పల్లెల అభివృద్ధికి కేసీఆర్ నాయకత్వమే శరణ్యమని ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారని కేటీఆర్ పేర్కొన్నారు.

# బెట్టింగ్ యాప్స్ కేసులో ఈడీ దూకుడు

## సోనూసూద్ సహా మాజీ క్రికెటర్లు యువరాజ్, ఊతప్పల ఆస్తుల అటాచ్

**న్యూఢిల్లీ, డిసెంబర్ 19:** బెట్టింగ్ యాప్స్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో విచారణ ముమ్మరంగా సాగుతోంది. ఈ కేసులో తాజాగా కీలక పరిణామం చోటుచేసుకుంది. మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, రాబిన్ ఉతప్ప, బాలీవుడ్ నటులు సోనూసూద్, నేహాశర్మ ఆస్తుల్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అటాచ్ చేసింది. ఆ జాబితాలో నటి ఊర్వశీ రౌతేలా తల్లితో పాటు టీఎంసీ మాజీ ఎంపీ మిమి చక్రవర్తి, బెంగాలీ నటుడు అంకుశ్ హజ్రా కూడా ఉన్నారు. ఈ కేసుకు సంబంధించి దర్యాప్తు సంస్థ వీరిని ఇప్పటికే విచారించగా.. తాజాగా అటాచ్ చేసిన ఆస్తుల విలువ రూ.7.93 కోట్లని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. గతంలో మాజీ క్రికెటర్లు సురేశ్ రైనా, శిఖర్ ధావన్‌కు చెందిన రూ.11.14 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ అటాచ్ చేసిన సంగతి తెలిసిందే. ఈ ఇద్దరు మాజీ క్రికెటర్లు అన్ని విషయాలు తెలిసే వివిధ సంస్థల ప్రమోషన్ కోసం విదేశీ సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నారని గుర్తించింది. ఈ నేపథ్యంలోనే శిఖర్ ధావన్‌కు చెందిన రూ.4.5 కోట్ల స్థిరాస్తిని, సురేశ్‌కు చెందిన రూ.6.64 కోట్ల విలువైన మ్యూచువల్ ఫండ్‌లను సీజ్ చేసేందుకు మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవల పార్లమెంట్ వేదికగా రియల్ మనీ ఆన్‌లైన్ గేమింగ్‌ను బ్యాన్ చేసిన సంగతి తెలిసిందే. బెట్టింగ్ యాప్స్ కోసం సెలబ్రెటీలు కోట్ల రెమ్యూనరేషన్ తీసుకుంటున్న విషయం తెలిసిందే. ఇటీవల బెట్టింగ్ యాప్స్ కోసం ప్రమోషన్ చేసిన వారిపై ఈడీ కొరడాఝులిపిస్తుంది. ఆన్‌లైన్ బెట్టింగ్, మనీ లాండరింగ్ నిరోధక చట్టం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అధికారులు దూకుడు పెంచారు. పీఎంఎల్ ఏ కేసులో ప్రముఖుల ఆస్తులను అటాచ్ చేశారు. ఇప్పటికే నటులు సోనూసూద్, నేహాశర్మ ఆస్తులు అటాచ్ చేసిన ఈడీ, తాజాగా మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, రాబిన్ ఊతప్ప, టీఎంసీ మాజీ ఎంపీ మిమి చక్రవర్తి, నటి ఊర్వశి రౌతేలా తల్లి ఆస్తులు సైతం అటాచ్ చేశారు.

# వ్యవసాయ సహకార పాలకవర్గాల రద్దు

## గడువు ముగియడంతో ప్రభుత్వం ఉత్తర్వులు

హైదరాబాద్, డిసెంబర్ 19: తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పీఏసీఎస్ చైర్మన్లు, డైరెక్టర్ల పాలక వర్గాలను రద్దు చేసింది. అలాగే తొమ్మిది జిల్లాల డీసీసీబీలను సైతం తొలగించింది. ఈ మేరకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ డీసీసీబీల పాలకమండళ్ల కాలపరిమితి ముగియడంతో రద్దు చేసినట్లు తెలిపింది. ఈ మేరకు పీఏసీఎస్‌లకు పర్సన్ ఇన్‌ఛార్జిలను నియమించాలని వ్యవసాయశాఖ ఉత్తర్వుల్లో పేర్కొంది. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఈ ఇన్‌ఛార్జిలు కొనసాగుతారని పేర్కొంది. ఈ ఏడాది ఆగస్టు 14వ తేదీతో పీఏసీఎస్‌ల పదవీకాలం ముగిసిందని ప్రభుత్వం వివరించింది. వ్యవసాయాభివృద్ధి, రైతు సంక్షేమం కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల (పీఏసీఎస్)ను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ సహకార సొసైటీల నిర్వహణకు ఎన్నికల ద్వారా పాలకవర్గాలను నియమిస్తుంది. సొసైటీల సామర్థ్యాలకు అనుగుణంగా చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లు ఉంటారు. ఎన్నికైన పాలకవర్గాలు ప్రభుత్వం ద్వారా వ్యవసాయ, దాని అనుబంధ రంగాల అభివృద్ధికి రైతుల సంక్షేమానికి అమలయ్యే పథకాలను అందిస్తాయి. ప్రతి ఐదేళ్లకు ఒకసారి ఎన్నికల ద్వారా ఈ పాలకవర్గాలను ప్రభుత్వం నియమిస్తుంది. 2020, ఫిబ్రవరిలో కేసీఆర్ ప్రభుత్వం ఈ ఎన్నికలను నిర్వహించింది. ఈ ఎన్నికల ద్వారా పదవులు పొందిన వారి పదవి కాలం ఈ ఏడాది ఫిబ్రవరితో ముగిసింది. వారి పదవి కాలాన్ని ఆరు నెలల పొడిగించింది. తాజాగా పాలకవర్గాలను రద్దు చేసింది.



సంపాదకీయం

# ప్రజా సమస్యలపై పట్టింపు లేని సమావేశాలు!

పార్లమెంట్ శీతాకాల సమావేశాలను కూడా మమ అనిపించారు. ఏ సమస్యపైనా సమగ్ర చర్చ జరగకుండానే సాగాయి. ఈ సమావేశాల్లో కూడా అధికార ఎన్‌డిఎ కూటమిదే పైచేయిగా సాగింది. ఒకప్పుడు విపక్షాలది పైచేయిగా ఉండేది. విపక్షంలో అనుభవ రాహిత్యం కొట్టొచ్చినట్లుగా కనిపిస్తోంది. డిసెంబరు 1న ప్రారంభమైన పార్లమెంట్ శీతాకాల సమావేశాలు తొలినాటి నుండి గందరగోళంగానే సాగాయి. అందుకే ప్రభుత్వంపై పైచేయి సాధించడంలో, ప్రజల పక్షాన కొట్లాడంలో విఫలం అయ్యారు. పార్లమెంటులో గొడవ పడడం, వాకౌట్ చేయడం, బయట ధర్నాలు చేయడం పరిపాటిగా మారింది. సమస్యలపై కేంద్రాన్ని నిలదీసే సత్తా ఉన్న నేతలు కానరావడం లేదు. అందుకే ప్రభుత్వం తాను కోరుకున్నట్లుగా వందేమాతరంపై చర్చించింది. ఎన్నికల సంస్కరణలపై తూతూ మంత్రంగా చర్చ సాగింది. ఉపాధిహామీని రద్దు చేసి జీ రాం జీ బిల్లును ఆమోదించింది. ఢిల్లీ కాలుష్యంపై ఆందోళన వ్యక్తం అవుతోంది. దీనిపై సమగ్రంగా చర్చించి, పరిస్కారం కనుగొనే ప్రయత్నం చేయడంలో అధికార, విపక్షం పూర్తిగా విఫలం అయ్యింది. ఇంతటి తీవ్ర సమస్యపై పార్లమెంటు సభ్యుల్లో అవగాహన కొరవడడం ప్రజల దురదృష్టం. ఇలాంటి వారు ఏ సమస్యపైనా సీరియస్‌గా చర్చిస్తారని అనుకోవడం బుద్ధి తక్కువే అవుతుంది. ఇక అన్నింటికి మించి పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న ప్రతి సందర్భం లోనూ ప్రధాని మోడీ విదేశీ పర్యటనలో ఉంటున్నారు. చర్చలో పాల్గొనడం, సమాధానం చెప్పడం అన్నది అరుదుగా కనిపిస్తోంది. అలాగే ప్రధాని తరవాత విపక్షనేత కూడా రాహుల్ జర్మనీ చెక్కేశారు. అసలు సమావేశాల సందర్భంగా ఇలాంటి పర్యటనలు లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉంది. ఇక కార్మిక చట్టాలపై సర్వత్రా వ్యతిరేకత వస్తోంది. ప్రధానంగా లెఫ్ట్ పార్టీలు వీటిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. దేశం ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలు పార్లమెంట్ సమావేశాల్లో కనీస ప్రస్తావనకు కూడా రాలేదు. తొమ్మిది రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో అమలవుతున్న రెండవ విడత ఓటర్ల జాబితా సవరణ పై ఎన్నికల సంస్కరణ పేరుతో చర్చించినా విపక్షాలు సఫలం కాలేదు. అనేక అంశాలను చర్చించాల్సి ఉన్నా కేవలం సర్‌పై మాత్రమే దృష్టి సారించింది. బీహార్ ఎన్నికల ఫలితాలను ఈ 'సర్' తలకిందులు చేసిందని ప్రతిపక్షాలు గగ్గోలు పెడుతున్నా కనీస వివరణ ఇవ్వడానికి కూడా కేంద్రం సిద్ధం కాలేదు. రెండవ విడత సవరణ జరుగుతున్న రాష్ట్రాల్లో సుమారు 11 కోట్ల మంది ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఉందని ప్రతిపక్షాలు ఆందోళన చేయడమే తప్ప సూటిగా జరిగే తప్పులను లేవనెత్తలేక పోయారు. ఎవరి ఓటు గల్లంతు అవుతుందో చెప్పడం లేదు. ప్రజాస్వామ్య సౌధానికి పునాది అయిన ఓటునే 'సర్' బీటలుబారుస్తుందనడం ద్వారా ఆరోపణలు చేయడం తప్ప ఆధారాలతో నిలదీయడంలో విపక్షం పూర్తిగా విఫం అయ్యింది. ఇకపోతే ఇప్పటి వరకు అమలులో వున్న కార్మిక, కర్షక చట్టాలు సమగ్రమైనవి, సర్వసమస్యలను పరిష్కరించేవి కాకపోయినా మార్పులు చేశారు. 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా కుదించేశారు. కోట్ల మంది గ్రామీణ కూలీలకు 'పని' గ్యారంటీగా ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని పథకం పేరు మారింది. పనితీరు మారింది. నిధులు విడుదల మారింది. దేశ సైనిక, ఆర్థిక రక్షణకు తోడ్పడిన అణు, బీమా రంగాల్లోకి నూరు శాతం విదేశీ పెట్టుబడుల ప్రవేశానికి అనుమతులు ఇచ్చే బిల్లులను ఆమోదించారు. సెల్‌ఫోన్‌ల ద్వారా వ్యక్తుల రహస్యాలను సేకరించేందుకు ఉద్దేశించిన 'సంచార్ సాథి' బిల్లును తీసుకురావడానికి ప్రయత్నించి, ప్రతిఘటనతో వెనక్కు తగ్గారు. 71 పాత చట్టాలను రద్దు లేదా సవరణ చేసే మరో బిల్లును పార్లమెంట్ ఆమోదించింది. పార్లమెంట్ సమావేశాలకు కొద్ది రోజుల ముందు ఢిల్లీ ఎర్రకోట సమీపంలో జరిగిన పేలుళ్లు, రక్షణ వైఫల్యాలు, ఉగ్రవాద నిర్మూలనకు కేంద్రం చేపడుతున్న చర్యల గురించి పార్లమెంట్‌కు చెప్పాల్సిన బాధ్యతను విపక్షంతో పాటు కేంద్రం కూడా విస్మరించింది. అలాగే 'వికసిత భారత్' రాజధాని ఢిల్లీలోని ఒకరోజు నివసిస్తే కాలుష్యం వల్ల 15 సిగరెట్లు కాల్చినంతగా ఆరోగ్యం చెడిపోతుందని నిపుణులు చెబుతున్నారు. ఇంతటి కాలుష్యానికి కారణాలు ఏమిటన్నదాని నివారణకు తీసుకుంటున్న చర్యలు ఏమిటో, ప్రజలు ఏమి చేయాలో పార్లమెంట్ సాక్షిగా ప్రభుత్వం చెబుతుందని ఆశించినవారికి నిరాశే మిగిలింది. డాలర్‌లో రూపాయి మారకం విలువ సుమారు 91 రూపాయలకు పడిపోయింది. దీనివల్ల ముడిచమురు ధరలు పెరిగి నిత్యావసర సరుకుల ధరలతో పాటు, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు మూతపడి, అదనపు నిరుద్యోగం పెరుగుతుంది. ఇంతటి ముఖ్యమైన అంశం పార్లమెంట్‌లో ప్రస్తావనకుకూడా రాలేదు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ధిక్కరించి 5 వేల విమాన సర్వీసులను రద్దు చేసి దేశ ప్రతిష్టను దిగజార్చిన ప్రైవేట్ విమాన సర్వీసు 'ఇండిగో' గురించి, హెచ్1 బి వీసా, సుంకాల పెంపు, రష్యా చమురు దిగుమతులపై ఆంక్షలు విధిస్తున్న ట్రంప్ నిర్ణయాలపై చర్చ జరపకుండా ప్రజా సమస్యలను గాలికొదిలేశారు. ఇవన్నీ చర్చించేలా ఎజెండాను సెట్ చేయాల్సిన విపక్షనేతలు మరచిపోయారు. ఇవన్నీ కూడా చర్చించి, తద్వారా సమస్యలను పరిష్కరించుకోవాల్సి ఉంది. కానీ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ అనుభవ రాహిత్యం, ఆయన అనుచరుల వ్యూహాత్మక తప్పిదం కారణంగా అనేక సమస్యలు ఎప్పటిలానే వెనకబడి పోయాయి. ఇందుకు ప్రభుత్వాన్ని నిందించడం కన్నా చర్చను లేవనెత్తే విషయంలో విఫలం అయినందుకు విపక్షాన్ని దునుమాడాల్సిందే. అలాగే 1962 నాటి అణుశక్తి, 2010 నాటి పౌర అణు నష్టబాధ్యత చట్టాలను సవరిస్తూ ఈ పార్లమెంట్‌లో బిల్లు ఆమోదించారు. అణుశక్తి వంటి వ్యూహాత్మక, కీలక రంగంలోకి తమకిష్టమైన కార్పొరేట్ కంపెనీలకు అనుమతులు ఇచ్చి అణురక్షణ, దేశ భద్రతను ప్రమాదంలో వేశారు. కొత్త బిల్లు ప్రకారం అణు రియాక్టర్ల వల్ల ప్రమాదం జరిగినప్పుడు పౌరులకు చెల్లించాల్సిన నష్టపరిహారం యజమానుల దయాదాక్షిణ్యాలకు వదిలేసింది. ఉన్న చట్టాలే అమలు చేయని ఈ కంపెనీలు రానున్న రోజుల్లో ప్రజలకు ఏరకంగా బాధ్యత వహిస్తాయో పాలకులే చెప్పాలి.

# బంగ్లాలో హిందూ వ్యతిరేక ఆందోళనలు

- దైవదూషణ పేరుతో హిందే యువకుడి దారుణ హత్య
- సంతాపంతో సరిపెట్టిన అధ్యక్షుడు యూనస్



**ఢాకా, డిసెంబరు 19:** బంగ్లాలో హిందూ వ్యతిరేక ఆందోళనలు మరోమారు ఉధృతం అయ్యాయి. ఈ క్రమంలో ఓ హిందూ వ్యక్తిని దుండగులు దారుణంగా చంపారు. ముఖ్యంగా, రాడికల్ శక్తులు హిందువులను టార్గెట్ చేస్తూ దాడులకు పాల్పడుతున్నారు. ఇదిలా ఉంటే, మైమన్‌సింగ్ జిల్లాలో ఒక హిందూ వ్యక్తిని 'దైవ దూషణ' చేశాడనే ఆరోపణలో కొట్టి చంపడం సంచలనంగా మారింది. బాధితుడిని 30 ఏళ్ల దీపు చంద్ర దాస్‌గా గుర్తించారు. గురువారం రాత్రి 9 గంటల ప్రాంతంలో అతడిపై దాడి జరిగింది. అయితే, ఈ హింసపై బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేత మహ్మద్ యూనస్ స్పందించారు. మైమెన్సింగ్‌లో ఒక హిందూ వ్యక్తిని కొట్టి చంపిన సంఘటనను మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. న్యూ బంగ్లాదేశ్‌లో ఈ రకమైన హింసకు చోటు లేదు. ఈ క్రూరమైన నేరంలో పాల్గొన్న ఎవరినీ వదలబోము అని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. కొన్ని తీవ్రవాద గ్రూపులు నిర్వహిస్తున్న హింస పట్ల అప్రమత్తంగా ఉండాలని తాత్కాలిక ప్రభుత్వం ప్రజలను కోరింది. హింస, భయం, దహనం, విధ్వంసం వంటి చర్యలను ఖండిస్తున్నట్లు పేర్కొంది. బంగ్లాదేశ్ కీలకమైన సమయంలో చారిత్రాత్మక ప్రజాస్వామ్య పరివర్తన గుండా వెళ్తోందని, గందరగోళాన్ని సృష్టించే ప్రయత్నాలను సృష్టించి దేశం అశాంతి వైపు ప్రయణించడాన్ని అనుమతించబోమని హెచ్చరించారు. షేక్ హసీనా అవామీ లీగ్ ప్రభుత్వాన్ని కూల్చివేయడంలో కీలక పాత్ర పోషించిన, భారత వ్యతిరేకిగా పేరుగాంచిన విద్యార్థి నాయకుడు షరీఫ్ ఉస్మాన్ హాదిని కొన్ని రోజుల క్రితం ఢాకాలో గుర్తుతెలియని వ్యక్తులు కాల్చి వెళ్లారు. ఆయన తీవ్ర గాయాలపాలై చికిత్స తీసుకుంటూ మరణించాడు. మరోవైపు, రాడికల్ శక్తులు బంగ్లాలోని మీడియా సంస్థలైన ది డైలీ స్టార్, ప్రొథోమ్ అలోలపై దాడులు జరిగాయి. ఈ సమయంలో ప్రభుత్వం మాట్లాడుతూ.. తాము జర్నలిస్టులతో ఉన్నామని, ఉగ్రవాదం, హింసకు తీవ్రంగా క్షమాపణలు చెబుతున్నామని పేర్కొంది.

# పార్లమెంట్ నిరవధిక వాయిదా

## చివరిరోజు ఎలాంటి కార్యక్రమాలు చేపట్టకుండానేముగింపు



**న్యూఢిల్లీ, డిసెంబరు 19:** పార్లమెంటు శీతాకాల సమావేశాలు శుక్రవారంతో ముగిశాయి. లోక్‌సభ, రాజ్యసభలు రెండూ నిరవధిక వాయిదా పడ్డాయి. శుక్రవారం ఉదయంలోక్‌సభ ప్రారంభమైన కొద్దిసేపటికే వందేమాతర గీతాలపన అనంతరం స్పీకర్ ఓంబిర్లా సభను నిరవధిక వాయిదా వేశారు. లోక్‌సభకు ప్రధాని నరేంద్రమోడీ కూడా హాజరయ్యారు. ఆయన కూడా వందేమాతర గీతాన్ని పాడారు. అలాగే రాజ్యసభ 11 గంటలకు ప్రారంభమైంది. సభకు ఉపరాష్ట్రపతి సి.పి రాధాకృష్ణన్ హాజరయ్యారు. యధావిధిగానే ఆయన టేబుల్‌పై పత్రాలు, ప్రకటనలు, నివేదిక సంబంధించినవి ఆయన టేబుల్‌మీద ఉన్నాయి. సభ ప్రారంభమైన కొద్దిసేపటికే ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ సభను నిరవధిక వాయిదా వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'నిన్న మంత్రి సమాధానం ఇచ్చే సమయంలో సభలో సభ్యుల ప్రవర్తనపై పునరాలోచించు కోవాలి. నిరసన వ్యక్తం చేయడం, కాగితాలను చింపివేయడం వంటివి సభకు తగనివి. సభ్యులు తమ ప్రవర్తనపై ఆలోచించుకోవాలి అని ఆయన అన్నారు. ఈ సెషన్ చాలా ఉత్పాదకంగా జరిగిందని, రాబోయే సెషన్లలో ఫలవంతమైన చర్చలు జరుగుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. జీరో అవర్, ప్రశ్నోత్తరాల సమయంలో నాణ్యతతో కూడిన చర్చలు చాలా విజయవంతంగా జరిగాయని ఆయన పేర్కొన్నారు. కాగా, ఈ పార్లీమెంటు సమావేశాల్లో ప్రధానంగా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికున్న పేరును విబి-జి రామ్ జి బిల్లుగా తెచ్చిన సవరణ బిల్లును ప్రతిపక్ష ఎంపీల ఆందోళనల మధ్య కేంద్రం ఆమోదింపజేసుకుంది.

### లోక్‌సభ ఆమోదం తెలిపిన కీలక బిల్లులు..

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో 'వీబీ జీ రామ్ జీ' పేరుతో తీసుకువచ్చిన బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. ప్రతిపక్ష ఎంపీల ఆందోళనలు, నిరసనల మధ్య ఈ బిల్లును ఆమోదించారు. లోక్‌సభలో బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో ఈ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టనున్నారు.


- అణు ఇంధన రంగంలో ప్రైవేట్ భాగస్వామ్యాన్ని ఆహ్వానించేందుకు ఉద్దేశించిన శాంతి బిల్లును పార్లమెంట్ ఆమోదించింది. సస్టైయినబుల్ హార్నెసింగ్ అండ్ అడ్వాన్స్‌మెంట్ ఆఫ్ న్యూక్లియర్ ఎనర్జీ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా(శాంతి) బిల్లును మూజువాణి ఓటుతో రాజ్యసభ ఆమోదించింది.
- బీమా రంగంలో విదేశీ పెట్టుబడుల పరిమితిని 100 శాతానికి పెంచే బీమా సవరణ బిల్లు (సబ్ కా బీమా సబ్ కా రక్ష)ను ప్రతిపక్షాల నిరసనల మధ్యే లోక్‌సభ ఆమోదించింది.
- మణిపూర్ గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్(రెండవ సవరణ)బిల్లు 2025కి లోక్‌సభ ఆమోదం తెలిపింది.
- సెంట్రల్ ఎక్సైజ్ (సవరణ) బిల్లు 2025.
- నేషనల్ సెక్యూరిటీ సెస్ బిల్లు 2025.
- సెక్యూరిటీస్ మార్కెట్స్ కోడ్ బిల్లు 2025.
- ఉన్నత విద్యా కమిషన్ బిల్లు 2025.
- జన్ విశ్వాస్(నిబంధనల సవర) బిల్లు,
- దివాళా, దివాళా కోడ్ (సవరణ) బిల్లు.
- పారదర్శకంగా భూసేకరణ కోసం జాతీయ రహదారుల(సవరణ) బిల్లు.

కంపెనీల చట్టం సవరించడానికి కార్పొరేట్ చట్టలు (సవరణ) బిల్లులకు లోక్ సభ ఆమోదం తెలిపింది.

# ఎంపీలకు స్పీకర్ తేనీటి విందు

## సరదాగా ముచ్చటించుకున్న సభ్యులు ● హాజరైన ప్రధాని మోడీ, రాజ్‌నాథ్ సింగ్

**న్యూఢిల్లీ, డిసెంబర్ 19:** పార్లమెంటు శీతాకాల సమావేశాలు మూడువారాల పాటు వాడివేడి చర్చలు, వాకౌట్లు, నిరసనల మధ్య ముగిసాయి. ఉభయసభలు నిరవధికంగా వాయిదా పడటంతో సభలోని వాతావరణాన్ని తేలిక చేసేందుకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా శుక్రవారం ఉదయం ఎంపీలందరికీ తన నివాసంలో తేనేటి విందు ఇచ్చారు. గత సమావేశాల మాదిరిగా కాకుండా ఈ టీపార్టీకి విపక్ష ఎంపీలు కూడా హాజరయ్యారు. స్నేహపూర్వక వాతావరణంలో సరదా ముచ్చట్లతో సభ్యులంతా సందడిగా గడిపారు. లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ జర్మనీ పర్యటనలో ఉండటంతో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా స్పీకర్ ఇచ్చిన టీపార్టీలో పాల్గొన్నారు. విపక్షం తరఫున ప్రాతినిధ్యం వహించారు. 20 నిమిషాల పాటు జరిగిన ఈ సమావేశంలో ఓం బిర్లా, మోదీతో పాటు రాజ్‌నాథ్ సింగ్ కూర్చుని ఉండగా ఆయన పక్కన ప్రియాంక ఆసీనులయ్యారు. తన నియోజకవర్గం వయనాడ్ నుంచి తెచ్చుకున్న ఒక మూలికను ఎలర్జీ రాకుండా తీసుకుంటూ ఉంటానని ప్రియాంక వివరించారట. మోదీ ఇటీవల జరిపిన ఇథియోపియా, జోర్డాన్, ఒమన్ పర్యటన గురించి ప్రియాంక అడగగా, బాగా జరిగిందని ఆయన బదులిచ్చారు. సమాజ్‌వాదీ పార్టీ నేత ధర్మేంద్ర యాదవ్, ఎన్‌సీపీ (ఎస్‌పీ) నేత సుప్రియా సులే, సీపీఐ నేత డి.రాజా కూడా సమావేశం లో పాల్గొన్నారు. శీతాకాల సమావేశాలను మరికొద్ది రోజులు పొడిగించి ఉండాల్సిందని ధర్మేంద్ర యాదవ్ అభిప్రాయపడగా, ఆయనకు గొంతు నొప్పి రాకుండా ఇక్కడితో ముగించామని మోదీ సరదాగా బదులిచ్చారు. బాగా ప్రిపేర్ అయి సభకు వచ్చారంటూ ఎన్‌కే రామచంద్రన్ తదితర విపక్ష ఎంపీలను పీఎం అభినందించారు. పాత పార్లమెంటు భవనంలో మాదిరిగానే న్యూ పార్లమెంట్ బిల్డింగ్‌లో ఎంపీల కోసం ఒక సెంట్రల్ హాల్ చేర్చాలని పలువురు ఎంపీలు మోదీని కోరారు. సెంట్రల్ హాలులో ఎంపీలు, రిటైర్‌మెంట్ అయిన ఎంపీలు చర్చించుకునే వారు. దీనిపై మోదీ సరదాగా స్పందించారు. అది రిటైర్‌మెంట్ తర్వాత కదా...ఇంకా మీరు చాలా సేవ చేయాల్సి ఉంది.. అని అనడంతో సమావేశంలో నవ్వులు వెల్లివిరిసాయి. విపక్ష పార్టీ సభ్యులను సభలో మాట్లాడేందుకు అనుమతించడం లేదని ఆరోపిస్తూ గత పర్యాయం స్పీకర్ టీ పార్టీని రాహుల్, ఇతర విపక్ష నేతలు బాయ్‌కాట్ చేశారు. అయితే ఈసారి పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో విపక్షాల విషయంలోనూ స్పీకర్ సముచితంగా వ్యవహరించారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అభిప్రాయ పడ్డారని, స్పీకర్ టీపార్టీకి విపక్ష ఎంపీలంతా తప్పనిసరిగా హాజరుకావాలనే నిర్ణయం తీసుకున్నారని తెలుస్తోంది.





# శబరిమల బంగారం మాయం కేసు

## ఈడీ దర్యాప్తునకు కేసు అప్పగింత

**తిరువనంతపురం, డిసెంబరు 19:** శబరిమల అయ్యప్ప దేవాలయంలోని బంగారు విగ్రహాల దుర్వినియోగం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ వ్యవహారంలో పూర్తిస్థాయి దర్యాప్తు చేసేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కు కొల్లాం విజిలెన్స్ కోర్టు అనుమతిచ్చింది. సంచలనం రేపిన శబరిమల ఆలయంలోని విగ్రహాల బంగారు తాపడం బరువులో వ్యత్యాసం కేసుపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ప్రత్యేక దర్యాప్తు బృందం దర్యాప్తు చేస్తోంది. ఈ సమయంలో మనీలాండరింగ్ కోణంలో దర్యాప్తు చేపట్టేందుకు అనుమతించాలని కోరుతూ ఈడీ తొలుత కేరళ హైకోర్టును ఆశ్రయించింది. హైకోర్టు సూచన మేరకు కొల్లాం విజిలెన్స్ కోర్టులో పిటిషన్ వేయగా.. కేంద్ర దర్యాప్తు బృందం విజ్ఞప్తిని సిట్ వ్యతిరేకించింది. ఒకేసారి రెండూ కొనసాగడం దర్యాప్తును ప్రభావితం చేస్తాయని అభిప్రాయపడింది. అయినప్పటికీ విజిలెన్స్ కోర్టు మాత్రం ఈడీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ సందర్భంగా కేసులో కీలక పత్రాలు, సాక్షుల వాంగ్మూలాలు సహా సంబంధిత దస్త్రాలను కేంద్ర దర్యాప్తు సంస్థకు అప్పగించాలని ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఆదేశించింది. ఈ వ్యవహారంలో ఇప్పటివరకు నమోదైన రెండు ఎఫ్ఐఆర్ కాపీలు, ఇప్పటివరకు అరెస్టయిన ఏడుగురికి సంబంధించి సిట్ దాఖలు చేసిన రిమాండ్ రిపోర్టులు సహా ఇతర కీలక దస్త్రాలను ఈడీకి తక్షణమే ఇవ్వాలని న్యాయస్థానం ఆదేశించింది. తద్వారా ఈడీ దీనిపై మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద కేసు నమోదు చేయనుందని సమాచారం. ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్టు నమోదు చేయాలంటే పోలీసు డాక్యుమెంట్లు తప్పనిసరి అని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఈ వ్యవహారంలో ఈడీ ఇప్పటికే ప్రాథమిక దర్యాప్తు చేపట్టినట్లు తెలిసింది.

# అమరావతి కనెక్టివిటీయే లక్ష్యం



**న్యూఢిల్లీ :** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి అత్యుత్తమ రహదారి కనెక్టివిటీని కల్పించడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టి సారించారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా ఆయన కేంద్ర రహదారి రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో సమావేశమయ్యారు. రాజధాని నగరాన్ని దేశంలోని ప్రధాన నగరాలతో అనుసంధానించే కీలకమైన జాతీయ రహదారుల ప్రాజెక్టులకు సహకారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా దేశంలో జాతీయ రహదారుల నెట్వర్క్ ను బలోపేతం చేయడంలో గడ్కరీ చేస్తున్న కృషిని చంద్రబాబు ప్రశంసించారు. ఈ సమావేశంలో అమరావతి అభివృద్ధికి అత్యంత కీలకమైన రెండు ప్రధాన ప్రాజెక్టులను చంద్రబాబు ప్రస్తావించారు. కృష్ణా నదిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన ఆరు లేన్ల ఐకానిక్ కేబుల్ స్టేడ్ వంతెన నిర్మాణ బాధ్యతను జాతీయ రహదారుల సంస్థ చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. మూలపాడు వద్ద నిర్మించ తలపెట్టిన ఈ వంతెన, అమరావతిని మూడు కీలక జాతీయ రహదారులతో అనుసంధానిస్తుందని వివరించారు. విజయవాడ–హైదరాబాద్, చెన్నై–కోల్‌కతా జాతీయ రహదారులతో పాటు తీరప్రాంత రోడ్ కారిడార్‌తో ఈ వంతెన రాజధానికి వారధిగా నిలుస్తుందని తెలిపారు. ఒక ప్రధాన నదిపై నిర్మించే ఈ ఐకానిక్ వంతెన రాష్ట్ర రాజధానికి అత్యంత ముఖ్యమైన ప్రాజెక్టు అని, దీని నిర్మాణాన్ని కేంద్రమే చేపట్టాలని కోరారు. అలాగే, హైదరాబాద్ నుంచి అమరావతి వరకు ప్రతిపాదించిన గ్రీన్ ఫీల్డ్ హైవే గురించి కూడా చంద్రబాబు చర్చించారు. ఈ హైవే నిర్మాణం పూర్తయితే రెండు నగరాల మధ్య హై-స్పీడ్ యాక్సెస్ ఏర్పడుతుందని, తద్వారా ప్రయాణ సమయం గణనీయంగా తగ్గుతుందని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టులు కేవలం కనెక్టివిటీని మెరుగుపరచడమే కాకుండా, అమరావతిని జాతీయ రహదారి గ్రిడ్‌లో ఒక ప్రధాన మొబిలిటీ కేంద్రంగా, లాజిస్టిక్స్ నోడ్‌గా మారుస్తాయని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. గ్రీన్ ఫీల్డ్ నగరంగా అభివృద్ధి చెందుతున్న అమరావతికి ప్రత్యక్ష, పరోక్ష నెట్వర్క్ ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకతను ఆయన గడ్కరీకి వివరించారు. ఈ ప్రతిపాదనలపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు సమాచారం.

## రాష్ట్ర అభివృద్ధితో జగన్‌కు ఎదురుదెబ్బలు

**న్యూఢిల్లీ :** రాష్ట్రంలో చేపడుతున్న సంక్షేమ పథకాల విషయంలో జగన్‌కి ఎదురుదెబ్బలే ఎక్కువగా తగులుతున్నాయని ఏపీ సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. దిల్లీ పర్యటనలో ఉన్న ఆయన.. రాష్ట్రానికి చెందిన కూటమి ఎంపీలతో సమావేశమయ్యారు. తెదేపా పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో సుమారు 40 నిమిషాల పాటు వివిధ అంశాలపై వారితో మాట్లాడారు. ఒక్క వైద్య కళాశాలల పీపీపీ వ్యవహారం మాత్రమే వైకాపాకు దొరికింది. ఆ విషయంలో కూడా ప్రజలు వాళ్లకి అవకాశం ఇవ్వలేదు. కోటి సంతకాల పేరుతో డ్రామా చేయాలని జగన్ చూశారు. కానీ.. అది కూడా ఫెయిల్ అయ్యింది. దిల్లీ స్థాయిలోనూ పీపీపీ విధానంపై ఎంపీలు అధ్యయనం చేయాలని చంద్రబాబు సూచించారు. ప్రస్తుతం దిల్లీ, గుజరాత్ రాష్ట్రాల్లో పీపీపీ పద్ధతిలో ఆస్పత్రులు నడుస్తున్న విషయాన్ని పలువురు ఎంపీలు సీఎంకు వివరించారు. మనకు గుర్తింపు పెరుగుతున్న కొద్దీ బాధ్యత ఎక్కువ అవుతుందని చంద్రబాబు అన్నారు. మరింత బాధ్యతతో పనిచేయాల్సిన అవసరముందని చెప్పారు.ఢిల్లీ పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బిజీబిజీగా గడుపుతున్నారు. పలువురు కేంద్రమంత్రులను కలుస్తూ రాష్ట్రానికి సంబంధించిన వివిధ ప్రాజెక్టులు, పలు అంశాలపై చర్చిస్తున్నారు. అలాగే కూటమి ఎంపీలతోనూ సీఎం సమావేశమయ్యారు. కూటమి ఎంపీలకు ఏపీ సీఎం చంద్రబాబు దిశానిర్దేశర చేశారు. రాష్ట్రంలో చేపడుతున్న సంక్షేమ పథకాల విషయంలో మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఎక్కువ ఎదురుదెబ్బలే తగులుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో ఇంకా బాధ్యతగా పని చేయాల్సిన అవసరం ఉందని ఎంపీల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

## బీజేపీ కార్యనిర్వాహక అధ్యక్షుడితో చంద్రబాబు భేటీ

### యువనేత సారథ్యంలో బీజేపీ ఎదగాలని ఆకాంక్ష

### అభినందనలు తెలియచేసిన సీఎం చంద్రబాబు



**న్యూఢిల్లీ :** భాజపా జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు నితిన్ నబీన్ నాయకత్వంలో ఆ పార్టీ మరింత అభివృద్ధి చెందాలని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. ఇటీవలే బాధ్యతలు చేపట్టిన నితిన్ నబీన్‌ను దిల్లీలో కలిసి అభినందించారు. అనంతరం చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. 'ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో దేశం అత్యంత వేగంగా ముందుకు సాగుతోంది. ఈ ప్రయాణంలో అందరం కలిసికట్టుగా పని చేశాం, ఇకపై కూడా అలాగే నిలబడతాం. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నబీన్‌ను కలసి అభినందించడం ఎంతో ఆనందంగా ఉంది. ఆయన యువకుడు, ఉత్సాహవంతుడు. వరుసగా ఎన్నికల్లో విజయాలు సాధిస్తూ ముందుకు సాగుతున్నారు. ఇది దేశానికి కూడా చాలా కీలకమైన సమయం. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారతదేశ బ్రాండ్‌ను ప్రపంచమంతటా గుర్తింపు పొందే స్థాయికి తీసుకువచ్చారు. రైట్ టైమ్, రైట్ లీడర్, రైట్ డెసిషన్.. అది నరేంద్ర మోదీ. అలాంటి పార్టీకి ఈరోజు నబీన్ కీలక బాధ్యతలు స్వీకరించడం ఎంతో శుభప్రదం అన్నారు. వారి నాయకత్వంలో దేశం అన్ని విధాలా మరింత అభివృద్ధి సాధిస్తుందని ఆకాంక్షిస్తూ, మనస్ఫూర్తిగా అభినందనలు తెలుపుతున్నానని చంద్రబాబు తెలిపారు. బీజేపీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు నితిన్ నబీన్ నాయకత్వంలో ఆ పార్టీ మరింత అభివృద్ధి చెందాలని సీఎం ఆకాక్షించారు. బీజేపీ నూతన జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ నాయకత్వంలో దేశం అన్ని విధాలుగా అభివృద్ధి అవుతుందని ఆకాంక్షిస్తూ మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నాను' అని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు.

## ఢిల్లీ పర్యటనలో బిజీగా సీఎం చంద్రబాబు



**న్యూఢిల్లీ :** ఏపీ సీఎం చంద్రబాబుదిల్లీ పర్యటనలో బిజీగా ఉన్నారు. కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, సీఆర్ పాటిల్‌తో సీఎం సమావేశమయ్యారు. తొలుత కేంద్ర జలవనరుల శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో సమావేశమై పోలవరం సహా రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన అనుమతులు, వివిధ పథకాలకు నిధుల విడుదలపై ఆయన చర్చించారు. ప్రత్యేకించి విభజన హామీల్లో భాగంగా ఆమోదం పొందిన ప్రాజెక్టులకు తక్షణమే ఆర్థిక సాయం అందించాలని, పెండింగ్ అంశాలపై ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించాలని కోరారు. రాష్ట్రానికి నీటి భద్రత అత్యంత కీలక అంశమని.. రాష్ట్రంలో సాగు, తాగునీటి అవసరాలను దృష్టిలోఉంచుకుని కేంద్రం సానుకూల నిర్ణయాలు తీసుకోవాలని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. ప్రాజెక్టులపై కేంద్ర–రాష్ట్ర సమన్వయం మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. 2025–26 ఆర్థిక సంవత్సరానికి జల్ జీవన్ మిషన్ అమలు కోసం అదనంగా రూ.1,000 కోట్లు కేటాయించాలని సీఎం కోరారు. రాష్ట్ర ప్రభుత్వ వాటాగా రూ.524.41 కోట్లు ఖర్చు చేశామని.. దీనికి సంబంధించిన కేంద్ర వాటా నిధులను కూడా విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సీఎం సమావేశమయ్యారు. పూర్వోదయ, సాస్కి పథకాల ద్వారా ఏపీకి చేయూత ఇవ్వాలని కోరారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు వచ్చే బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. పోలవరం–నల్లమల సాగర్ ప్రాజెక్టుకు చేయూత అందించాలని కోరారు. సీఎం వెంట కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఏపీ మంత్రులు నిమ్మల రామానాయుడు, పయ్యావుల కేశవ్, పలువురు ఎంపీలు ఉన్నారు. అనంతరం కేంద్ర పోర్టులు, షిప్పింగ్, జలరవాణా శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్‌తో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. దుగరాజపట్నం షిప్‌బిల్డింగ్ క్లస్టర్, ఫిషింగ్ హార్బర్లకు కేంద్ర సాయంపై సోనోవాల్‌తో చర్చించారు. దేశంలో నౌకాశ్రయాలు, నౌకా నిర్మాణ రంగ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విధానాలకు ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. 'చిప్ టు షిప్' విజన్‌కు అనుగుణంగా షిప్‌బిల్డింగ్ రంగాన్ని బలోపేతం చేయాలని సీఎం విన్నవించారు. దుగరాజపట్నంలో నేషనల్ మెగా షిప్‌బిల్డింగ్, షిప్ రిపేర్ క్లస్టర్ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఫేజ్–1లో చేపట్టిన నాలుగు ఫిషింగ్ హార్బర్లకు అదనపు నిధులు కేటాయించాలన్నారు. మత్స్యకారుల జీవనోపాధి మెరుగుదల కోసం ఫిషింగ్ హార్బర్ల నిర్మాణాన్ని ప్రతిష్మాత్మకంగా చేపట్టామని సీఎం వివరించారు. ఫేజ్–1లో జువ్వలదిన్నె, నిజాంపట్నం, మచిలీపట్నం, ఉప్పాడ ఫిషింగ్ హార్బర్లను రూ.1361.49 కోట్లతో చేపట్టామని తెలిపారు. జువ్వలదిన్నె హార్బర్‌కు మాత్రమే కేంద్రం నుంచి రూ.138.29 కోట్లు మంజూరు అయ్యాయని, ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం రూ.782.29 కోట్లు ఖర్చు చేసిందని సీఎం వివరించారు. మిగిలిన మూడు హార్బర్లకు కేంద్ర సాయం ఇంకా అందలేదని గుర్తుచేశారు. ఫేజ్–1 పూర్తి కోసం ఇంకా రూ.440.91 కోట్లు అవసరం ఉందన్నారు. ప్రకాశం జిల్లా ఓడరేవు ఫిషింగ్ హార్బర్ నిర్మాణానికి సాగరమాల పథకం కింద రూ.150 కోట్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. మొత్తం మీద రూ.590.91 కోట్లు కేంద్రం నుంచి సహాయంగా అందాల్సి ఉందని సీఎం చంద్రబాబు తెలిపారు. దుగరాజుపట్నంలో నేషనల్ మెగా షిప్ బిల్డింగ్, షిప్ రిపేర్ క్లస్టర్ అభివృద్ధికి సహకరించాలని కేంద్ర పోర్టులు, షిప్పింగ్, జల రవాణా శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్‌కు సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. న్యూఢిల్లీ పర్యటనలో భాగంగా సీఎం చంద్రబాబు నాయుడు శుక్రవారం కేంద్ర మంత్రి సర్బానంద సోనోవాల్‌తో సమాశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలను కేంద్ర మంత్రి దృష్టికి ఆయన తీసుకువెళ్లారు. దుగరాజపట్నంలో నేషనల్ మెగా షిప్‌బిల్డింగ్ అండ్ షిప్ రిపేర్ క్లస్టర్ ఏర్పాటు కోసం తాము పూర్తి సన్నద్ధంగా ఉన్నామన్నారు.

## అమిత్‌షాతో సీఎం చంద్రబాబు భేటీ

### పలు అంశాలపై ఇరునేతలు చర్చలు

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు న్యూఢిల్లీ పర్యటన బిజీ బిజీగా సాగుతోంది. శుక్రవారం రాత్రి కేంద్రం హోం శాఖ మంత్రి అమిత్ షాతో సీఎం చంద్రబాబు బేటీ అయ్యారు. తాజ్ ప్యాలెస్ హోటల్‌లో అమిత్ షాతో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. రాష్ట్రంలో జరుగుతున్న వివిధ ప్రాజెక్టుల పురోగతిని ఈ సందర్భంగా అమిత్ షాకు సీఎం చంద్రబాబు వివరించారు. ఇటీవల విశాఖపట్నం వేదికగా నిర్వహించిన పెట్టుబడుల భాగస్వామ్య సదస్సుకు పెద్ద ఎత్తున సానుకూల స్పందన వచ్చిందని అమిత్ షాకు సీఎం వివరించారు. అలాగే రాష్ట్రంలోని రాజకీయ పరిణామాలపై సైతం వీరు ప్రస్తావించినట్లు సమాచారం. అనంతరం క్రెడాయ్ నేషనల్ సదస్సులో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు గురువారం సాయంత్రం న్యూఢిల్లీ చేరుకున్నారు. ఎకనామిక్ టైమ్స్ సంస్థ ఆయనకు పురస్కారాన్ని ప్రకటించింది. ఈ నేపథ్యంలో టీడీపీ ఎంపీలు.. సీఎం చంద్రబాబును ఘనంగా సత్కరించారు. అనంతరం పలువురు కేంద్ర మంత్రులతో ఆయన సమావేశమయ్యారు. శుక్రవారం ఉదయం నుంచి రాత్రి వరకు పలువురు కేంద్రమంత్రులతో సీఎం చంద్రబాబు వరుస భేటీలవుతూ.. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలను కేంద్రం దృష్టికి తీసుకు వెళ్లారు.

## ఎమ్మెల్యేలతో జనసేనాని ముఖాముఖి

### 9మంది ఎమ్మెల్యేలతో వ్యక్తిగతంగా చర్చ

### సంక్షేమ పథకాలు, ప్రాజెక్టులపై పవన్ ఆరా



**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్.. తమ పార్టీ ఎమ్మెల్యేలతో వన్ టూ వన్ సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ సమావేశాల్లో భాగంగా తొమ్మిది మంది ఎమ్మెల్యేలతో వ్యక్తిగతంగా చర్చలు జరిపారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్‌తో వన్ టూ వన్ సమావేశం ప్రారంభమైంది. ప్రతి నియోజకవర్గంలో ఇప్పటివరకు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు అవుతున్న సంక్షేమ పథకాలు, కొనసాగుతున్న ప్రాజెక్టుల వివరాలపై పవన్ కల్యాణ్ సమీక్షించారు. అలాగే నియోజకవర్గాల్లో ఎదురవుతున్న సమస్యలు, ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులు, వాటి పరిష్కార మార్గాలపై ఎమ్మెల్యేలతో సుదీర్ఘంగా చర్చించారు. అదేవిధంగా పార్టీ కార్యక్రమాల నిర్వహణ, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం, కార్యకర్తలతో సమన్వయం వంటి అంశాలపై కూడా డిప్యూటీ సీఎం ఎమ్మెల్యేల నుంచి వివరాలు సేకరించారు. ప్రజలకు ప్రభుత్వ కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా చేరేలా ఎమ్మెల్యేలు కృషి చేయాలని సూచించారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ అనంతరం దేవ వరప్రసాద్, లోకం నాగ మాధవి, గిడ్డి సత్యనారాయణ, పంతం నానాజీ, సీహెచ్ వంశీ కృష్ణ, నిమ్మక జయకృష్ణ, పంచకర్ల రమేష్ బాబు, సుందరపు విజయ్ కుమార్‌లతో పవన్ కల్యాణ్ వన్ టూ వన్ సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాల ద్వారా ప్రతి నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించి, పాలనలో వేగం పెంచడం, ప్రజా సమస్యలకు తక్షణ పరిష్కారం చూపడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకెళ్తోందని పార్టీ వర్గాలు వెల్లడించాయి.

## మంగళగిరి, రాజమండ్రి టీడీపీ అడ్డా



**రాజమండ్రి :** చట్టాన్ని ఉల్లంఘించిన వారిని వదిలి పెట్టమని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఏపీ ఐటీ, విద్య శాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. ఎవరికి ఎప్పుడు ముహూర్తం పెట్టాలో తనకు తెలుసునన్నారు. శుక్రవారం రాజమండ్రిలో ఏర్పాటు చేసిన టీడీపీ కార్యకర్తల సమావేశంలో నారా లోకేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ.. టీడీపీని భూస్థాపితం చేస్తామని కొందరు అన్నారని.. కానీ అన్న ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ మరో వందేళ్లు ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. టీడీపీలో ఒక జబ్బు ఉందన్నారు. అదే అలక అని గుర్తు చేశారు. ఎమ్మెల్యేపై అలగడం కంటే ఆయనపై పోరాడాలంటూ కార్యకర్తలకు మంత్రి లోకేశ్ సూచించారు. నాలుగు గోడల మధ్య ఆయన చేస్తున్న తప్పులను చెప్పి సరి చేయాలంటూ వారిని కోరారు. మంగళగిరి, రాజమండ్రి నియోజకవర్గాలు.. టీడీపీకి అడ్డాలని వివరించారు. ఈ రెండు నియోజకవర్గాల్లో టీడీపీని ఓడించడం వైసీపీ తరం కాదని స్పష్టం చేశారు. స్థానిక ఎమ్మెల్యే, టీడీపీ నేత ఆదిరెడ్డి వాసు, ఆయన తండ్రి ఆదిరెడ్డి అప్పారావును వైసీపీ ప్రభుత్వంలో జైల్లో పెట్టి వేధించారని తెలిపారు. ఇక గతంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానీని సైతం అసెంబ్లీ సాక్షిగా ట్రోల్ చేశారన్నారు. తన తల్లిని కూడా అవమానించారన్నారు. ఇవన్నీ తనకు గుర్తు ఉన్నాయని చెప్పారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడిని అన్యాయంగా 53 రోజులు జైలులో పెట్టారన్నారు. ఆ సమయంలో రాజమండ్రిలోని టీడీపీ కార్యకర్తలు.. తమ కుటుంబానికి అండగా నిలిచారని పేర్కొన్నారు. టీడీపీ కార్యకర్తల త్యాగాల వల్లే 164 సీట్లు వచ్చాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం పార్టీలో కీలకంగా వ్యవహరించిన కార్యకర్తలను మంత్రి లోకేష్ సత్కరించారు. అలాగే కార్యకర్తల నుంచి వినతి పత్రాలు సైతం ఆయన స్వీకరించారు.

## విశాఖ బ్రాండ్ ఇమేజ్‌కు దెబ్బ

మొదటి పేజీ తరువాయి



వ్యక్తం చేస్తున్నారని అమర్నాథ్ అన్నారు. ప్రత్యేకంగా భూ వివాదాలు, సివిల్ సెటిల్‌మెంట్ల విషయంలో ఎమ్మెల్యేల జోక్యం పెరుగుతుండటంతో పాలనా యంత్రాంగం చేతకాని స్థితిలో పడిపోయిందన్నారు. ప్రభుత్వం ఎమ్మెల్యేలను కట్టడి చేయలేకపోవడమే ఈ పరిస్థితికి కారణమని ఆరోపించారు. కలెక్టర్లు, ఎస్పీలను పిలిపించి క్లాస్ పీకడం వల్ల ప్రయోజనం ఉండదని, అసలు సమస్యకు మూలమైన ఎమ్మెల్యేలపైనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.. సామంత రాజుల్లా వ్యవహరిస్తున్న ప్రజాప్రతినిధులపై కఠిన చర్యలు తీసుకుంటేనే పరిస్థితి అదుపులోకి వస్తుందని అన్నారు. విశాఖను అంతర్జాతీయ పెట్టుబడి కేంద్రంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యానికి ఈ భూ కబ్జాలు, అక్రమ జోక్యాలు పెద్ద అడ్డంకిగా మారుతున్నాయని గుడివాడ విమర్శించారు .. పెట్టుబడులు పెట్టాలనుకునే ఇన్వెస్టర్లు భూ భద్రత, చట్టపరమైన స్థిరత్వంపై సందేహాలు వ్యక్తం చేస్తూ వెనకడుగు వేస్తున్నారనే సమాచారం కూడా బయటకు వస్తోందన్నారు.. ఈ నేపథ్యంలో ముందుగా ఎమ్మెల్యేలను కట్టడి చేయడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు.. ప్రజాప్రతినిధులు చట్టానికి లోబడి వ్యవహరించేలా కఠిన నిర్ణయాలు తీసుకున్నప్పుడే విశాఖ బ్రాండ్ ఇమేజ్‌ను కాపాడుకోవడం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.

## ఏపీలో ఇంటర్ పరీక్షల షెడ్యూల్‌లో మార్పులు

**అమరావతి :** ఏపీలో ఇంటర్ పరీక్షల షెడ్యూల్‌లో కీలక మార్పులు చోటు చేసుకున్నాయి. ఫిబ్రవరి 23 నుంచి జరగాల్సిన ఈ పరీక్షల షెడ్యూల్‌లో బోర్డు అధికారులు పలు మార్పులు చేసి సవరించిన టైం టేబుల్‌ని శుక్రవారం విడుదల చేశారు. హోలీ, రంజాన్ పండుగల నేపథ్యంలో మార్చి 3న జరగాల్సిన ఇంటర్ సెకండ్ ఇయర్ మ్యాథమెటిక్స్ పేపర్- 2ఏ, సివిక్స్ పేపర్ -2 పరీక్షలను మార్చి 4వ తేదీకి; మార్చి 20న జరగాల్సిన ప్రథమ ఇంటర్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్ 1, లాజిక్ పేపర్ 1 పరీక్షలను మార్చి 21కి రీషెడ్యూల్ చేశారు. మిగతా పరీక్షలన్నీ షెడ్యూల్ ప్రకారం యథాతథంగా జరుగుతాయని స్పష్టం చేశారు. ఫిబ్రవరి 23 నుంచి మార్చి 24 వరకు ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు.. ఫిబ్రవరి 24 నుంచి మార్చి 23 వరకు ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు గతంలో అధికారులు ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ సమయంలోనే ఇది తాత్కాలిమైన షెడ్యూలేనని, పర్వదినాల నేపథ్యంలో మార్పులు ఉండొచ్చని కూడా ప్రకటించారు.

## భారత ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ కు ఘన స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్



**నాగర్ కర్నూల్ డిసెంబర్19( సమయం న్యూస్).:** శుక్రవారం భారత ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ కుటుంబ సమేతంగా కలిసి శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి, అమ్మవార్లను దర్శించుకునేందుకు ఢిల్లీ నుండి ప్రత్యేక విమానంలో శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకుని, అక్కడి నుండి నేరుగా రోడ్డు మార్గాన శ్రీశైలం దర్శనానికి వెళ్తూ మార్గమధ్యంలో నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మన్ననూర్ గ్రామ పరిధిలో ఉన్న తెలంగాణ టూరిజం మృగవాణి గెస్ట్ హౌస్ కు చేరుకున్న భారతదేశ ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ కు నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ గణపట్ రావు పాటిల్, నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ కే కార్తీక్ పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. కాసేపు విరామం తర్వాత నేరుగా శ్రీశైలం దర్శనానికి బయలు దేరి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి అమరేందర్ డీఎస్పీ శ్రీనివాసులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 20 న సంగారెడ్డి, నారాయణఖేడ్ లలో ఫుడ్ బిజినెస్ ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్ & రిజిస్ట్రేషన్ మేళా

**సంగారెడ్డి, డిసెంబర్ 19( సమయం న్యూస్).:** సంగారెడ్డి జిల్లాలోని ఆహార వ్యాపార నిర్వాహకుల (ఫుడ్ బిజినెస్ ఆపరేటర్లు) కొరకుఎఫ్ఎస్ఎస్ఏఐలైసెన్స్ , రిజిస్ట్రేషన్ మేళా డిసెంబర్ 20, 2025 నిర్వహించనున్నట్లు జిల్లా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ అధికారి అమృత శ్రీ శుక్రవారం నాడొక ప్రకటన లో తెలిపారు. ఈ మేళా జిల్లాలో సంగారెడ్డి, నారాయణఖేడ్ లలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంగారెడ్డిలో కలెక్టరేట్ కాంప్లెక్స్ లోని గెజిటెడ్ ఫుడ్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో, నారాయణఖేడ్ లో శ్రీ వెంకటేశ్వర సినిమా థియేటర్ నందు,ఉదయం 10.00 గంటల నుంచి నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర ఆహార భద్రతా కమిషనర్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆహార వ్యాపార నిర్వాహకులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్సులు, రిజిస్ట్రేషన్లు పొందడం లేదా రెన్యువల్ చేసుకోవాలని ఆమె సూచించారు. మరిన్ని వివరాలకు 9908978790, 9985600602 మొబైల్ నంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు.

## ఆసుపత్రిలో బాధితునికి పరామర్శించినప్రభుత్వ చీఫ్ పట్నం మహేందర్ రెడ్డి, డిసిసి జిల్లా అధ్యక్షులు



**కోట్ పల్లి మండలం, డిసెంబర్,19(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా కోటపల్లి మండల కేంద్రంలో గత రాత్రి దుండగుల దాడిలో తీవ్ర గాయాలపాలైన సర్పంచ్ బస్సమ్మ భర్త సాంగయ్య స్వామి ని యశోద ఆస్పత్రిలో పరమార్శించిన తెలంగాణ శాసన మండలి లో ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి. వైద్యులు, కుటుంబ సభ్యుల తో సంగయ్య స్వామి ఆరోగ్య పరిస్థితి పై ఆరా. మెరుగైన వైద్యం అందించాలని ఆస్పత్రి వైద్యులకు సూచించారు. వికారాబాద్ డీసీసీ అధ్యక్షుడు ధారాసింగ్ , సంగయ్య కుమారుడు శేఖర్, కుటుంబ సభ్యులు ఆయనతో ఉన్నారు...

## జుంటుపల్లి రామస్వామి దేవాలయ కమిటీ మాజీ చైర్మన్ హనుమంతరావు దేశ్ముక్ మృతి తీరని లోటు

● శాసనమండలిలో ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి





**యాలాల మండలం, డిసెంబర్,19(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా యాలాల మండలం జుంటుపల్లి రామస్వామి దేవాలయ కమిటీ మాజీ చైర్మన్ హనుమంతరావు దేశ్ముక్ మృతి తీరని లోటు అని శాసనమండలిలో ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. హనుమంతరావు గుండెపోటుతో హఠాత్ మృతి నేపథ్యంలో ఆయన గుంటుపల్లి కి వెళ్లి ఆయన భౌతిక దేహంపైపూలమాలలతో నివాళులు అర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపి హనుమంతరావుతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. హనుమంతరావు పవిత్ర ఆత్మకు బలవంతుడు శాంతిని ప్రసాదించాలని ఆకాంక్షించారు. టిపిసిసి ప్రచార కమిటీ సమన్వయకర్త కరణం పురుషోత్తమరావు, గ్రామ సర్పంచ్ రమేష్ గౌడ్ ,మాజీ సర్పంచులు రాఘవేంద్రరావు, వెంకటరెడ్డి, నాయకులు పార్థసారథి రావు, రవీందర్రావు, ఉన్నారు.

## క్రీడాకారిణీలకు అంబాసిడర్స్ గా ధరఖాస్తులు ఆహ్వానం:-



**నారాయణపేట, డిసెంబర్,19(సమయం న్యూస్) :** మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ - జిల్లా మహిళా సాధికారత కేంద్రం అధ్వర్యంలో భేటి బచావో-భేటి పఢావో పథకం అమలులో భాగంగా నేషనల్ లెవెల్ లో వివిధ క్రీడలలో గెలుపొందిన అమ్మాయిలు ధరఖాస్తు చేసుకోవాలని ఆడిషనల్ కలెక్టర్ (సంచిత్ గంగ్వార్ ఆదేశాల మేరకు జిల్లా యువజన క్రీడాశాఖ అధికారి వెంకటేష్ శెట్టి తెలిపారు. నేషనల్ స్థాయిలో గెలుపొందిన అమ్మాయిలు ధరఖాస్తులను జిల్లా యువజన క్రీడ శాఖ కార్యాలయంలో ఈ నెల 30 తారీఖు వరకు ధరఖాస్తులు సమర్పించవలెను. వెంకటేష్ శెట్టి - నారాయణపేట

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గజ్వేల్ ప్రజలకు క్షమాపణ చెప్పాలి

● తప్పుడు సమాచారంతో అబద్ధాలు మాట్లాడడం మానుకొని పాలనపై దృష్టి పెట్టాలి

● గజ్వేల్ నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి



**సమయం న్యూస్ గజ్వేల్ డిసెంబర్ 19 :** ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ మీడియా సమావేశంలో గజ్వేల్ సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అత్యధికంగా స్థానాలను గెలిచిందని చెప్పడం హాస్యాస్దమని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గజ్వేల్ ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు టిఆర్ఎస్ పార్టీకి కెసిఆర్ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారుగెలిచిన మా బిఆర్ఎస్ పార్టీ సర్పంచులను సెక్రటేరియట్ కు కానీ లేదా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటికి తీసుకువస్తామని మీరు వారిని లెక్క పెట్టుకోవాలని ఎదచేశారుచేశారుముఖ్యమంత్రి స్థాయిని మరిచి హుందాంగా మాట్లాడింది పోయి అబద్ధాలు అసత్యాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు

గజ్వేల్ నియోజకవర్గం లో జరిగిన సర్పంచ్ ఎన్నికలలో 179 స్థానాలకు గాను బిఆర్ఎస్ పార్టీ 92 స్థానాలను గెలిచిందని, కాంగ్రెస్ పార్టీ 68 , బిజెపి 5, ఇతరులకు 14 స్థానాలు వచ్చాయని తెలిపారు ఇది తెలియక రేవంత్ రెడ్డి గజ్వేల్ లీడర్ల మోసపూరితమైన అబద్ధాలు నమ్మి మీడియా ముఖంగా చెప్పడం ముఖ్యమంత్రి స్థాయిని దిగజార్చి రేవంత్ రెడ్డి మాట్లాడడం చాలా విడ్డూరం అని తెలిపారు ఇప్పటికైనా అబద్ధాల అసత్యాలు మాట్లాడవద్దని రేవంత్ రెడ్డికి హితవు పలికారు మీ సిద్దిపేట జిల్లా మాజీ డిసిసి ప్రెసిడెంట్ మాజీ ఎమ్మెల్యే సొంత గ్రామంలో టీఆర్ఎస్ పార్టీ భారీ మెజార్టీతో గెలిచిందని అది ముఖ్యమంత్రి తెలుసుకోవాలని సూచించారు గజ్వేల్ నియోజకవర్గం లోని పత్తి మండల హెడ్ క్వార్టర్ ములుగు వర్గల్ జగదేపూర్ అహ్మదీపూర్ కుకునూరు పల్లి దుద్దెడ లాంటి మేజర్ గ్రామపంచాయతీలలో గులాబీ జెండా ఎగిరింది అన్నారు మీ కాంగ్రెస్ పార్టీకి ఆ 68 స్థానాలు కూడా రాకపోతుండే కానీ అక్కడక్కడ టిఆర్ఎస్ అభ్యర్థులు రెబల్ వేసుకోవడం 25 పైగా స్థానాలు బిఆర్ఎస్ నష్టపోయిందని తెలిపారు కొన్ని గ్రామాలలో 10లోపూ ఓట్లతో 15 గ్రామాలలో టిఆర్ఎస్ అభ్యర్థులు ఓడిపోయారని తెలిపారురాజకీయ లబ్ధి కోసం ఉనికి కోసం గజ్వేల్ కాంగ్రెస్ లీడర్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెప్పు పొందటానికి అడ్డదారులతోక్కుతున్నారని మండిపడ్డారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటెలిజెన్స్ ద్వారా సమాచారం తెచ్చుకొని మాట్లాడాలని తెలంగాణ రాష్ట్ర ప్రజల మనోభావాలను దెబ్బతీయొద్దని తప్పుడు సమా చారంతో మాట్లాడవద్దని హెచ్చరించారు పంచాయతీరాజ్ చట్టంలో రాష్ట్రానికి ముఖ్యమంత్రి ఎంతనో గ్రామానికి సర్పంచ్ కూడా అంతే అని తెలిపారు గ్రామ పంచాయతీ నిధులు ప్రతి ఊరికి వస్తాయని నిధుల అడ్డుకోవడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వల్ల కూడా కాదని తెలిపారు ప్రభుత్వ ఏర్పడి రెండు సంవత్సరాలు గడుస్తున్న ఎన్నికలు ఆలస్యంగా పెట్టి గ్రామాల అభివృద్ధిని ప్రజల సంక్షేమాన్ని అడ్డుకున్నది కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి అని తెలిపారు ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి పూర్తిగా విఫలమయ్యారని తెలిపారు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచ్ ఎన్నికలలో 50 శాతం ఓట్లు కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి రాలేదని తెలిపారు కార్యక్రమంలో గజ్వేల్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఎన్ సి రాజమౌళి, గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాస శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా, గజ్వేల్ మండల పార్టీ అధ్యక్షుడు బెండ మధు, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ఉడెం కృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి అనంతుల ప్రశాంత్, రామచంద్రం కిష్టాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ ప్రతాప్ రెడ్డి బిఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు ఖాజా విరాసత్ అలీ, నాయకులు మద్ది రాజిరెడ్డి, హైదర్ పటేల్, ఆకుల దేవేందర్, రఘుపతి రెడ్డి, పాల రమేష్ గౌడ్, ఉమర్, అహ్మద్, ఎల్లం తదితరులున్నారు

# అన్ని మతాల సారాంశం ఒకటే -డాక్టర్ అన్నపూర్ణ.

● గజ్వేల్ డిస్ట్రిక్ట్ హాస్పిటల్ సూపరింటెండెంట్.



**సమయం న్యూస్ గజ్వేల్ డిసెంబర్ 19 :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రభుత్వ హాస్పిటల్ నందు క్రిస్మస్ వేడుకలు అత్యంత వైభవితంగా నిర్వహించడం జరిగింది. ఏసుప్రభు కీర్తనలతో ప్రారంభమైన సభా వేదిక అత్యంత వైభవంగా ఆటలు, పాటలు, పాడుతూ సంకీర్తనలతో ప్రత్యేక ఆకర్షణత, అందరిని ఆకట్టుకొన్నయి. ఆహ్లాద వాతావరణంలో క్రిస్మస్ కేకును కట్ చేయడం జరిగింది. తర్వాత క్రిస్మస్ కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ అన్నపూర్ణ ,హాస్పిటల్ సూపరింటెండెంట్ మాట్లాడుతూ అన్ని మతాలు, కులాల సారాంశ ఒక్కటే దేవుని పట్ల దైవభక్తి ప్రేమ, కరుణ,ఆదరణ, ఆప్యాయత, అనురాగాలతో, ఒకరికొకరు కలిసి మెలిసి ఐకమత్యంతో ఉండడం కోసం మనం చేసే విధి నిర్వహణలో క్రమశిక్షణతో నిర్వర్తించినట్టయితే దేవుడు మనకు అన్ని విధాలుగా ఆదుకుంటాడని , దైవ సన్నిధిలో ఉన్నట్టయితే బిపి, షుగర్ ,నార్మల్ గా ఉంటాయని ఆరోగ్యంగా ఎక్కువ కాలం జీవించవచ్చునన్నారు. అందరూ ఒకే చోట ప్రార్థన చేసినట్లయితే కష్టమవుతుంది కాబట్టి వివిధ మతాలు కులాలు మనం సృష్టించుకున్నవే కాబట్టి మనమందరం దైవ సన్నిధిలో ఉండి మానవ జన్మ ఎత్తినందుకు సేవా దృక్పథంతో నీతి, నిజాయితీతో ఒకరినొకరు గౌరవించుకుంటూ, దైవ భక్తి మార్గంలో బ్రతకాలన్నారు. ఈ కార్యక్రమంలోఆర్.ఎం.ఓ రాము డాక్టర్ శ్రీధర్ డాక్టర్ ప్రణీత డాక్టర్ త్రివేణి నర్సింగ్ సూపరిండెంట్ స్వరూప రాణి, సువర్ణ నర్సింగ్ ఆఫీసర్లు, ఉమామహేశ్వరి, ఉజ్మ కాతున్, వకులాదేవి, మేరీ పుష్ప, వీణ, యాదమ్మ ,విజయ కుమారి, రోజులిన్, పోచమని ,శశికళ ఫార్మసీ ఆఫీసర్స్ హెప్సిబా ,శశికళ, ఉమా, విమల, శ్రీనివాస చారి, మోహన్, డయాలసిస్ గణేష్, మధు, సాయి. రమేష్ ల్యాబ్ టెక్నీషియన్ జీవన, దేవసాని వాసుదేవ్ హెల్త్ అసిస్టెంట్ మరియు పారామెడికల్ సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొని ఒకరికొకరు స్వీట్స్, గిఫ్ట్స్, పంచుకోవడం జరిగింది . ప్రేమ ,కరుణ ,భక్తజన సందోహంతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నది. ఈ కార్యక్రమానికి సంధానకర్త ,హెల్త్ ఇన్స్పెక్టర్ లక్ష్మి వందన సమర్పణతో ఈ కార్యక్రమము విజయవంతంగా ముగిసింది .



## ప్రగతిలో ఉన్న పనులతో పాటు పెండింగ్ సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేస్తా: మేయర్

- బంజారాహిల్స్ డివిజన్ బస్తీల్లో మేయర్ విస్తృత పర్యటన.

-రూ.10 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనుల పరిశీలన.

- శంకుస్థాపన చేసిన 20 రోజుల్లోనే అభివృద్ధి పనులు తుది దశకు చేరుకోవడం పై ప్రజల హర్షం

**హైదరాబాద్ , డిసెంబర్ 19( సమయం న్యూస్) :** ఇటీవల చేపట్టిన అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయడం లక్ష్యంగా శుక్రవారం ఉదయం మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తాను ప్రాతినిధ్యం వహిస్తున్న బంజారాహిల్స్ డివిజన్ లో బస్తీల్లో విస్తృతంగా పర్యటించారు. ఎన్ బీ టీ నగర్, ఉదయ్ నగర్, అంబేద్కర్ నగర్, శ్రీరామ్ నగర్, ప్రేమ్ నగర్, ఖాజా నగర్, బోలా నగర్ లలోమూడు వారాల క్రితం బంజారాహిల్స్ డివిజన్ లో రూ. 10 కోట్లతో చేపట్టిన సీసీ రోడ్లు, త్రాగునీటి సంబంధిత పనులు, కొత్త పైపు లైన్ లు, సివరేజ్ తదితర పనులను పరిశీలించారు. ఇప్పటికే పనులు తుది దశకు చేరుకున్నందున మిగతా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. స్థానికులతో మాట్లాడారు. వారి సమస్యలను మేయర్ అడిగి తెలుసుకున్నారు. రూ. 2 కోట్ల డివిజన్ లోని పెండింగ్ పనులను కూడా పూర్తి చేస్తామని బస్తీ మేయర్ చెప్పారు. అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన 20 రోజుల్లోనే పనులు తుది రూపుకు రావడం పట్ల బస్తీ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. అభివృద్ధి పనులు త్వరగా పూర్తి అయ్యేటట్లు ఫోకస్ పెట్టిన మేయర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ భూమి లభ్యమైన వెంటనే నగర్ లో అంగన్వాడీ కేంద్ర భవనాన్ని నిర్మిస్తాం: బస్తీ ప్రజలకు మేయర్ హామీ నగర్ అంగన్వాడీ కేంద్రం%-%2కు స్వంత భవనం లేకపోవడంతో ఎదురవుతున్న సమస్యలనుఈ పర్యటనలో తల్లిదండ్రులు మేయర్ విజయలక్ష్మి గద్వాల్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రస్తుతం ఇరుకైన అద్దె గదిలో కేంద్రం కొనసాగుతుండటంతో పిల్లల ఆరోగ్యం, భద్రతపై ఆందోళన వ్యక్తం చేశారు. దీనికి స్పందించిన మేయర్ గారు, సమీపంలో ప్రభుత్వ భూమి లభ్యమైతే జిల్లా కలెక్టర్తో చర్చించి అంగన్వాడీ కేంద్రానికి స్వంత భవనం నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని తగిన నిర్ణయం తీసుకుంటామని మేయర్ భరోసా ఇచ్చారు



## గ్రామీణ పేదల పోట్టగొట్టే విబిజి రాంజీ బిల్లును రద్దు చేయాలి

● బిల్లు ప్రతుల దహనం

● సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సంద బోయిన ఎల్లయ్య

**సమయం న్యూస్ గజ్వేల్ డిసెంబర్ 19 :** గ్రామీణ ప్రజల ఉపాధిని దెబ్బతీసి పొట్ట కొట్టే వికసితు (భారత్ గ్యారంటీ ఫర్ రోజుగారు అండ్ ఆజీవిక మిషన్) వి బి జి రాంజీ బిల్లును రద్దు చేయాలని సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు గజ్వేల్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో వీబీజీ రాంజీ బిల్లు ప్రతులను దాహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2004లో సిపిఎం పార్టీ మీద ఆధారపడిన కేంద్ర ప్రభుత్వం ఏర్పడిందని అప్పుడు ప్రజలకు ఉపాధి కల్పించాలని మంచి ఉద్దేశంతో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం తీసుకురావడం జరిగిందని అన్నారు. దేశ ప్రజలకు ఉపాధి లభించడంతోపాటు కుటుంబాలు జీవనం కొనసాగిస్తున్నాయని అన్నారు. కానీ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఈ చట్టాన్ని నిర్వీర్యం చేసి వివిజి రాంజీ బిల్లు పార్లమెంట్లో పెట్టడం జరిగిందని అన్నారు, రాష్ట్ర ప్రభుత్వాల పన్నులను ఎగవేస్తూ, జిఎస్టి రూపంలో పెద్ద మొత్తంలో కేంద్ర ప్రభుత్వం లాగేసుకుంటుందని అన్నారు, పార్లమెంట్లో చర్చించకుండా, స్థాయి సంఘాన్ని ఏర్పాటు చేయకుండా పార్లమెంట్లో ప్రవేశపెట్టిందని విమర్శించారు. ఈ నూతన బిల్లులో గ్రామీణ ఉపాధి హామీ పని డబ్బులు గతంలో 90 శాతం కేంద్రం భరిస్తే ఇప్పుడు 60% కుదించడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వాలపై 10% నుండి 40% అని అన్నారు. అదేవిధంగా దేశానికి స్వతంత్రం, లౌకిక ప్రజాస్వామ్య హక్కుల కోసం పోరాడిన మహాత్మా గాంధీ పేరును తొలగించి ప్రజలను మోసం చేస్తుందని అన్నారు. దేశంలో లౌకిక ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ పనులు కుంటుపడ్డాయని 200 రోజులు పని కల్పించాలని, రోజుకు 600 రూపాయలు వేతనం ఇప్పించాలని డిమాండ్ చేశారు. ఈ నూతన బిల్లుకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యం చేసి ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బండ్ల స్వామి, స్వామి, ప్రవీణ్, రాజగోపాల్ రమేష్ నర్సింలు శ్రీను మనోజ్ పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ ద్వారనే సత్వర న్యాయం జరుగుతుంది

- జిల్లా ఎస్పీ: డాక్టర్ వినీత్.ఐపీఎస్
- జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోండి.
- కొట్టుకుంటే ఒకరే గెలుస్తారు, రాజీ పడితే ఇద్దరూ గెలుస్తారు.
- రాజీ మార్గమే - రాజ మార్గం.



**నారాయణపేట, డిసెంబర్,19(సమయం న్యూస్) :** వివాదాలు అనేవి పెంచుకోవాలనుకుంటే జీవితకాలం కొనసాగుతాయి ఒకవేళ ఇంతటితో కలిసుంటామని ఒక నిర్ణయానికి వస్తే అప్పుడే సమసిపోతాయని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ఉచిత న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో డిసెంబర్ -21వ తేది వరకు కోర్టు కోర్టు, నారాయణపేట జిల్లా కోర్టులలో "జాతీయ మెగా లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా కక్షిదారులకు పోలీసులు అందుబాటులో ఉంటారని ఈ నెల 21వ తేదీ ఆదివారం రోజు జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడ దగిన కేసులలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, రోడ్డు ప్రమాదాల కేసులు, చిన్న చిన్న దొంగతనాల కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు టౌన్ న్యూసెన్స్ కేసులు, బ్యాంకు రికవరీ, టెలిఫోన్ రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులో మరియు ఇతర రాజీ పడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని సూచించారు. రాజీ మార్గం రాజ మార్గమని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని డబ్బులను వృధా చేసుకోవద్దని, న్యాయస్థానం ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు మరియు పోలీస్ సిబ్బంది రాజీ పడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని బాధితులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు.

# తెలంగాణలో అత్యధిక సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకున్న బాన్సువాడ నియోజకవర్గం

### మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి



**బాన్సువాడ డిసెంబర్19(సమయం న్యూస్) :** బాన్సువాడ నియోజకవర్గంలో జరిగిన గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో పోచారం శ్రీనివాస్ రెడ్డి బలమైన నాయకత్వానికి ప్రజలు తిరుగులేని మద్దతు ఇచ్చారని మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి తెలిపారు. బాన్సువాడలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడుతూ, నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఎన్నికలను ప్రశాంతంగా, సజావుగా నిర్వహించిన ఎన్నికల అధికారులు, పోలీసు శాఖ, రెవెన్యూ యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలిపారు. బాన్సువాడ నియోజకవర్గ పరిధిలోని మొత్తం 137 గ్రామ పంచాయతీలకు గాను 111 చోట్ల పోచారం శ్రీనివాస్ రెడ్డి, కాసుల బాలరాజు నాయకత్వంలో బలపరిచిన అభ్యర్థులు ఘన విజయం సాధించారని భాస్కర్ రెడ్డి తెలిపారు. ఇది దాదాపు 81 శాతం విజయం కావడం ప్రజల్లో పోచారం నాయకత్వంపై ఉన్న విశ్వాసానికి నిదర్శనమన్నారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఎన్నికలు పూర్తిగా వన్ సైడ్‌గా జరిగాయని, 40 గ్రామ పంచాయతీల్లో ఏకగ్రీవంగా సర్పంచ్‌లు ఎన్నిక కావడం బాన్సువాడ నియోజకవర్గాన్ని తెలంగాణలోనే ప్రత్యేక స్థానంలో నిలిపిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 94 నియోజకవర్గాల్లో బాన్సువాడ అత్యధిక సంఖ్యలో సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకోవడం పోచారం బలమైన రాజకీయ పట్టు, ప్రజలతో ఉన్న అనుబంధానికి స్పష్టమైన నిదర్శనమని చెప్పారు.

స్థానిక ఎమ్మెల్యే అండతోనే గ్రామాల్లో అభివృద్ధి సాధ్యమవుతుందన్న వాస్తవాన్ని ప్రజలు మరోసారి నిరూపించారని భాస్కర్ రెడ్డి వ్యాఖ్యానించారు. అభివృద్ధి, సంక్షేమం, రైతుల సమస్యల పరిష్కారం విషయంలో పోచారం శ్రీనివాస్ రెడ్డి చేసిన నిరంతర కృషే ఈ ఘన ఫలితాలకు కారణమన్నారు. రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కూడా ఇదే తరహా ఫలితాలు పునరావృతమవుతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

**ఏనుగు రవీందర్ రెడ్డిపై భాస్కర్ రెడ్డి ఫైర్**

ఈ సందర్భంగా ఏనుగు రవీందర్ రెడ్డి పై భాస్కర్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. సొంత నియోజకవర్గంలో తాను మొన్నటి వరకు పని చేసిన పార్టీ అయిన బీజేపీని గెలిపించి, అదే సమయంలో బీర్కూర్‌లో బీఆర్ఎస్ మద్దతుతో గెలిచిన అభ్యర్థిని కలిసి సన్మానించడం ద్వారా తన పాత పార్టీని గెలిపించుకున్నట్లు ఆయన స్వయంగా నిరూపించుకున్నారని అన్నారు. ఒకవైపు బీజేపీ అభ్యర్థులను గెలిపిస్తూ, మరోవైపు బీఆర్ఎస్ మద్దతుదారులను సన్మానించడం రాజకీయ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. ఇలాంటి పరిస్థితుల్లో ఏనుగు రవీందర్ రెడ్డి వాస్తవంగా కాంగ్రెస్ పార్టీ జెండా మోస్తూ, సొంత నియోజకవర్గం ఎల్లారెడ్డి లోని స్వగ్రామం తాడ్వాయి లో బీజేపీ అభ్యర్థిని,బాన్సువాడ నియోజకవర్గం లో కొన్ని గ్రామాలలో బి ఆర్ ఎస్ అభ్యర్థులను గెలిపించి ,మరొక్కచోట రెబల్ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకున్నాం అని చెప్పుకునే ఏనుగు ఏ పార్టీ కి పూర్తి గా మద్దతు ఇచ్చారో ప్రజలకు స్పష్టంగా చెప్పాల్సిన అవసరం ఉందని భాస్కర్ రెడ్డి ప్రశ్నించారు. ఈ రాజకీయ గందరగోళం వల్ల కాంగ్రెస్‌కు నష్టం కలిగే ప్రయత్నం జరిగిందని ఆరోపించారు. గ్రామాల అభివృద్ధి స్థానిక ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అండతోనే సాధ్యమని ప్రజలు ఈ ఎన్నికల్లో స్పష్టమైన తీర్పు ఇచ్చారని, బాన్సువాడ నియోజకవర్గంలో వచ్చిన ఈ ఫలితాలు పోచారం నాయకత్వ బలాన్ని మరోసారి చాటిచెప్పాయని భాస్కర్ రెడ్డి స్పష్టం చేశారు.

# ప్రకృతి విపత్తుల సమయంలో తక్షణమే స్పందించేలా సిద్ధంగా ఉండాలి

### జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ అధికారి సుధీర్ బాల్





**మంచిర్యాల డిసెంబర్ 19,( సమయం న్యూస్) :** ప్రకృతి విపత్తుల సమయంలో తక్షణమే స్పందించి ప్రజారక్షణ చర్యలు చేపట్టేందుకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ అధికారి సుధీర్ బాల్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, నీటిపారుదల, పశుసంవర్ధక, పోలీస్, వ్యవసాయ, అగ్నిమాపక, రహదారులు, పంచాయతీరాజ్, విద్యుత్, వైద్య ఆరోగ్య ఇతర అధికారులతో రక్షణ చర్యల ప్రణాళిక రూపకల్పన పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ అధికారి మాట్లాడుతూ జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ, రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ సంయుక్తంగా అన్ని శాఖల సమన్వయంతో పరిశ్రమలలో అగ్ని ప్రమాదాల నివారణ, ప్రకృతి విపత్తుల సమయంలో ప్రజా రక్షణ పై చర్యలు తీసుకోవాలని తెలిపారు. భారీ వర్షాల సమయంలో వరదలు సంభవించినప్పుడు జాతీయ, రాష్ట్ర ప్రకృతి విపత్తుల నిర్వహణ సంస్థల సమన్వయంతో వరద ప్రభావిత ప్రాంతాలలో ఆర్మీ సిబ్బంది వినియోగంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రమాద సమయంలో ప్రజలకు చేయవలసిన ప్రమాద హెచ్చరికలు, ప్రజా అవగాహన కొరకు చేపట్టవలసిన చర్యలు తెలుసుకోవాలని, అన్ని శాఖల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. కాప్(%జూూ%) వ్యవస్థ, అత్యవసర నిర్వహణ కేంద్రాలపై అధికారులు అవగాహన కలిగి ఉండాలని, విపత్తుల సమయంలో వినియోగించుకుని చేపట్టవలసిన ప్రజా రక్షణ చర్యలను అమలు చేయాలని తెలిపారు. వర్షాల సమయంలో వరద ప్రభావిత ప్రాంతాలలో ప్రజలకు ముందుగా హెచ్చరికలు జారీచేసి సురక్షిత ప్రాంతాలకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సెంట్రల్ వాటర్ కమిషన్, నేషనల్ డేటా బేస్ ఫర్ ఎమర్జెన్సీ మేనేజ్మెంట్ ద్వారా వివరాలు తీసుకొని రక్షణ చర్యల దిశగా ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్లు వారి పరిధిలోని విపత్తు ప్రభావిత ప్రాంతాలను తక్షణమే గుర్తించాలని, క్రమబద్ధమైన నిర్వహణ ప్రక్రియ కలిగి ఉండాలని తెలిపారు. పునరావాస కేంద్రాలలో కనీసం 10 రోజులు ప్రజలకు అవసరమైన ఏర్పాట్లు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సంబంధిత శాఖలు తమ పరిధిలో చేపట్టవలసిన రక్షణ చర్యలపై పూర్తి అవగాహన కలిగి ఉండి విపత్తు సమయంలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ నెల 22వ తేదీన అన్ని జిల్లాలలో మాక్ డ్రిల్ నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలోని చెన్నూర్ మండల తహసిల్దార్ కార్యాల యం నుండి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రకృతి విపత్తుల సమయంలో ప్రజల రక్షణ దిశగా సంబంధిత శాఖల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. లోతట్టు ప్రాంతాలు, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తూ పునరావస కేంద్రాలకు తరలించి వారికి అవసరమైన ఆహారం, వైద్య సదుపాయాలు కల్పిస్తున్నా మని, కేంద్ర, రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థల సమన్వయంతో ప్రజల రక్షణ దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి ఓవర్ షిప్ వేతనానికి మైనారిటీ వర్గాల దరఖాస్తులు ఆహ్వానం.

**నిజామాబాద్ డిసెంబర్19( సమయం న్యూస్) :** 2025 విద్యా సంవత్సరానికి ఫాల్ సీజన్ -2025 కు గాను తెలంగాణ రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ ద్వారా విదేశాలలో ఉన్నత విద్యనభ్యసించే మైనారిటీ విద్యార్థులకు (ముస్లీం, క్రిస్టియన్, సిక్కులు, జైనులు, బుద్ధిస్టులు మరియు పార్సీలు) ముఖ్యమంత్రి విదేశీ విద్యా పథకం (సీఎం ఓవర్సీస్ స్కాలర్షిప్ పథకం) క్రింద దరఖాస్తులు ఆహ్వానించనైనది. డిగ్రి లో 60% మార్కులు ఉండి పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేయుటకు మరియు పీజీ లో 60% మార్కులు వచ్చి పి.హెచ్.డి (%ూంణ%) చేయాలనుకునే వారు మాత్రమే అర్హులు. ఈ పథకం ద్వారా లబ్ది పొందు విద్యార్థులు ఫాల్ సీజన్ -2025 (1%ర్% జులై 2025 నుండి 31%ర్% డిసెంబర్ 2025) వరకు ఎంపిక చేయబడిన విదేశీ యూనివర్సిటీలలో అడ్మిషన్ పొంది ఉండవలెను. పైన చూపబడిన అర్హతలు ఉన్న విద్యార్థులు ధృవపత్రములతో ఆన్ లైన్ ద్వారా చేయుటకు ప్రారంభపు తేదీ.20.12.2025 మరియు చివరి తేదీ.19.01.2026 లోపు దరఖాస్తు చేసుకొని తేదీ. 20.02.2026 లోపు దరఖాస్తులను అందజేయగలరని ఒక ప్రకటనలో శ్రీమతి కె.కృష్ణవేణి జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి, నిజామాబాద్ గారు తెలిపినారు. ఇతర వివరములకు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కార్యాలయము, నిజామాబాద్ జిల్లా, కొత్త కలెక్ట్ రేట్ 2వ అంతస్తు రూమ్ నెం.221 నందు మరియు ఫోన్ నెం: 9700351786 కు సంప్రదించ వలసినదిగా కోరనైనది మరియు దరఖాస్తులు ఆన్ లైన్ చేయుటకు వెబ్ సైట్ www.telanga naepass.cgg.gov.in సంప్రదించగలరు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకోగలరని తెలిపారు.

# ఎల్లమ్మ దేవాలయం అభివృద్ధికి కృషి చేస్తా

- డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి
- ముద్దాయి పేట లో రేణుక ఎల్లమ్మ తల్లి తిరుణాల్ జాతర సందర్శించిన
- తెలంగాణ శాసనమండలిలో ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి

**యాలాల మండలం, డిసెంబర్,20,(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా తాండూర్ : నియోజకవర్గ యాలాల మండలం ముద్దాయి పేట్ గ్రామంలో భక్తుల కొంగు బంగారంగా కొలువుదీరిన జగన్మాత రేణుక ఎల్లమ్మ తల్లి తిరుణాల్ జాతర సందర్శించిన తెలంగాణ శాసనమండలిలో ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి. ప్రత్యేక పూజలు,మంగళ హారతులతో అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్న మహేందర్ రెడ్డి. అమ్మవారికి బోనాలు సమర్పించిన మహిళలతో కలిసి బోనం ఎత్తిన మహేందర్ రెడ్డి. ఆలయ అభివృద్ధికి గతంలో తాను ఎమ్మెల్యేగా మంత్రిగా కృషి చేశానని, అలాగే ప్రస్తుతం కూడా దేవాలయం అభివృద్ధికి తన వంతుగా నిధులు ఇచ్చి భక్తుల కోసం మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి పరుస్తామని మహేందర్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో టిపిసిసి ప్రచార కమిటీ సమన్వయకర్త కరణం పురుషోత్తమ రావు, సర్పంచ్ రుద్రమణి రాజప్ప, ఉప సర్పంచ్ శివకుమార్, దేవాలయ కమిటీ చైర్మన్ దేవరగారి రాములు, నాయకులు రమేష్ కుమార్ ,గోపాల్, నర్సింలు, ఆరీఫ్, వహీద్, రమేష్ ,ఆసిఫ్ తదితరులు ఆయనతో ఉన్నారు.

# స్థానిక సంస్థలకు 29 అధికారాలను వెంటనే బదిలీ చేయాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు



**ఖమ్మం , డిసెంబర్ 19 : ( సమయం న్యూస్ ) :** ఇటీవల జరిగిన గ్రామ పంచాయితీ ఎన్నికలలో సిపిఐ(ఎం) బలపర్చిన అభ్యర్ధులకు ఓట్లు వేసిన ప్రజలందరికీ సిపిఐ(ఎం) ఖమ్మం జిల్లా కమిటి పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు సిపిఐ (ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వర రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. జిల్లాలో ఎన్నికైన సర్పంచ్‌లందరికీ శుభాకాంక్షలు తెలిపారు. 1992లో పార్లమెంట్‌లో ఆమోదం పొంది, 1993 జూన్ నుండి అమలులోకి 73,74 రాజ్యాంగ సవరణ ద్వారా లభించిన 29 అధికారాలను వెంటనే స్థానిక సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం బదలాయించాలని, బడ్జెట్‌లో 40శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కొత్తగా ఎన్నికైన గ్రామ ప్రజా ప్రతినిధులందరూ రాజ్యాంగం ద్వారా లభించిన అధికారాల కోసం రాజకీయాలతో నిమిత్తం లేకుండా ఐక్యంగా పోరాడాలని పిలుపు నిచ్చారు. జిల్లాలో 72 గ్రామ పంచాయితీ సర్పంచ్ పదవులకు సిపిఎం బలపర్చి అభ్యర్ధులు పోటీ చేయగా 26మంది గెలిచారని, 10గ్రామాలలో ఏకగ్రీవానికి సహకరించి ఉప సంహరించు కున్నారని తెలిపారు. 35గ్రామాలలో ఉప సర్పంచ్‌లు సిపిఐ(ఎం) బలపర్చినవారు ఎన్నికైనారు. సుమారు 120 గ్రామాలలో 400లకుపైగా వార్డు సభ్యులు ఎన్నికైనట్లు తెలిపారు. అధికార పార్టీ ఒత్తిళ్ళు, పెద్ద మొత్తంలో డబ్బులు, మధ్యం, సంక్షేమ పథకాల పేరుతో బెదిరింపులు, ప్రలోభాలను ఎదుర్కొని పోరాడిన కార్యకర్తలందరికీ అభినందనలు తెలిపారు.

# మైనారిటీ విద్యార్థుల కోసం చీఫ్ మినిస్టర్ ఓవర్సీస్ స్కీమ్ స్కాలర్‌షిప్ కింద ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానం.

### డిసెంబర్ 20 నుండి జనవరి 19 వరకు దరఖాస్తు గడువు:. M.A.రషీద్



**నారాయణపేట, డిసెంబర్,19(సమయం న్యూస్) :** జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖఅధికారి ఎం.ఏ.రషీద్ ప్రెస్ నోట్ విడుదల చేస్తూ, తెలంగాణ రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ నిర్వహించిన చీఫ్ మినిస్టర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకం )ఫాల సీజన్ 2025 కింద, విదేశాలలో ఉన్నత విద్య (పోస్ట్ గ్రాడ్యుయేట్/పిహెచ్‌డి) చదువుతున్న మైనారిటీ విద్యార్థుల (ముస్లిం, క్రైస్తవ, సిక్కు, జైన, బౌద్ధ, పార్సీ) నుండి ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. అమెరికా, యుకె, ఆస్ట్రియా, కెనడా, సింగపూర్, జర్మనీ, దక్షిణ కొరియా, జపాన్, ఫ్రాన్స్ మరియు న్యూజిలాండ్ వంటి విదేశీ దేశాల గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయాలలో (1.07.2025 నుండి 31.12.2025 వరకు) పోస్ట్ గ్రాడ్యుయేట్ లేదా పిహెచ్‌డి అధ్యయనాలలో ప్రవేశం పొందిన మరియు ప్రభుత్వ అర్హత నియమాలన్నింటినీ నెరవేర్చిన అర్హతగల అభ్యర్థులు తమ దరఖాస్తులను వెబ్‌సైట్‌లో (www.telanganaepass.cgg.gov.in) సమర్పించవచ్చని ఆయన అన్నారు. అర్హులైన అభ్యర్థులు 19.01.2026 సాయంత్రం 5.00 గంటల వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను సమర్పించవచ్చని శంకరాచారి తెలిపారు. తరువాత, దరఖాస్తు హార్డ్ కాపీ మరియు అవసరమైన పత్రాలు/ధృవపత్రాలను 20-02-2026 సాయంత్రం 5.00 గంటలలోపు జిల్లా అధికారి, మైనారిటీ సంక్షేమ శాఖ, నారాయణపేటకు సమర్పించండి. ఈ పథకం కింద ఎంపికైన విద్యార్థులకు రూ. 20 లక్షలు మరియు రూ. 60,000 వన్-వే విమాన ఛార్జీ (లేదా వాస్తవ ఛార్జీ, ఏది తక్కువైతే అది) ఇవ్వబడుతుందని ఆయన చెప్పారు. పత్రాల పరిశీలన సమయంలో నకిలీ సర్టిఫికెట్లు ఉంటే అభ్యర్థులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ెలిపారు. వయస్సు, విద్యార్హత, వార్షిక ఆదాయం మరియు ఇతర ముఖ్యమైన వివరాలతో సహా పథకం యొ క్క అన్ని వివరాల కోసం, వెబ్‌సైట్‌ను సందర్శించండి. నారాయణపేట లో అర్హులైన మైనారిటీ విద్యార్థులు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మరియు పథకాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అధికారి ఎం ఏ.రషీద్ విజ్ఞప్తి చేశారు. మరిన్ని వివరాలకు మైనారిటీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి, (కలెక్టరేట్ కాంప్లెక్స్) ని సంప్రదించండి.( ఎం.ఏ రషీద్)జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి, నారాయణపేట

# 'మీ డబ్బు మీ హక్కు' కార్యక్రమం పై ఈనెల 20 న శిబిరం.

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

**నిర్మల్ డిసెంబర్19( సమయం న్యూస్). :** ఈనెల 20 వ తేదీన (శనివారం) కలెక్టరేట్లో 'మీ డబ్బు మీ హక్కు' అనే అంశంపై ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలోని ఆర్థిక సేవల విభాగం ఆదేశాల మేరకు బ్యాంకుల్లో సంవత్సరాలుగా క్లెయిమ్ చేసుకోని డబ్బుకు సంబంధించి అవకాశం కల్పించేందుకు ఈ శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. బ్యాంకులలో పొదుపు, షేర్లు, మ్యూచువల్ ఫండ్స్, డివిడెంట్స్, బీమాలు క్లెయిమ్ చేసుకునేందుకు ఈ శిబిరం అవకాశం కల్పిస్తుందని అన్నారు. ద్వారా 10 సంవత్సరాలకు పైబడి బ్యాంకుల్లో క్లెయిమ్ చేసుకుని నిల్వ వివరాలు ఆర్బిఐ ఉద్గం వెబ్ సైట్ లో పొందవచ్చునని పేర్కొన్నారు. నిజమైన హక్కుదారులకు బ్యాంకుల్లోనే డబ్బులు పొందేందుకు ఈ శిబిరం ఆకాశం కల్పిస్తుందని, ఈ అవకాశాన్ని అవసరమైన వారు వినియోగించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి సహకరించిన ప్రజలకు, మీడియాకు కృతజ్ఞతలు

● జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ IPS



**నారాయణపేట, డిసెంబర్,19(సమయం న్యూస్) :** నారాయణపేట జిల్లా పరిధిలో నిర్వహించిన గ్రామపంచాయతీ మూడు విడతల ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా విజయవంతంగా ముగిసిన సందర్భంగా, ఎన్నికల ప్రక్రియకు పూర్తి సహకారం అందించిన జిల్లా ప్రజలకు ఎస్పీ డాక్టర్ వినీత్ ఒక ప్రకటనలో హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల సమయంలో పోలీస్ శాఖకు సహకరించి, ఎన్నికల నిబంధనలను పాటిస్తూ శాంతియుత వాతావరణం నెలకొల్పడంలో కీలక పాత్ర పోషించిన మీడియా ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. బాధ్యతాయుతమైన కథనాలు, సమన్వయంతో కూడిన సహకారం ఎన్నికల విజయవంతమైన నిర్వహణకు ఎంతో దోహదపడ్డాయని పేర్కొన్నారు. అలాగే, ఎన్నికల విధుల్లో నిబద్ధతతో, క్రమశిక్షణతో పని చేసిన పోలీస్ అధికారులు, సిబ్బంది, ఇతర ప్రభుత్వ శాఖల ఉద్యోగుల సేవలను ఈ సందర్భంగా ఎస్పీ డాక్టర్ వినీత్ ప్రశంసించారు. ప్రజల సహకారం, మీడియా మద్దతుతోనే ప్రజాస్వామ్య పండుగ అయిన ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించగలిగామని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సహకారం కొనసాగించాలని ఎస్పీ కోరారు.

## అన్ని పరీక్షలకు విద్యార్థులు హాజరు కావాలి.

● జిల్లా విద్యాధికారి గోవిందరాజులు



**కోస్గి మండలం, డిసెంబర్,19(సమయం న్యూస్) :** పదవ తరగతిలో వంద శాతం ఫలితాల సాధన కోసం జిల్లా యంత్రాంగం తీవ్రంగా కృషి చేస్తున్నదని జిల్లా విద్యాశాఖాధికారి గోవింద రాజులు అన్నారు. శుక్రవారం నారాయణపేట జిల్లా కోస్గి మండలంలోని మీర్జాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పాఠశాల స్థాయిలో నిర్వహించే అన్ని రకాల పరీక్షలకు విధిగా హాజరై ప్రధాన పరీక్షలకు సంసిద్ధులు కావాలని సూచించారు. ఉదయం,సాయంత్రం వేళల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక తరగతులకు తల్లిదండ్రులు తమ పిల్లలు హాజరు అయ్యేలా సహకరించాలని సూచించారు. పరీక్షలకు సంబంధించి జావాబు పత్రాలను ఎప్పటికప్పుడు మూల్యాంకనం చేసి విద్యార్థుల ప్రగతిని అంచనా వేసి తగు చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం పాఠశాల రికార్డులను పరిశీలించిన అనంతరం ప్రాంగణంలో గల ప్రాథమిక పాఠశాల ను సందర్శించి విద్యార్థుల తరగతివారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో మండల విద్యాధికారి శంకర్ నాయక్,ఎంపిడిఓ శ్రీధర్,గ్రామ నూతన సర్పంచ్ అర్చన,పాఠశాల ప్రధానోపాధ్యాయులు జనార్ధన్ రెడ్డి, క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు శేఖరయ్య తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికల్లో కరీంనగర్‌కు ముందువరుస స్థానం

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, ఐఏఎస్ గారికి టీఎన్జీవోల --టీజీవోల కృతజ్ఞతలు



**కరీంనగర్, డిసెంబర్19( సమయం న్యూస్).:** కరీంనగర్ జిల్లాలో ఇటీవల మూడు దశల్లో నిర్వహించిన పంచాయతీ ఎన్నికల ప్రక్రియను ఎవరికీ ఎలాంటి అసౌకర్యం కలగకుండా, ప్రశాంత వాతావరణంలో, అత్యంత సమర్థవంతంగా విజయవంతంగా పూర్తిచేసినందుకు గౌరవ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, ఐఏఎస్ గారికి టీఎన్జీవోల సంఘం మరియు టీజీవోల సంఘంల తరఫున పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలోని ఇతర జిల్లాల కంటే ముందుగానే ఎన్నికల ప్రక్రియను పూర్తిచేసి కరీంనగర్ జిల్లాను ముందువరుసలో నిలిపినందుకు జిల్లా యంత్రాంగం చూపిన సమన్వయం ప్రశంసనీయమని టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు, ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి మరియు టీజీవోల జిల్లా అధ్యక్షులు, జేఏసీ కన్వీనర్ మడిపెల్లి కాళీ చరణ్ గౌడ్ పేర్కొన్నారు. ప్రజలకు గానీ, ఎన్నికల విధుల్లో పాల్గొన్న ఉద్యోగులకు గానీ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా దిగ్విజయంగా ఎన్నికలను నిర్వహించినందుకు జిల్లా కలెక్టర్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మూడు దశల్లో పంచాయతీ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించిన ఎన్నికల అధికారులు, పోలింగ్ సిబ్బంది, భద్రతా సిబ్బందిని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, ఐఏఎస్ గారు అభినందించారు. ఈ కార్యక్రమంలో సంగం లక్ష్మణరావు, అరవింద్ రెడ్డి, గడ్డం సుధాకర్, ముప్పిడి కిరణ్ కుమార్, ఒంటెల రవీందర్ రెడ్డి రాగి శ్రీనివాస్, సర్దార్ అరవింద్ సింగ్, అభినవ రెడ్డి, మహేందర్ రెడ్డితో పాటు నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు, కార్యదర్శులు కోటా రామస్వామి, శంకర్ శ్రీనివాస్ తదితర ఉద్యోగ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## అక్రమంగా నిల్వఉంచిన పిడిఎస్ రైస్ పట్టివేత



**నారాయణపేట, డిసె ం బర్ ,(సమయం న్యూస్) :** నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కోట కొండ గ్రామంలో కావలి వెంకటేష్ అనే వ్యక్తికి చెందిన ఇంట్లో అక్రమంగా పిడిఎస్ రైస్ నిల్వ ఉంచినందున పక్క సమాచారంతో రూరల్ పోలీసులు దాడులు నిర్వహించి 27 బ్యాగులు,10 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ పట్టుకొని డిటి పంచనామా అనంతరం కావలి వెంకటేష్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని రూరల్ ఎస్సై రాముడు తెలిపారు.

# అప్రమత్తతో సైబర్ నేరాలకు ఫుల్ స్టాప్ పెట్టాలి

● జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం, డిసెంబర్19:( సమయం న్యూస్ ) :** సాంకేతికత అభివృద్ధి చెందుతున్న నేటి రోజుల్లో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉంటూ సైబర్ నేరాలకు ఫుల్ స్టాప్ పెట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సైబర్ క్రైమ్ సెల్ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ లో అధికారులు, సిబ్బందికి సైబర్ క్రైమ్ నియంత్రణపై జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రత్యేక అవగాహన కల్పించారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సైబర్ క్రైమ్ జరగకుండా ఉండేందుకు సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పెరుగుతున్న సాంకేతికతతో నేరాల ప్రవృత్తి మారుతున్నదని,ప్రతి ఒక్కరికి సాంకేతికత అందుబాటులోకి రావడం వల్ల కొంత మంది వాటిని దుర్వినియోగం చేస్తున్నారని కలెక్టర్ తెలిపారు. ఫోన్ వాడకంలో మనం అప్రమత్తంగా ఉండాలని, బహుమతులు గెలిచారు, రుణం మంజూరైందని, డిస్కౌంట్ ,వ్యాపారాల రిటర్న్, ప్లాట్ ల విక్రయం మొదలగు వైవిధ్యమైన కారణాలతో పంపే ఎటువంటి లింక్ లను క్లిక్ చేయవద్దని కలెక్టర్ సూచించారు. బ్యాంకు నుంచి ఫోన్ చేస్తున్నామంటూ కాల్ చేసే మోసగాళ్లకు ఎట్టి పరిస్థితుల్లో వ్యక్తిగత వివరాలు, ఓటిపి తెలియజేయరాదని అన్నారు. సైబర్ నేరాలలో అధికంగా బాగా చదువు కున్నవారు చిక్కుకుంటున్నారని, ఆన్ లైన్ గేమింగ్ లో చాలా మంది డబ్బులు పెట్టి మోసపోతున్నారని కలెక్టర్ తెలిపారు. షాపింగ్ చేసే సమయంలో మన ఫోన్ నెంబర్, ఆధార్ నెంబర్, వ్యక్తిగత సమాచారం ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వవద్దని కలెక్టర్ సూచించారు. మనం ఫోన్ బ్యాంకు లాగా మారి పోయిందని, నేటి సమాజంలో అధికంగా బ్యాంకుకు వెళ్లే అవసరం ఉండటం లేదని, ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన వివరాలు ఫోన్ లో ఉన్నప్పుడుమనం అప్రమత్తంగా ఉండాలని, అనవసరంగా ఫోన్ వివరాలు ఇవ్వవద్దని అన్నారు. మనం ఫోన్ లో ముఖ్యమైన పాస్ వర్డ్ లనురెగ్యులర్ గా మారుస్తూ ఉండాలని అన్నారు. ఫోన్ లో సులువైన పాస్ వర్డ్‌ట్టుకోవద్దని అన్నారు. మనం ఇతరులకు ఫోన్ ఇవ్వవద్దని, ఇంట్లో పిల్లలకు ఇచ్చే సమయంలో మన పర్యవేక్షణ ఉండాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులు తమ కుటుంబ సభ్యులకు, స్నేహితులకు, చుట్టుపక్కల ప్రజలకు సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం ఉద్యోగులతో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సైబర్ క్రైమ్ నియంత్రణకు సంబంధించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సమావేశంలో సైబర్ క్రైమ్ అడిషనల్ ఎస్పీ జి. బిక్షం రెడ్డి, డి ఎస్.పి సి. హెచ్. ఆర్.వి. ఫణీందర్, సిఐ కే. నరేష్, డి.ఆర్.ఓ. ఏ. పద్మశ్రీ, జిల్లా అధికారులు, కలెక్టరేట్ లోని వివిధ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎంతో చరిత్ర కలిగిన సికింద్రాబాద్ ప్రాంతాన్ని లష్కర్ కార్పోరేషన్ గా ఏర్పాటు చేయాలని

● మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ డిమాండ్



**హైదరాబాద్ డిసెంబర్ 19( సమయం న్యూస్).:** శుక్రవారం ఇందిరా పార్కు వద్ద గల ధర్నా చౌక్ లో లష్కర్ జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో లష్కర్ కార్పోరేషన్ ను ఏర్పాటు చేయాలని చేపట్టిన దీక్షలో తలసాని శ్రీనివాస్ యాదవ్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. సమితి అధ్యక్షుడు గుర్రం పవన్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ హైదరాబాద్, సికింద్రాబాద్ రెండు మున్సిపాలిటీ లుగా ఉండేవని, కాలక్రమేణా పెరుగుతున్న జనాభా, నగరం విస్తరించడంతో 100 డివిజన్ లతో గ్రేటర్ హైదరాబాద్ గా ఏర్పడిందని తెలిపారు. 2014 లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బి ఆర్ ఎస్ ప్రభుత్వం హయాంలో 150 డివిజన్ లుగా ఏర్పాటు చేసినట్లు వివరించారు. కాగా కాంగ్రెస్ ప్రభుత్వం %బా==% లోపల ఉన్న మున్సిపల్ కార్పోరేషన్ లు, మున్సిపాలిటీ లను విలీనం చేసి 300 డివిజన్ లు చేసిందని చెప్పారు. మూడు కార్పోరేషన్ లను ఏర్పాటు చేయాలనే ఆలోచనలో ఉన్నందున లష్కర్ కార్పోరేషన్ ఏర్పాటు చేయాలన్న ఈ ప్రాంత ప్రజల డిమాండ్ న్యాయమైనదని, ఆ కోరిక ను ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సికింద్రాబాద్ ప్రాంతం కు గతంలో లష్కర్ అనే పేరు ఉండేదని, 200 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వై ఎస్ రాజశేఖర్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఘనంగా సంబురాలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. కార్పోరేషన్ గా ఏర్పడితే ఈ ప్రాంత ప్రజల నుండి పన్నుల రూపంలో వచ్చే నిధుల ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకునేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. కార్పోరేషన్ ఏర్పాటు కోసం చేసే పోరాటానికి తమ సంపూర మద్దతు ఉంటుందని ప్రకటించారు. దీక్ష చేస్తున్న వారిని ఆయన అభినందించారు. కార్పోరేషన్ ఏర్పాటయ్యే వరకు పోరాటాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు. సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రజాప్రతినిధులు అందరిని ఈ పోరాటంలో కలుపుకుపోవాలని అన్నారు. ఇప్పటికే లష్కర్ జిల్లా ఏర్పాటు చేయాలని కోరుతూ సమితి సభ్యులు అనేక కార్యక్రమాలు చేపట్టడంతో పాటు ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులను కలిసి విజ్ఞప్తి చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం లష్కర్ జిల్లా, కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. డివిజన్ ల ఏర్పాటు శాస్త్రీయంగా జరగలేదని, ఆఫీసుల్లో కూర్చొని డివిజన్ లను ఏర్పాటు చేయడం సిగ్గు చేటని విమర్శించారు. మేయర్ కే తెలవకుండా డివిజన్ లను ఏర్పాటు చేయడం బాధాకరం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఠా గోపాల్, బన్సీలాల్ పేట డివిజన్ కార్పొరేటర్ కుర్మ హేమలత, నాయకులు %వీచీ% శ్రీనివాస్, ఎడ్ల హరిబాబు యాదవ్, నరేందర్ నాయి, ముఠా జయసింహ, ఏసూరి మహేష్, సమితి ప్రధాన కార్యదర్శి సాదం బాలరాజ్ యాదవ్, బాబురావు, శైలేందర్, హైదరాబాద్ నగర అంబులెన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సురేష్ తదితరులు ఉన్నారు.

## స్పోర్ట్స్ మీట్ అనేది క్రీడా పోటీతత్వం, వ్యక్తిత్వ నిర్మాణం, జట్టుకృషి మరియు ఆత్మవిశ్వాసంలో శిక్షణ

అని తెలంగాణ ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహిర్ బిన్ హమ్దాన్.



**నిజామాబాద్ డిసెంబర్19( సమయం న్యూస్). :** స్పోర్ట్స్ మీట్ అనేది క్రీడలు, వ్యక్తిత్వ నిర్మాణం, జట్టుకృషి మరియు ఆత్మవిశ్వాసంలో శిక్షణ. తెలంగాణ ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహిర్ బిన్ హమ్దాన్, టిమ్రేజ్ జిల్లా నిజామాబాద్ స్కూల్స్, జోష్ యొక్క మూడవ క్రీడా పోటీని ప్రారంభించారు. తెలంగాణ ప్రభుత్వం నాణ్యమైన విద్య, ఆరోగ్యకరమైన ఆహారం, తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు మరియు కళాశాలలలో ఆధునిక సౌకర్యాలతో పాటు క్రీడా రంగంపై దృష్టి సారించిందని, తద్వారా విద్యార్థులు మానసిక ఒత్తిడి లేకుండా క్రీడా రంగంలో మెరుగ్గా రాణించగలరని ఆయన అన్నారు. ఇప్పుడు, స్పోర్ట్స్ మీట్ కేవలం పోటీ కాదు, ఇది వ్యక్తిత్వ నిర్మాణం, జట్టుకృషి మరియు ఆత్మవిశ్వాసంలో శిక్షణ. టిమ్రేజ్ స్కూల్స్, జోష్ 2025, తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ కళాశాలలు మరియు జూనియర్ కాలేజ్ బాయ్స్ 2 యొక్క మూడవ మూడు రోజుల క్రీడా పోటీ – ప్రారంభోత్సవంప్రారంభోత్సవంలో ఏం జరిగింది – ముందుగా, నిజామాబాద్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యా అధికారి రవి కుమార్ తన ప్రసంగంలో విద్యార్థులను అభినందించారు మరియు క్రీడలు కూడా విద్యలో ఒక భాగమని అన్నారు. ప్రతి విద్యార్థి తన కళను తన సామర్థ్యం మేరకు ప్రదర్శించాలని ఆయన ప్రోత్సహించారు. తరువాత, నిజామాబాద్ జిల్లా ప్రాంతీయ సమన్వయకర్త ముహమ్మద్ అబ్దుల్ బాసిర్ ఏరియల్ సి తన ప్రసంగంలో మాట్లాడుతూ, ఈ రోజు మీ కృషి, క్రమశిక్షణ మరియు ధైర్యానికి ఒక వేడుక అని అన్నారు. క్రీడలలో శాంతి మరియు వినయం ఉన్నాయి మరియు ఓటమిలో ధైర్యం ఎవరు ఉంచుకుంటారు? రంగంలోకి దిగడం మొదటి విజయం. పోటీలో పాల్గొనడం విజయం యొక్క మొదటి గమ్యం. తరువాత, ప్రిన్సిపాల్ బాయ్స్ 2 నిజామాబాద్ ఎ సూర్యకాంత్ రెడ్డి తన అధ్యక్ష ప్రసంగంలో పాఠశాల మరియు కళాశాల పనితీరుపై వివరణాత్మక నివేదికను సమర్పించారు. విద్యార్థులు ప్రారంభ కార్యక్రమాన్ని ప్రదర్శించారు. నిజామాబాద్ జిల్లాలోని అన్ని పాఠశాలల నుండి విద్యార్థి అథ్లెట్లు మార్చ్ ఫాస్ట్ ప్రదర్శించారు. ఈ సందర్భంగా బోధన మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు మరియు దీనికి అదనంగా, జిల్లా లైబ్రరీ హీర్మేన్ అనంత్ రెడ్డి రాజా రెడ్డి, రాజకీయ మరియు సామాజిక నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు మరియు బాలుర సిబ్బంది కూడా పాల్గొన్నారు. ఈ సమావేశాన్ని మాజీ నిర్మల్ ఆదిలాబాద్ ఆర్ఎల్‌సి డాక్టర్ సయ్యద్ హమీద్ నిర్వహించారు మరియు శోభన్ బాబు మరియు నిషాత్ ఫాతిమా మరియు గంగాధర్ గౌడ్ ధన్యవాదాలను తెలిపారు. తరువాత, ప్రత్యేక అతిథి తాహిర్ బిన్ హమ్దాన్ వాలీబాల్ ఆటను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ మరియు కమరాడికి చెందిన 56 విద్యార్థులు మరియు క్రీడాకారుల జట్లు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ బరున్ ఖాన్ క్వాయిడ్ కాంగ్రెస్ ఇజాజ్ హుస్సేన్ కూడా పాల్గొన్నారు.

# ఆహా ఏమి రుచి... తినరా...! మైమరచి..

- విద్యార్థుల వంటకాలను ఆస్వాదించిన జిల్లా విద్యాధికారి..
- మీర్జాపూర్ లో ఆకట్టుకున్న ఆహారోత్సవం.

**కోస్గి మండలం, డిసెంబర్,19(సమయం న్యూస్) :** తెలంగాణ సంప్రదాయక వంటకాలను ప్రదర్శించడంతోపాటు అందరికీ రుచి చూపి చిన్నారులు అభినందనలు అందుకున్నారు. నారాయణపేట జిల్లా కోస్గి మండలం మీర్జాపూర్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఆహారోత్సవం (ఫుడ్ ఫెస్టివల్) నిర్వహించారు. తెలంగాణ వంటకాలతో పాటు రకరకాల పానీయాలు,ఆరోగ్యాన్ని అందించే పదార్థాలతో కొనసాగిన ఈ ప్రదర్శన అందర్నీ ఆకట్టుకుంది. పాఠశాలకు చెందిన విద్యార్థులు తాము స్వయంగా తయారుచేసిన వంటకాలలో ఉపయోగించిన పదార్థాలు, వాటి పోషక విలువలను గూర్చి వివరించారు. భక్షాలు పెరుగన్నం, సద్దన్నం, పులిహోర పచ్చిపులుసు, సిర్కుర్మా, పాయసాలు, వంటి పదార్థాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిరుధాన్యాలతో తయారు చేసిన వంటకం ప్రథమ బహుమతి దక్కించుకుంది. అనంతరం జిల్లా విద్యాధికారి గోవిందరాజులు విద్యార్థుల కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల



విద్యాధికారి శంకర్ నాయక్, ఎంపీడీవో శ్రీధర్, మద్దూర్, గుండుమాల్ ఎంపీడీఓలు వేణుగోపాల్,రామన్న, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జనార్దనరెడ్డి, క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు శేఖరయ్య, గ్రామ నూతన సర్పంచ్ అర్చన, కార్యదర్శి బసప్ప, భారతీయ ఎయిర్టెల్ ప్రతినిధి నిరంజన్, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# తొలిసారిగా కారుణ్య నియామకాల (సి.జి ) అదాలత్

## నిర్వహించిన దక్షిణ మధ్య రైల్వేలోని సికింద్రాబాద్ డివిజన్

**సికింద్రాబాద్ డిసెంబర్19( సమయం న్యూస్).:** దక్షిణ మధ్య రైల్వేలోని సికింద్రాబాద్ డివిజన్ ఆధ్వర్యంలో 2025 డిసెంబర్ 18వ తేదీన సికింద్రాబాద్ డివిజనల్ ప్రధాన కార్యాలయంలోని సంచాలన్ భవన్‌లోని హవా మహల్‌లో కారుణ్య నియామకాల అదాలత్‌ను నిర్వహించింది. మ-రణించిన ఉద్యోగుల యొక్క అర్హత కలిగిన కుటుంబ సభ్యులకు ఉపాధి కల్పించడానికి వేగవంతమైన, నిష్పక్షపాతమైన, పారదర్శకమైన మరియు కాలపరిమితితో కూడిన కారుణ్య నియామకాలను నిర్ధారించే లక్ష్యంతో ఈ అదాలత్ ఒక ప్రత్యేకమైన కార్యక్రమంగా చేపట్టబడింది. సికింద్రాబాద్ డివిజన్, డివిజనల్ రైల్వే మేనేజర్ డాక్టర్ ఆర్. గోపాలకృషన్ గారి సమర్థవంతమైన మార్గదర్శకత్వం మరియు నాయకత్వంలో ఈ అదాలత్ నిర్వహించబడింది.ఇది మృతుల కుటుంబాల ఆందోళనలను పరిష్కరించడంలో చురుకైన మరియు మానవతా దృక్పథాన్ని ప్రతిబించెందుకు తీసుకున్నచొరవలో మొట్ట మొదటిది. ఈ అదాలత్‌లో మొత్తం 49 మంది కారుణ్య నియామకాలను ఆశిస్తున్న అభ్యర్థులు తమ కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. కార్యక్రమం జరుగుతున్న సమయంలో, డివిజనల్ రైల్వే మేనేజర్ మరియు అదనపు డివిజనల్ రైల్వే మేనేజర్/ఆపరేషన్స్ స్వయంగా బాధిత కుటుంబాలతో మాట్లాడి, వారికి తక్షణ ఉపశమనం మరియు భరోసాను అందించారు. కీలక అర్హులైన అభ్యర్థులందరినీ ఒకే వేదికపైకి తీసుకువస్తూ , తద్వారా ప్రస్తుత నియమ నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ సత్వర నిరయం తీసుకోవడానికి ఈ కారుణ్య నియామకాల అదాలత్ వీలు కల్పించింది. సెటిల్‌మెంట్, నూతన పెన్షన్ పథకం మరియు కాంప్లిమెంటరీ పాస్‌లకు సంబంధించిన పెండింగ్‌లో ఉన్న మొత్తం సమస్యలను పరిష్కరించడానికి ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయబడ్డాయి. అదనంగా, రైల్వే జీతం ప్యాకేజీ, ప్రమాద మరియు సాధారణ మరణ బీమా పథకాల గురించి అవగాహన కల్పించడానికి బ్యాంకు అధికారులను కూడా ఆహ్వానించారు. ఈ చొరవ ఇతర డివిజన్లు %డ% జోనల్ రైల్వేలలో, ఫిర్యాదుల పరిష్కారం మరియు సంక్షేమ-ఆధారిత పాలనకు ఒక మార్గదర్శక నమూనాగా నిలుస్తూ వాటిని పాటించడానికి ఒక ప్రమాణాన్ని నిర్దేశిస్తుంది. కారుణ్య నియామకాల అదాలత్‌ను సమర్థవంతంగా మరియు సజావుగా నిర్వహించడంలో డివిజనల్ అధికారులు, సంక్షేమ ఇన్‌స్పెక్టర్లు మరియు పర్సనల్ బ్రాంచ్ సిబ్బంది బృందం అంకితభావంతో మరియు సమన్వయంతో చేసిన కృషి కీలక పాత్ర పోషించాయి.

ఈ చొరవ విధానపరమైన జాప్యాలను తగ్గించింది, పరిపాలన మరియు ఉద్యోగుల కుటుంబాల మధ్య నమ్మకాన్ని బలోపేతం చేసింది, భారతీయ రైల్వేల వ్యాప్తంగా ఫిర్యాదుల పరిష్కారం మరియు సంక్షేమం ఆధారిత పాలనకు ఒక నూతన ప్రమాణాన్ని నెలకొల్పి ంది. డాక్టర్ ఆర్. గోపాలకృషన్ అదాలత్ నిర్వహణకు మార్గదర్శకత్వం మరియు మద్దతు అందించిన ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ , మృతుల రైల్వే కుటుంబ సభ్యులు మరియు పరిపాలన మధ్య అంతరాన్ని తగ్గించడానికి ఈ వినూత్నమైన చొరవను చేపట్టినందుకుగాను సికింద్రాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ మరియు వారి బృందాన్ని అభినందించారు. సమస్యలను పరిష్కరించడానికి మరియు అర్హత కలిగిన కుటుంబ సభ్యులకు ఉపాధి కల్పించడానికి తీసుకున్న చురుకైన చర్యలను జనరల్ మేనేజర్ ప్రశంసించారు.

# నర్వ యాస్పిరేషన్ బ్లాక్ ప్రగతి పై సమీక్షించిన జిల్లా ఇన్ ఛార్జీ కలెక్టర్

- ఈ నెల 23 న సెంట్రల్ ప్రభారీ అధికారి నర్వ సందర్శన.
- అన్ని ఏర్పాట్లు చేయాలని ఇన్ ఛార్జీ కలెక్టర్ ఆదేశం.




**నారాయణపేట, డిసెంబర్,19(సమయం న్యూస్) :** నారాయణపేట జిల్లాలోని నర్వ యాస్పరేషన్ బ్లాక్ ప్రాజెక్ట్ ప్రగతి పై శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో జిల్లా ఇన్ ఛార్జీ కలెక్టర్ సంచిత్ గంగ్వర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

నర్వ బ్లాక్‌లో ఆరోగ్యం, పోషకాహారం, విద్య, వ్యవసాయం, ప్రాథమిక మౌలిక సదుపాయాలు మరియు సామాజిక అభివృద్ధి రంగాలలో కీలకమైన ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రామ్ సూచికల ప్రకారం వంద శాతం సంతృప్తిని సాధించడం లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. ఈ నెల 22, 23 న సెంట్రల్ ప్రభారీ అధికారి స్వప్నాదేవి రెడ్డి నర్వ యాస్పిరేషన్ బ్లాక్ ను సందర్శిస్తారని తెలిపారు. 22 న నారాయణపేట కు చేరుకుని సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి, 23 న నర్వ యాస్పరేషన్ బ్లాక్ పరిధిలోని గ్రామాలను సందర్శిస్తారన్నారు. అయితే 2023 మార్చి నుంచి 2025 సెప్టెంబర్ వరకు నర్వ మండలంలో నీతి అయోగ్ సూచించిన ఆయా సూచికల ప్రకారం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతికి సంబంధించిన పూర్తి స్థాయి నివేదికలను ఆయా శాఖల అధికారులు సిద్ధంగా ఉంచుకోవాలని, సెంట్రల్ ప్రభారీ అధికారి ఏ పారామీటర్ గురించి అడిగినా.. సరైన సమాధానం, సమాచారం ఇవ్వాలని ఆయన అధికారులను ఆదేశించారు. సందర్శన సందర్భంగా పాఠశాలలు, ప్రాథమిక, ఆరోగ్య కేంద్రాలు, అంగన్ వాడీ కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. యాస్పరేషన్ బ్లాక్ కింద నర్వ ఎంపికైన సంవత్సరం నుంచి ఇప్పటి వరకు మంజూరైన నిధులు, చేసిన అభివృద్ధి పనుల వివరాలు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ఆయా విభాగాల వారీగా నివేదికలు తయారు చేసి శనివారం కార్యాలయంలో సమర్పించాలని, ఈ నెల 22 న సెంట్రల్ ప్రభారీ అధికారితో జరిగే సమీక్షకు,23 న జరిగే సందర్శనకు సంబంధిత అధికారులు సంసిద్ధంగా ఉండాలని ఇన్ ఛార్జీ కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్షలో డీఆర్డిఓ మొగులప్ప, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, పశుసంవర్ధక శాఖ అధికారి ఈశ్వర్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్, జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు, నోడల్ అధికారి హిర్యా నాయక్, నర్వ తహసిల్దార్ మల్లారెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్,నర్వ యాస్పరేషన్ బ్లాక్ సమన్వయ కర్త బాలాజీ, డిపిఓ బిక్షపతి, సిడిపివోలు, ఏవో, వైద్య శాఖ అధికారి, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులకు 100 క్యాప్ లు పంపిణీ చేసిన తాండూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు శరణు బసప్ప

- భవిష్యత్తులో కూడా పేద ప్రజల కోసం
- విస్తృతంగా కార్యక్రమాలు చేపడతాం

**తాండూరు మున్సిపల్,19 డిసెంబర్,(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా తాండూరు మున్సిపల్ పరిధిలో చలి తీవ్రత దృష్టిలో ఉంచుకొని పారిశుద్ధ్య కార్మికులకు వ్యక్తిగత రక్షణ కోసం వంద (100)క్యాప్ లను తాండూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు శరణు బసప్ప శుక్రవారం ఉదయం ఐదు గంటలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాండూర్ పారిశుద్ధ్య సిబ్బంది నిత్యం ప్రజల ఆరోగ్య భద్రత కోసం అహర్నిశలు పనిచేస్తున్నారని తెలిపారు. వారి ఆరోగ్య రక్షణ మనందరి బాధ్యత అని స్పష్టం చేశారు. రక్షణ పరికరాలు అందించడం ద్వారా వారి భద్రతను మరింత పెంచేందుకు ఎంత గానో ఉపయోగపడుతుందని అన్నారు. ఇందులో భాగంగా పారిశుద్ధ్య




కార్మికులకు వంద క్యాప్ లను పంపిణి చేయడం జరిగిందని వివరించారు. అదేవిదంగా భవిష్యత్తులో కూడా పేద ప్రజల కోసం విస్తృతంగా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాండూరు మున్సిపల్ మాజీ చైర్పర్సన్ కోట్రిక విజయలక్ష్మి,మున్సి పల్ కమిషనర్ యాదగిరి, లయన్స్ క్లబ్ కార్యదర్శి మంకాల నటరాజ్, సభ్యులు సంగప్ప, శనిటరీ ఇన్స్పెక్టర్లు వెంకటయ్య, ఉమేష్, జవాన్లు, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# విపత్తు సమయంలో మాక్ ఎక్సర్‌సైజ్ నిర్వహణకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలి




**నారాయణపేట, డిసెంబర్,19(సమయం న్యూస్) :** జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో వరదలు, పరిశ్రమల ప్రమాదాల నివారణపై ఈనెల 22న నిర్వహించు మాక్ ఎక్సర్సైజ్ గురించి శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృషారావు, ఎన్ డిఎంఏ (నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ) డైరెక్టర్ సుధీర్ బాల్, తెలంగాణ ఫైర్ సర్వీస్ డైరెక్టర్ నారాయణరావు, సంబంధిత శాఖల అధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో వీడియో కానారేన్స్ ద్వారా సమీక్షించారు. నారాయణ పేట జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ నుంచి ఈ వీడియో కానారేన్స్ లో జిల్లా ఇన్ ఛార్జీ () కలెక్టర్ సంచిత్ గంగ్వర్ పాల్గొన్నారు. ఈ సందరరేగా రామకృషారావు మాట్లాడుతూ వరదలు, పరిశ్రమల, రహదారుల ప్రమాదాలే కాక వివిధ రకాలుగా జరిగే విపత్తుల సమయంలో తీసుకోవాల్సిన చర్యలు, ముందు జాగ్రత్తలపై సంబంధిత శాఖల యంత్రాంగానికి పూర్తి అవగాహన ఉండాలన్నారు. వరదల సమయంలో ప్రజలను అప్రమత్తం చేయడం, వరద నీటిలో చిక్కుకున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించి రిలీఫ్ క్యాంపులలో అవసరమైన మౌలిక వసతులను కల్పించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాల్సి ఉంటుందన్నారు. వివిధ ప్రమాదాల్లో గాయపడ్డ క్షతగాత్రులకు అత్యవసర వైద్య సేవలు అందించేందుకు వైద్య బృందాలు అప్రమత్తంగా ఉండాలన్నారు. విపత్తు సమయంలో నీటిపారుదల, విద్యుత్, రహదారుల, పోలీస్, వైద్య, పౌరసరఫరాల, తదితర శాఖల అధికారులు సమన్వయంతో పని చేసేందుకు ఏటా మాక్ ఎక్సర్సైజ్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం అధికారులతో జిల్లా ఇన్ ఛార్జీ కలెక్టర్ సంచిత్ గంగ్వర్ మాట్లాడుతూ.... జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ సూచనలు, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని వరదలు, పరిశ్రమ భారీ ప్రమాదాల సమయంలో అధికార యంత్రాంగం స్పందించాల్సిన తీరుపై మాక్ ఎక్సర్సైజ్ నిర్వహించేలా కార్యాచరణ తయారు చేయాలని లైన్ డిపార్ట్మెంట్ అధికారులకు సూచించారు. ముఖ్యంగా కృషా నదీ పరివాహక ప్రాంతాల పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, ఎస్ డీ సీ రాజేందర్ గౌడ్, డీ అర్ డీ ఓ మొగులప్ప, ఆర్టీవో మేఘా గాంధీ, జిల్లా అగ్నిమాపక అధికారి సురేష్ రెడ్డి, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్, వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, పశు సంవర్ధక శాఖ అధికారి ఈశ్వర్ రెడ్డి, పీ ఆర్ ఈ ఈ హిర్యా నాయక్, సివిల్ సప్లై డీ ఎం సైదులు, విద్యుత్ శాఖ ఎస్. ఈ. వెంకట రమణ, పరిశ్రమలు శాఖ అధికారి నర్సింగ్ రావు, ఆర్ అండ్ బీ ఈ ఈ వెంకట రమణ, మిషన్ భగీరథ ఈ ఈ రంగారావు, తహసిల్దార్ అమరేంద్ర కృష, మున్సిపల్ కమిషనర్ నర్సయ్య, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బీహార్ సీఎం నితీష్ క్షమాపణ రాజీనామా చేయాలి

- హాఫిజ్ మొహమ్మద్ జవ్వాద్ అహ్మద్



**ఖమ్మం , డిసెంబర్ 19 :( సమయం న్యూస్ ) :** బీహార్ ముఖ్యమంత్రి నితీష్ ఇటీవల బీహార్ లోజరిగిన ఒక కార్యక్రమంలోముస్లిం మహిళ వైద్యురాలి హిజాబ్ లాగడ మ నే చర్య హీనం , అనైతికం , రాజ్యాంగ విరుద్ధం , మత మనోభావాలతో పాటు మగువల అభిజాత్యానికి మనప్రజాస్వామ్యస్ఫూర్తికి గొడ్డలి వేటు వంటిదని ,ముఖ్యమంత్రి నితీష్ ఆ వైద్యురాలికి క్షమాపణ చెప్పడంతో పాటు వెంటనే రాజీనామా చేయాలని అవామే హింద్ అండ్ చారిటబుల్ ఫౌండేషన్ చైర్మన్ హాఫిజ్ మొహమ్మద్ జవ్వాద్ అహ్మద్ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. భారతదేశం ప్రజాస్వామిక దేశమని ఇక్కడ రాజ్యాంగం అన్నీ మతాల వారికి , వారి , వారి మత ఆచారాలతో పాటు వేషధారణ పట్ల స్వేఛ్ఛ కల్పించిందని తెలిపారు. ఈ విషయం ముఖ్యమంత్రి నితీష్ కుమార్ కు తెలియదా అంటూ ప్రశ్నించారు. వయసు పెరగటం వల్ల ఆయనకు మతి బ్రహ్మణ కలిగినట్లుంది లేదా భారతీయ జనతా పార్టీతో అంట కాగడంతో హిందూ ముస్లిం అనే వివక్షత జాఢ్యం ఇంజెక్ట్అయినట్లు అనిపిస్తోందని ఆరోపించారు. గత 11 సంవత్సరాల నుండి బీజేపీ తాను పాలిస్తున్న రాష్ట్రాలలో హిందూ ముస్లిం అనే వివక్షతను ఏ విధంగా పోషించిందో ఒక ప్రత్యేక వర్గంపై అనేక రకాల పీడన ఏ విధంగా చేస్తుందో ... అలాంటి వాటికి సీఎం నితీష్ కుమార్ ప్రభావితం అయినా ,లేకున్నా , వయసు పెరిగినప్పటికీ సామర్థ్యం ఉన్నప్పటికీ ... హిజాబ్ లాగటం అనే చర్య మాత్రం క్షమించరానిదని వెంటనే బహిరంగంగా బీహార్ సీఎం నితీష్క్షమాపణలు చెప్పటంతో పాటురాజీనామా చేయాలని అవామే హింద్ వెలేఫేర్ అండ్ చారిటబుల్ ఫౌండేషన్ చైర్మన్ హాఫిజ్ మొహమ్మద్ జవ్వాద్ అహ్మద్ డిమాండ్ చేశారు. త్వరలో ఈ విషయంపై అన్ని వర్గాలతో చర్చించి , ఖమ్మం నగరంలో మహిళల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన తలపెట్టనున్నట్లు ప్రకటించారు.

# సర్పంచుల ఫోరం గజ్వేల్ మండల అధ్యక్షుడిగా అశోక్ రెడ్డి



**సమయం న్యూస్ గజ్వేల్ డిసెంబర్ 19 :**గజ్వేల్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా పీడిచేడ్ గ్రామ సర్పంచ్ న్యాయవాది అశోక్ రెడ్డి నీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు మాజీ ఎమ్మెల్యే తుముకుంట నర్సారెడ్డి సహకారంతో గజ్వేల్ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల అభివృద్ధికి తోడ్పాటు చేస్తానని తెలిపారు మండల ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తానని తెలిపారు గజ్వేల్ మండల సర్పంచులు వార్డ్ మేంబర్లు నాయకులు పాల్గొన్నారు

## ముస్లిం డాక్టర్ హిజాబ్ లాగేసిన బీహార్ సీఎం నితీష్ కుమార్ ప్రవర్తనకు నిరసనగా ముస్లింల ర్యాలీ




**కొడంగల్ మున్సిపల్, డిసెంబర్,19(సమయం న్యూస్) :** ముస్లిం డాక్టర్ హిజాబ్ లాగేసిన బీహార్ సీఎం నితీష్ కుమార్ ప్రవర్తనకు నిరసనగా శుక్రవారం వికారాబాద్ జిల్లా కొడంగల్ లో ముస్లింలు ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. కొడంగల్ పట్టణంలోని మక్కా మస్జీద్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అక్కడి నుంచి పోలీస్ స్టేషన్ కు చేరుకొని ఎస్సై సత్యనారాయణ కు ఫిర్యాదు చేసి సీఎం నితీష్ కుమార్ పై కేసు నమోదు చేయాలని ముస్లిం నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు ఎస్బి గుల్షన్. హఫీస్ కరీం అష్రఫీ. ఎస్ ఎం గౌసన్. హఫీస్ షేక్ ఆదిల్. అఫ్రోజ్ ఖాన్. ఖాసీమ్ అలీ. అబ్దుల్ ఖాదర్, చోటు భాయ్,. జియావుద్దీన్, షాకీర్ ఖాద్రి. రోమన్,అర్షద్ ఖాద్రి, సర్తజ్, హాజర్, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన పరిగి ఎమ్మెల్యే డాక్టర్. టి. రామ్మోహన్ రెడ్డి



**పరిగి మున్సిపల్(మం)డిసెంబర్ 19,(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా పరిగి ఎమ్మెల్యే డాక్టర్. టి. రామ్మోహన్ రెడ్డి హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సాధించిన ఘన విజయం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఎమ్మెల్యే డాక్టర్. టి. రామ్మోహన్ రెడ్డి అభినందనలు తెలిపారు. స్థానిక ఎన్నికల్లో పరిగి నియోజకవర్గంలో మొత్తం 206 సర్పంచ్ స్థానాలకు గాను కాంగ్రెస్ పార్టీ 137 స్థానాల్లో విజయం సాధించిందని ఎమ్మెల్యే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అలాగే ఉమ్మడి మహబూబ్‌నగర్, నల్గొండ, వికారాబాద్ జిల్లాల పరిధిలో నియోజకవర్గాల వారిగా అత్యధిక కాంగ్రెస్ పార్టీ సర్పంచులు పరిగి నియోజకవర్గంలోనే గెలుపొందినట్లు వివరించారు. ఈ ఎన్నికల ఫలితాల పట్ల ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. అనంతరం పరిగి నియోజకవర్గంలోని పలు సమస్యలు, ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులు, రాబోయే రోజుల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఇరువురు విస్తృతంగా చర్చించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం, గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి తెలిపారు.

## వరదలు, పరిశ్రమల ప్రమాదాలపై రాష్ట్రస్థాయి మాక్ ఎక్సర్‌సైజ్ నిర్వహణ .

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణ రావు.



**హైదరాబాద్ డిసెంబర్19( సమయం న్యూస్).:** తెలంగాణ రాష్ట్రంలో వరదలు, పరిశ్రమల ప్రమాదాల నిర్వహణపై అవగాహన మరియు సిద్ధత పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం, జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ సహకారంతో రాష్ట్రస్థాయి మాక్ ఎక్సర్‌సైజ్‌లను నిర్వహిస్తోంది. ఈ నేపథ్యం లో 2025 డిసెంబర్ 19న సన్నాహక చర్యలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న అధికారులను ఉద్దేశించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ రామ్ కృష్ణ రావు మాట్లాడుతూ, ఇటీవలి కాలంలో రాష్ట్రంలో అకస్మాత్తుగా సంభవిస్తున్న వరదలు, పరిశ్రమల ప్రమాదాల దృష్ట్యా ఇటువంటి మాక్ ఎక్సర్‌సైజ్‌లు అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఈ వ్యాయామంలో అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేసి, భవిష్యత్ సవాళ్లను ఎదుర్కొనేందుకు నైపుణ్యాలు, వనరులు, ప్రతిస్పందన వ్యవస్థలను మరింత బలోపేతం చేయాలని ఆయన సూచించారు. మాక్ ఎక్సర్‌సైజ్ నిర్వహణలో అందిస్తున్న మార్గదర్శకత్వం, సహకారాన్ని ఆయన ప్రశంసించారు. ఈ మాక్ ఎక్సర్‌సైజ్‌ను 2025 డిసెంబర్ 22న వరదలు మరియు పరిశ్రమల ప్రమాదాలు అనే రెండు పరిస్థితులపై వాస్తవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ వ్యాయామం ద్వారా రాష్ట్రం, జిల్లాలు, విభాగాల స్థాయిలో సిద్ధతను పరీక్షించడం, ఘటనల ప్రతిస్పందన వ్యవస్థలను బలోపేతం చేయడం, విభాగాల మధ్య సమన్వయం, , జిల్లా కలెక్టర్లు తదితర ఏజెన్సీల పాత్రలను సమర్థవంతంగా అమలు చేయడం లక్ష్యంగా ఉందని అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో డీజీ (ఫైర్ % డిజాస్టర్ రెస్పాన్స్) విక్రమ్ సింగ్ మాన్, సభ్యులు, సివిల్ డిఫెన్స్, రెవెన్యూ విభాగం అధికారులు, జిల్లా కలెక్టర్లు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాపోలు, రావులపల్లిలో బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థుల ఘన విజయం

- గెలుపొందిన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులకు సన్మానం
- సన్మానించిన పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి





**పరిగి మండలం, డిసెంబర్,19(సమయం న్యూస్) :** పరిగి మండలంలోని రాపోలు, రావులపల్లి గ్రామాల్లో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు ఎర్రవాండ్ల హేమలత, గంధం కృష్ణ కుమార్ ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా గెలుపొందిన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులను పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఘనంగా సన్మానించారు. రాపోలు గ్రామ ఉపసర్పంచ్ చాకలి విజయలక్ష్మి, రావులపల్లి గ్రామ ఉపసర్పంచ్ బాలరాజు, అలాగే వార్డు మెంబర్లను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కొప్పుల మహేష్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్దే లక్ష్యంగా ప్రజాప్రతినిధులు ఐక్యతతో పని చేయాలని సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామీణాభివృద్ధికి తీసుకుంటున్న కార్యక్రమాలను ప్రజలకు సమర్థంగా అందించాలని కోరారు. గ్రామాల అభివృద్ధికి కొత్తగా ఎన్నికైన సర్పంచులు కట్టుబడి పనిచేస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ కుమార్, సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, సయ్యద్ పల్లి మాజీ సర్పంచ్ వెంకటయ్య, రవీందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి రవి, జాక్ రవికుమార్, ఎర్రవాండ్ల కృష్ణతో పాటు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజాభిప్రాయ సేకరణ లో ప్రజలు లేవనెత్తిన సమస్యలు పరిష్కరించబడతాయి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- రామగుండం బొగ్గు గని ప్రాజెక్టుపై ప్రజాభిప్రాయ సేకరణ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్




**పెద్దపల్లి, డిసెంబర్ 19సమయం న్యూస్). :** ప్రజాభిప్రాయ సేకరణ లో ప్రజలు లేవనెత్తిన సమస్యలు పరిష్కరించబడతాయని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం రామగుండం బొగ్గు గని ప్రాజెక్టు పై నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రామగిరి మండలంలోని పన్నూరు, నాగేపల్లి, లద్నాపూర్, రత్నాపూర్ , బుధవారం పేట రామాయపల్లి, కమాన్పూర్ మండలంలోని జూలపల్లి ములకలపల్లి వకీల్ పల్లి గ్రామాల సమీపంలో 4326 హెక్టార్ల విస్తీర్ణంలో 21 మిలియన్ టన్నుల ఓపెన్ కాస్ట్ బొగ్గు మైనింగ్ కొరకు రూపొందించిన డిపిఆర్ పై ప్రజాభిప్రాయ సేకరణ స్వీకరిస్తున్నామని అన్నారు. రాబోయే 40 సంవత్సరాల పాటు బోగ్గు ఉత్పత్తికి ఇబ్బందులు కలగకుండా, రామగుండంలో నూతనంగా ఏర్పాటు అయ్యే తెలంగాణ సూపర్ థర్మల్ విద్యుత్ కేంద్రాలకు అవసరమైన బోగ్గు సరఫరా చేసేందుకు ఉపయోగపడేలా ఈ ఓపెన్ కాస్ట్ మైనింగ్ పనిచేస్తుందని అన్నారు. ఓపెన్ కాస్ట్ మైనింగ్ పై ప్రజలు, వివిధ ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు అందించిన అభ్యంతరాలు సూచనలు సలహాలను నమోదు చేసి పర్యావరణ మంత్రిత్వ శాఖ న్యూ డిల్లీ కి నివేదిక అందించడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఆర్.డి.ఓ. సురేష్ ,ఈఈ పొల్యూషన్ బోర్డు బిక్షపతి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## తాళం వేసి వున్న ఇండ్లల్లో చోరీలకు పాల్పడుతున్న నిందితుడి అరెస్టు

- కెయూసి పోలీస్ పోలీస్ స్టేషన్ పరిధిలో తాళం వేసి వున్న ఇండ్లల్లో
- చోరీకి పాల్పడుతున్న నిందితుడిని కెయూసి, సిసిఎస్ పోలీసులు సంయుక్తంగా కలిసి అరెస్టు చేసారు.



**హన్మకొండ డిసెంబర్19( సమయం న్యూస్) :** అరెస్టు చేసిన నిందితుడి నుండి పోలీసులు సూమారు ఐదు లక్షల విలువ గల 40 గ్రాముల బంగారు అభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్టుకు సంబంధించి సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత వివరాలను వెల్లడిస్తూ ఆసిఫాబాద్ జిల్లా తాండుర్ మండలం, రేచిని గ్రామం, ప్రస్తుతం హనుమకొండ పరిధిలో నివాసం వుంటున్న సబ్బాని రంజిత్ (24), తాండూర్ ప్రాంతంలో భవన నిర్మాణ కార్మికుడి పనిచేస్తూ వచ్చిన డబ్బుతో మద్యం సేవిస్తూ జల్సాలకు చేయడంతో తనకు వచ్చే అదాయం తన జల్సాలకు సరిపోకపోవడంతో నిందితుడు సులభంగా డబ్బు సంపాదించాలనుకున్నాడు. ఇందు కోసం నిందితుడు 2020 సంవత్సరంలో మంచిర్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో చోరీకి పాల్పడటంతో నిందితుడుని పోలీసులు అరెస్టు చేసిన జ్కెలుకు తరలించారు. జ్కెలు నుండి విడుదల్కెన నిందితుడు తమ కుటుంబంతో కల్సి గత మూడు సంవత్సరాలు కెయూసి పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంకటేశ్వర కాలనీ నివాసం వుంటున్నాడు. ఈ నెల 12వ తారీఖున నిందితుడు నివాసం వుంటున్న పరిసరాల్లో నివాసం వుంటున్న దంపతులు ఇంటికి తాళం వేసి సినిమాకి పోయినట్లుగా గుర్తించిన నిందితుడు. ఎవరికి అనుమానం రాకుండా నిందితుడు ఆ ఇంటి తాళం పగులగొట్టి బీరువాలోని 40గ్రాముల బంగారు అభరణాలతో పాటు 40వేల రూపాయల నగదు, ఒక సెలఫోన్ చోరీ చేసి అక్కడి నుండి తప్పించుకొని పారిపోయాడు. తమ ఇంటిలో దొంగలు పడినట్లుగా గుర్తించిన బాధితులు తమ ఫిర్యాదులు మాత్రం ఇంటిలో 250 గ్రాముల బంగారు అభరణాలు చోరీ జరిగినట్లుగా ఫిర్యాదు ఇవ్వడంతో వేగంగా పోలీసులు క్రైమ్స్ అదనపు డిసపి బాలస్వామి అదేశాల మేరకు దర్యాప్తు చేపట్టారు. పోలీసులకు అందుబాటులో వున్న టెక్నాలజీని వినియోగించుకోని నిందితుడి కదలికలపై నిఘా పెట్టారు. ఈ రోజు ఉదయం కెయూసి, సిసిఎస్ పోలీసులు సంయుక్తంగా కలసి కెయూ జంక్షన్‌లో తనిఖీలు నిర్వహిస్తుండగా ఇదే ప్రాంతంలో అనుమానస్పదంగా తిరుగుతున్న నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకోని తనిఖీ చేయగా తాను చోరీ చేసిన బంగారు గాజులు గుర్తించిన పోలీసులు నిందితుడుని విచారించగా తాను చోరీ చేసిన ఇంటిలో కేవలం నాలుగు బంగారు గాజులు, 40 వేల రూపాయల నగదు, ఒక సెల్‌ఫోన్ మాత్రమే చోరీ చేసినట్లుగా పోలీసుల ఎదుట అంగీకరించాడు. దీనితో బాధితుల ఇంటిలో కేవలం 40 గ్రాముల బంగారు అభరణాలు మాత్రమే చోరీ జరిగినట్లు గుర్తించిన పోలీసులు బాధితుల ఇంటిలో మరో మారు తనీఖీ చేయగా చోరీ అయింది అనుకున్నా మిగితా బంగారు అభరణాలు బాధితుల ఇంటిలోనే లభ్యం కావడం జరిగింది. చోరీ సంఘటన సంబంధించి సెంట్రల్ జోన్ డిసిపి మాట్లాడుతూ ఇకపై ఎవరైన బాధితులు ఎవరైన చోరీ గురైన సొమ్ము ఎక్కువ మొత్తంలో చోరీ జరిగినట్లు ఫిర్యాదు చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొవడం జరుగుతుందని డిసిపి ప్రజలకు సూచించారు. నిందిత డుని పట్టుకోవడం ప్రతిభ కనబరిచిన సిసిఎస్, కెయూసి ఇన్స్‌స్పెక్టర్లు రాఘవేందర్, రవికుమార్,ఫింగర్ ప్రింట్ విభాగం ఇన్స్‌స్పెక్టర్ దేవేందర్, కెయూసి ఎస్.ఐ శ్రీకాంత్, కిరణ్, ఏఏఓ సల్మాన్‌పాషా, హెడ్ కానిస్టేబుళ్ళు మహేశ్వర్, జంపయ్య, కానిస్టేబుళ్ళు మధుకర్, చంద్రశేకర్, వంశీ,విశ్వేశ్వర్,ఐటీ కోర్ కానిస్టేబుళ్ళు నగేష్, ప్రవీణ్ లను సెంట్రల్ జోన్ డిసిపి అభినందనలు తెలియజేసారు.

## అత్యధిక కేసుల పరిష్కారం కోసం కృషి చేయండి

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్
- జాతీయ లోక్ అదాలత్ పై కోర్ట్
- కానిస్టేబుల్స్ తో సమీక్ష సమావేశం



**భద్రాద్రు కొత్తగూడెం డిసెంబర్ 19( సమయం న్యూస్).** డిసెంబర్ 21వ తారీకున జరగనున్న జాతీయ లోక్‌అదాలత్ ను విజయవంతం చేయాలని %ంబఎ% జిల్లా న్యాయ సేవాధికార సంస్థ మీటింగ్ హాలులో కోర్ట్ కానిస్టేబుల్స్ లతో జరిగిన సమీక్ష సమావేశంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ అన్నారు. రాజీకాదగిన పెండింగ్ క్రిమినల్ కేసులు మరియు ఇ -పిటి కేసుల వివరాలను ఠాణాల వారిగ అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి అందరు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ సారి జరిగే జాతీయ లోక్ అదాలత్ లో అత్యధిక కేసులను పరిష్కరించడం ద్వారా జిల్లాను ఉన్నత స్థానంలో తీసుకురావడం కోసం పోలీస్ అధికారులు కృషి చేయాలని తెలిపారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎం. రాజమల్లు, కోర్టు కానిస్టేబుల్స్, రామిశెట్టి రమేష్ పాల్గొన్నారు.

# కీలక పోరు కోసం టీమిండియాలో మార్పులు

## తుది జట్టులోకి సంజూ శాంసన్

అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా భారత్, దక్షిణాఫ్రికా మధ్య జరుగుతున్న ఐదో టీ20 సమరంలో టాస్ ముగిసింది. ఈ నిర?యాత్మక పోరులో టాస్ గెలిచిన దక్షిణాఫ్రికా కెప్టెన్ ఎయిడెన్ మార్‌క్రమ్ ముందుగా బౌలింగ్ ఎంచుకున్నాడు. దీంతో సూర్యకుమార్ యాదవ్ నేత ృత్వంలోని టీమ్ ఇండియా తొలుత బ్యాటింగ్ చేయనుంది. ఐదు మ్యాచ్‌ల ఈ సిరీస్‌లో భారత్ ఇప్పటికే 2-1 ఆధిక్యంలో ఉండగా, ఈ మ్యాచ్ గెలిచి సరికొత్త చరిత్ర స ృష్టించాలని పట్టుదలగా ఉంది. ఎందుకంటే ఇప్పటివరకు దక్షిణాఫ్రికాపై సొంత గడ్డపై భారత్ ఒక్క టీ20 సిరీస్ కూడా గెలవలేదు. ఈరోజు గెలిస్తే ఆ లోటు తీరిపోతుంది. ఈ కీలక పోరు కోసం టీమిండియా ప్లేయింగ్ ఎలెవన్‌లో మూడు ప్రధాన మార్పులు చేసింది. వ్యక్తిగత కారణాలతో గత మ్యాచ్‌కు దూరమైన స్పీడ్ స్టార్ జస్‌ప్రీత్ బుమ్రా తిరిగి జట్టులోకి రాగా, గాయపడిన శుభ్‌మన్ గిల్ స్థానంలో సంజూ శాంసన్ తుది జట్టులోకి వచ్చాడు. అలాగే కుల్దీప్ యాదవ్ స్థానంలో వాషింగ్టన్ సుందర్ కు చోటు దక్కింది. నెట్స్‌లో ప్రాక్టీస్ చేస్తుండగా కాలి బొటనవేలికి గాయం కావడంతో గిల్ ఈ మ్యాచ్‌కు దూరమయ్యాడు. మరోవైపు దక్షిణాఫ్రికా జట్టు తన పేసర్ అన్రిచ్ నోకియాను పక్కన పెట్టి, స్పిన్నర్ జార్జ్ లిండేను బరిలోకి దింపింది. ఈ మ్యాచ్‌లో అందరి కళ్లు యంగ్ సెన్సేషన్ అభిషేక్ శర్మపైనే ఉన్నాయి. విరాట్ కోహ్లీ పేరిట ఉన్న ఒక భారీ రికార్డును బద్దలు కొట్టేందుకు అతను కేవలం 47 పరుగుల దూరంలో ఉన్నాడు. ఒక క్యాలెండర్ ఇయర్ (ఏడాది)లో అత్యధిక టీ20 పరుగులు చేసిన భారత బ్యాటర్‌గా కోహ్లీ (2016లో 1614 పరుగులు) రికార్డును అభిషేక్ అధిగమించే అవకాశం ఉంది. అదే సమయంలో కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఫామ్ టీమిండియాను కాస్త కలవరపెడుతోంది. ఈ ఏడాది ఆడిన 18 ఇన్నింగ్స్‌ల్లో సూర్య ఒక్క హాఫ్ సెంచరీ కూడా చేయలేకపోవడంతో, ఈరోజు భారీ ఇన్నింగ్స్ ఆడాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. దక్షిణాఫ్రికా జట్టుకు కూడా ఈ మ్యాచ్ చావోరేవో లాంటిది. సిరీస్ కోల్పోకుండా ఉండాలంటే వారు ఈ మ్యాచ్‌లో తప్పక గెలవాలి. 2023 జనవరి నుంచి ఆడిన 13 ద్వైపాక్షిక సిరీస్‌ల్లో దక్షిణాఫ్రికా కేవలం ఒక్కటి మాత్రమే గెలిచింది. ఈ గణాంకాలు చూస్తుంటే ఆ జట్టు ఎంతటి ఒత్తిడిలో ఉందో అర్థమవుతోంది. అయితే, అహ్మదాబాద్ పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలిస్తుంది కాబట్టి భారీ స్కోరు నమోదయ్యే అవకాశం



ఉంది. రాత్రి వేళ మంచు కురిసే ఛాన్స్ ఉన్నందున, ఛేజింగ్ చేసే జట్టుకు ప్రయోజనం ఉంటుందని భావించి దక్షిణాఫ్రికా ఫీల్డింగ్ ఎంచుకుంది. మరి భారత బ్యాటర్లు దక్షిణాఫ్రికా బౌలర్లను ఎలా ఎదుర్కొంటారో చూడాలి.

**ఇరు జట్లు స్క్వాడ్స్ ఇవే**

టీమిండియా : అభిషేక్ శర్మ, సంజు శాంసన్, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, జితేష్ శర్మ (వికెట్ కీపర్), వాషింగ్టన్ సుందర్, వరుణ్ చక్రవర్తి, జస్‌ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్

దక్షిణాఫ్రికా స్క్వాడ్ : క్వింటన్ డికాక్ (వికెట్ కీపర్), రీజా హెండ్రిక్స్, ఐడెన్ మార్క్రమ్ (కెప్టెన్), డెవాల్డ్ బ్రెవిస్, డేవిడ్ మిల్లర్, డోనోవన్ ఫెరీరా, జార్జ్ లిండే, మార్కో జెన్సన్, కార్బిన్ బాష్, లుంగీ ఎన్గిడి, ఓట్నీల్ బార్ట్‌మాన్





## యువరాజ్ సింగ్, ఉతప్ప ఆస్తులు ఈడీ అటాచ్

### బెట్టింగ్ యాప్ ప్రమోషన్ కేసులో కీలక పరిణామం

ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ ప్రమోషన్ కేసులో కీలక పరిణామం జరిగింది. భారత మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, రాబిన్ ఉతప్ప ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అటాచ్ చేసింది. ఇందులో యువరాజ్ సింగ్ రూ. 2.5 కోట్లు, ఉతప్ప రూ. 8.26 లక్షల విలువైన ఆస్తులు ఉన్నాయి. ఈ ఇద్దరు ఆటగాళ్లతోపాటు ప్రముఖ సినీ సెలబ్రిటీల ఆస్తులను సైతం ఈడీ అటాచ్ చేసింది. మొత్తం రూ. 7.93 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది. ఈ లిస్ట్?లో యువీ, ఉతప్పతోపాటు సినీ నటులు ఊర్వశీ రౌతెలా, సోనూ సూద్, మిమి చక్రహొర్తి, అంకుశ్ హజారా, నేహా శెట్టి ఉన్నారు. వీళ్లంతా గతంలో 1xBet అనే ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించారు. ఈ అక్రమ బెట్టింగ్ యాప్ కేసు వ్యవహారంలో ఇప్పటికే వీళ్లకు నోటీసులు ఇచ్చిన దర్యాప్తు సంస్థ విచారించింది. అలాగే అనేక మందిని ఈ యాప్ లూటీ చేసినట్లు దర్యాప్తు సంస్థ విచారణలో తేలింది. ఇదే కేసులో ఇప్పటికే మాజీ క్రికెటర్లు సురేశ్ రైనా, శిఖర్ ధావన్ ఆస్తులను కూడా ఈడీ అటాచ్ చేసింది. మొత్తం రూ.11.14 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది. ఈ సెలబ్రిటీలు అందరూ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ 1x తో ఎండార్స్‌మెంట్ అగ్రిమెంట్లు చేసుకున్నారని, సోషల్ మీడియాలో యాప్‌ను ప్రమోషన్ చేశారని దర్యాప్తులో స్పష్టమైంది.కాగా, 2011 వన్డే వరల్డ్‌కప్‌లో టీమ్‌ఇండియా ఛాంపియన్‌గా నిలవడంలో యువరాజ్ సింగ్ కీలక పాత్ర పోషించారు. ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టిన యువీ ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా నిలిచాడు. ఇక 2019లో యువీ అంతర్జాతీయ క్రికెట్‌లో అన్ని ఫార్మాట్లకు రిటైర్మెంట్ ఇచ్చేశాడు.



## అడిలైడ్ గడ్డపై ట్రావిస్ హెడ్ విశ్వరూపం

ఓవల్ మైదానాన్ని తన సొంత ఇల్లుగా మార్చుకున్న ఆస్ట్రేలియా బ్యాటర్ ట్రావిస్ హెడ్ మరోసారి వీరవిహారం చేశాడు. ఇంగ్లాండ్‌తో జరుగుతున్న ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్ మూడో టెస్టులో హెడ్ అదిరిపోయే సెంచరీతో చెలరేగిపోయాడు. రెండో ఇన్నింగ్స్‌లో బాధ్యతాయుతంగా ఆడుతూనే, ఇంగ్లాండ్ బౌలర్లపై ఎదురుదాడి చేసి తన టెస్ట్ కెరీర్‌లో 11వ సెంచరీని నమోదు చేశాడు. ఈ సెంచరీతో అతను ఆస్ట్రేలియా దిగ్గజం సర్ డాన్ బ్రాడ్‌మాన్ వంటి దిగ్గజాల సరసన నిలిచి చరిత్ర స ృష్టించాడు.ట్రావిస్ హెడ్ కేవలం 146 బంతుల్లోనే తన సెంచరీ మార్కును అందుకున్నాడు. ఇందులో 8 ఫోర్లు, 2 సిక్సర్లు ఉండటం విశేషం. ఈ యాషెస్ సిరీస్‌లో ఇది అతనికి రెండో సెంచరీ. అంతకుముందు జరిగిన మొదటి టెస్టులో కూడా హెడ్ సెంచరీతో మెరిశాడు. అడిలైడ్ గడ్డపై హెడ్ బ్యాటింగ్ చేస్తుంటే ఒక లీడర్ లాగా కనిపిస్తున్నాడని, ఇంగ్లాండ్ బౌలర్లకు ఏం చేయాలో పాలుపోవడం లేదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అతని బ్యాటింగ్ పవర్ చూస్తుంటే ఇంగ్లాండ్‌కు ఈ టెస్టులో ఓటమి దాదాపు ఖాయంగా కనిపిస్తోంది. అయితే ఈ సెంచరీ వెనుక ఒక చిన్న డ్రామా కూడా నడిచింది. హెడ్ 99 పరుగుల వద్ద ఉన్నప్పుడు ఇంగ్లాండ్ ఆటగాడు హ్యారీ బ్రూక్ స్లిప్‌లో ఒక ఈజీ క్యాచ్‌ను వదిలేశాడు. జోఫ్రా ఆర్చర్ వేసిన అదుతేమైన బంతికి హెడ్ దొరికిపోయినా, క్యాచ్ డ్రాప్ అవ్వడంతో బతికిపోయాడు. ఆ తర్వాతి బంతికే సింగిల్ తీసి తన సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఒక్క క్యాచ్ డ్రాప్ ఇంగ్లాండ్ జట్టు కొంపముంచింది. ఆ లైఫ్ ఇచ్చిన తర్వాత హెడ్ మరింత ఆత్మవిశ్వాసంతో ఆడుతూ స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. ఈ సెంచరీతో ట్రావిస్ హెడ్ ఒక అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. అడిలైడ్ మైదానంలో ఇది అతనికి వరుసగా నాలుగో టెస్ట్ సెంచరీ. గతంలో ఇలా ఒకే మైదానంలో వం-సగా నాలుగు సెంచరీలు చేసిన రికార్డు డాన్ బ్రాడ్‌మాన్, మైకేల్ క్లార్క్, స్టీవ్ స్మిత్ వంటి దిగ్గజాల పేరిట మాత్రమే ఉండేది. ఇప్పుడు 2022 నుంచి 2025 మధ్య కాలంలో అడిలైడ్‌లో ఆడిన ప్రతి టెస్టులోనూ సెంచరీ బాది హెడ్ వారి క్లబ్‌లో చేరిపోయాడు. అడిలైడ్ అంటే హెడ్ అడ్డా అని ఈ రికార్డుతో మరోసారి నిరూపితమైంది. మూడో రోజు ఆట ముగిసే సమయానికి ట్రావిస్ హెడ్ 196 బంతుల్లో 142 పరుగులతో నాటౌట్‌గా ఉన్నాడు. ప్రస్తుతం ఆస్ట్రేలియా భారీ ఆధిక్యంలో ఉంది. నాలుగో రోజు ఉదయం హెడ్ తన వ్యక్తిగత స్కోరును డబుల్ సెంచరీగా మారుస్తాడా అని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ ఫామ్ గనుక ఇలాగే కొనసాగితే యాషెస్ సిరీస్‌ను ఆస్ట్రేలియా క్లీన్ స్వీప్ చేయడం పెద్ద కష్టమేమీ కాదు.

## ఇషాన్ కిషన్ సిక్సర్లతో వీర విహారం!

సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ 2025 సీజన్‌లో జారండ్ ఛాంపియన్‌గా నిలిచింది. హర్యానాతో గురువారం జరిగిన ఫైనల్లో ఇషాన్ కిషన్ సారథ్యంలోని జారండ్.. 69 పరుగుల తేడాతో గెలుపొందింది. ఇషాన్ కిషన్(49 బంతుల్లో 6 ఫోర్లు, 10 సిక్సలతో 101) విధ్వంసకర శతకంతో జారండ్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. జారండ్‌కు ఇదే తొలి సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ టైటిల్.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన జారండ్ నిరీత 20 ఓవర్లలో 3 వికెట్లకు 262 పరుగుల భారీ స్కోర్ చేసింది. ఇషాన్ కిషన్ భారీ శతకానికి తోడుగా కుమార్ కుశాగ్ర(38 బంతుల్లో 8 ఫోర్లు, 5 సిక్సలతో 81) హాఫ్ సెంచరీతో రాణించాడు. హర్యానా బౌలర్లలో అన్షుల్ కంబోజ్, సుమిత్ కుమార్, సుమంత్ జాఖర్ తలో వికెట్ తీసారు. అనంతరం హర్యానా 18.3 ఓవర్లలో 193 పరుగులకు ఆలౌటైంది. యశ్వర్ధన్ దలాల్(22 బంతుల్లో 2 ఫోర్లు, 5 సిక్సలతో 53) హాఫ్ సెంచరీతో రాణించగా.. నిశాంత్ సింధు(31), సమంత్ జఖర్(38) రాణించినా ఫలితం లేకపోయింది. జార?ండ్ బౌలర్లలో సుశాంత్ మిశ్రా, బాల్ క ృష మూడేసి వికెట్లు తీయగా.. వికాస్ సింగ్, అంకుల్ రాయల్ రెండేసి వికెట్లు పడగొట్టారు.ఈ మ్యాచ్‌కు ఇషాన్ కిషన్ ఇన్నింగ్స్ హైలైట్‌గా



నిలిచింది. సెంచరీ అనంతరం తగ్గేదేలే అంటూ అతను చేసుకున్న సంబరాలు నెటిజన్లను ఆకట్టుకుంటుంది. ముఖ్యంగా సన్‌రైజర్స్ హైదరాబాద్ అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కాటేరమ్మ చిన్నకొడుకు చెలరేగడాని, కావ్య పాపను పట్టలేమని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు. సరిగ్గా టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీకి ముందే ఇషాన్ కిషన్ సెంచరీతో చెలరేగడం చర్చనీయాంశమైంది. భారత టీ20 జట్టులో శుభ్‌మన్ గిల్ తడబడుతుండటంతో ఇషాన్ కిషన్‌కు సెలెక్టర్లు అవకాశం ఇస్తారా? అనే చర్చ తెరపైకి వచ్చింది. వన్డేల్లో డబుల్ సెంచరీ బాదిన అత్యంత పిన్నవయస్కుడిగా నిలిచిన ఇషాన్ కిషన్.. ఆ తర్వాత పేలవ ఫామ్‌తో భారత జట్టుకు దూరమయ్యాడు. ఐపీఎల్ ప్రదర్శనతో 22 ఏళ్ల వయసులోనే భారత జట్టులో చోటు దక్కించుకొని మూడు ఫార్మాట్‌లు ఆడిన ఇషాన్ కిషన్.. ఆ ఫామ్‌ను కొనసాగించలేకపోయాడు.మానసిక స్థితి సరిగా లేదని జట్టు నుంచి తప్పుకోవడం అతని కెరీర్‌పై ప్రభావం చూపించింది. ఆ తర్వాత దేశవాళీ క్రికెట్ ఆడాలనే బీసీసీఐ ఆదేశాలను బేఖాతరు చేయడంతో సెంట్రల్ కాంట్రాక్ట్‌ను కోల్పోయాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లోనూ తీవ్రంగా నిరాశపర్చాడు. సెంచరీతో మొదలుపెట్టిన ఇషాన్.. ఆ జోరును కొనసాగించలేకపోయాడు.దేశవాళీ క్రికెట్‌లో తిరిగి ఫామ్ అందుకున్న ఇషాన్.. రంజీ క్రికెట్‌లో మెరుగైన ప్రదర్శన చేశాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో 2 సెంచరీలు, 2 హాఫ్ సెంచరీల సాయంతో 517 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఈ ప్రదర్శనను సెలెక్టర్లు పరిగణలోకి తీసుకుంటే అతను న్యూజిలాండ్‌తో టీ20 సిరీస్‌కు ఎంపికయ్యే అవకాశాలు ఉన్నాయి.





## ఫైనల్‌కు దూసుకెళ్లిన భారత్

### తుదిపోరులో తలపడనున్న భారత్, పాకిస్థాన్


అండర్ 19 ఆసియా కప్ 2025 వన్డే టోర్నీలో భారత్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. శ్రీలంకతో శుక్రవారం జరిగిన సెమీఫైనల్లో సమష్టిగా రాణించిన భారత్ 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. వర్షం అంతరాయం కలిగించిన ఈ మ్యాచ్‌ను 20 ఓవర్లకు కుదించగా. భారత కుర్రాళ్లు ఆరోన్ జార్జ్(49 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 58 నాటౌట్), విహాన్ మల్హోత్రా(45 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సలతో 61 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీలతో భారత విజయంలో కీలక పాత్ర పోషించారు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన శ్రీలంక నిరీ?త 20 ఓవర్లలో 8 వికెట్లకు 138 పరుగులు చేసింది. కెప్టెన్ విమత్ దిన్సారా(29 బంతుల్లో 4 ఫోర్లతో 32), చమికా హీనాటిగలా(38 బంతుల్లో 3 ఫోర్లతో 42) టాప్ స్కోరర్లుగా నిలిచారు. భారత బౌలర్లలో హెనిల్ పటేల్, కాన్షిక్ చౌహాన్ రెండేసి వికెట్లు తీయగా.. కిషన్ సింగ్, దీపేష్ దేవంద్రన్, ఖిలాన్ పటేల్ తలో వికెట్ తీసారు. అనంతరం భారత అండర్ 19 టీమ్ 18 ఓవర్లలో 2 వికెట్లకు 139 పరుగులు చేసి మరో 12 బంతులు మిగిలి ఉండగానే విజయాన్ని కైవసం చేసుకుంది. కెప్టెన్ ఆయుష్ మాత్రే(7)తో పాటు వైభవ్ సూర్యవంశీ(9) విఫలమైనా.. ఆరోన్ జార్జ్(49 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 58 నాటౌట్), విహాన్ మల్హోత్రా(45 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సలతో 61 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీలతో రాణించారు.శ్రీలంక బౌలర్లలో రసిత్ నిమ్సారా (2/31) ఒక్కడే రెండు వికెట్లు తీసాడు. ఐపీఎల్ 2026 మినీ వేలంలో విహాన్ మల్హోత్రాను ఆర్‌సీబీ రూ.30 లక్షలకు కొనుగోలు చేసిన విషయం తెలిసిందే. మరో సెమీఫైనల్లో బంగ్లాదేశ్‌పై పాకిస్థాన్ అండర్ 19 టీమ్ 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. 27 ఓవర్లకు కుదించిన ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ 121 పరుగులకు ఆలౌటైంది. అనంతరం పాకిస్థాన్ 16.3 ఓవర్లలోనే 2 వికెట్లకు 122 పరుగులు చేసి సునాయస విజయాన్నందుకుంది. ఆదివారం జరిగే ఫైనల్లో భారత్, పాకిస్థాన్ తలపడనున్నాయి.



# సనాతన ధర్మం కాపాడుకోవడం అందరి బాధ్యత

## కాశీ విశ్వేరుడిని దర్శించుకున్న బాలయ్య, బోయపాటి

వారణాసిలోని కాశీ విశ్వనాథ స్వామిని అఖండ-2 బృందం దర్శించుకుంది. నటుడు నందమూరి బాలకృష్ణ దర్శకుడు బోయపాటి కలసి కాశీని సందర్శించారు. అఖండ 2' చిత్రానికి వస్తున్న అపూర్వ స్పందన నేపథ్యంలో చిత్రయూనిట్‌తో కలిసి బాలయ్య ఆధ్యాత్మిక నగరమైన కాశీకి వెళ్లి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ.. నేటి తరం సనాతన ధర్మం గొప్పతనాన్ని తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సనాతన ధర్మాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. 'అఖండ 2' సినిమాలో తాను సనాతన సైనికుడిగా నటించానని, ఆ పాత్ర తనకు ఎంతో ఆత్మసంతృప్తిని ఇచ్చిందని బాలకృష్ణ వెల్లడించారు. ఈ సినిమాకు అన్ని వర్గాల ప్రేక్షకుల నుంచి అనూహ్యమైన స్పందన వస్తోందని తెలిపారు. ముఖ్యంగా ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ను నిర్మాతలు, దర్శకుడు కలిసి కలసి సినిమా గురించి వివరించారని బాలయ్య పేర్కొన్నారు. సినిమా సందేశం, సనాతన ధర్మంపై ఉన్న అంశాలు ఆయనను ఆకట్టుకున్నాయని చెప్పారు. బోయపాటి శ్రీను దర్శకత్వంలో తెరకెక్కిన 'అఖండ 2' భారీ అంచనాల మధ్య డిసెంబర్ 12న థియేటర్లలోకి వచ్చింది. విడుదలైన తొలి రోజునుంచే ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతోంది. బాలకృష్ణ అఘోరగా కనిపించిన లుక్, పవర్‌ఫుల్ డైలాగ్స్, మాస్ ఎలివేషన్లు అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఫస్ట్ వీక్‌లోనే గట్టి వసూళ్లు సాధించిన ఈ చిత్రం, ఇప్పుడు కలెక్షన్ల సునామీ సృష్టిస్తూ విజయవంతంగా రన్ అవుతోంది. ఈ సినిమాను 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపి ఆచంట కలిసి నిర్మించారు. ఎస్.ఎస్. థమన్ అందించిన సంగీతం సినిమాకు ప్రధాన బలంగా నిలిచింది. సంయుక్త మీనన్, హర్షాలీ మల్హోత్ర కీలక పాత్రల్లో నటించి కథకు మరింత బలం చేకూర్చారు. 'అఖండ 2' విజయం నేపథ్యంలో కాశీలో స్వామివారి దర్శనం చేసుకోవడం ఆనందంగా ఉందని, ఈ సినిమా తన కెరీర్‌లో మరో మైలురాయిగా నిలుస్తుందని బాలకృష్ణ తెలిపారు. ఇది కేవలం తెలుగు సినిమా కాదని, భారతీయులందరి చిత్రమని పేర్కొన్నారు. మంచి సినిమా కోసం చేసిన ప్రయత్నం ఫలించిందన్నారు. చిత్రాన్ని ఆదరించిన ప్రేక్షకులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఇప్పటికే హైదరాబాద్‌లో సక్సెస్ ఈవెంట్ నిర్వహించిన టీమ్ ఇప్పుడు ఉత్తరాదిలో సినిమాని ప్రమోట్ చేస్తోంది.



# నిధి అగర్వాల్ పట్ల అనుచిత ప్రవర్తన

## దర్యాప్తు చేపట్టిన పోలీసులు

నిధి అగర్వాల్ గత కొన్ని రోజులుగా టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారిన పేరు. ఇటీవల హైదరాబాద్‌లోని లూలు మాల్‌లో 'రాజాసాబ్' సినిమా సాంగ్ ప్రమోషన్ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆమెకు ఎదురైన చేదు అనుభవం ఇప్పుడు పెద్ద చర్చకు దారి తీసింది. ప్రమోషన్ ఈవెంట్‌కు భారీగా తరలివచ్చిన అభిమానులు నిధి దగ్గరకు చేరుకునేందుకు ప్రయత్నించడంతో పరిస్థితి అదుపు తప్పింది. కొందరు హద్దులు దాటి ప్రవర్తించడంతో నిధి తీవ్ర అసౌకర్యానికి గురైనట్లు సమాచారం. ఈ ఘటన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో మహిళల భద్రతపై మరోసారి ప్రశ్నలు తెరపైకి వచ్చాయి. పరిస్థితి తీవ్రతను గమనించిన బాడీగార్డులు వెంటనే రంగంలోకి దిగడంతో నిధిని అక్కడి నుంచి సురక్షితంగా బయటకు తీసుకెళ్లారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. ఈ నేపథ్యంలో నిధి అగర్వాల్‌కు సంబంధించిన పాత వీడియోలు, ఇంటర్వ్యూల్లో చేసిన వ్యాఖ్యలు నెట్టింట మళ్లీ వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా ఆమె గతంలో కాస్టింగ్ కౌచ్ అంశంపై చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు మరోసారి చర్చనీయాంశంగా మారాయి.ఓ ఇంటర్వ్యూలో నిధి మాట్లాడుతూ, సినిమా పరిశ్రమలో కాస్టింగ్ కౌచ్ అనేది 'రాక్షసి లాంటిదని' పేర్కొన్నప్పటికీ, అది తనకు వ్యక్తిగతంగా ఎదురుకాలేదని చెప్పింది. అలాంటి పరిస్థితి వస్తే చాలా బాధగా అనిపిస్తుందని ఆమె స్పష్టం చేసింది. ఇప్పుడు లూలు మాల్ ఘటన తర్వాత ఆమె అప్పటి వ్యాఖ్యలు మరోసారి వెలుగులోకి రావడంతో, అభిమానులు మరియు నెటిజన్లు నిధికి మద్దతుగా నిలుస్తున్నారు. ప్రస్తుతం నిధి అగర్వాల్ డైరెక్టర్ మారుతి దర్శకత్వంలో ప్రభాస్ నటిస్తున్న భారీ చిత్రం 'రాజాసాబ్'లో కథానాయికగా నటిస్తోంది.

# బాహుబలి లాంటి సినిమా కావాలట



రకుల్ ప్రీత్ సింగ్.. ఈ పేరు మొన్నటి వరకు టాలీవుడ్ లో బాగా ట్రెండ్ అయ్యింది. స్టార్ హీరోలందరితో ఆడిపాడి, వరుస హిట్లతో దూసుకుపోయింది. కానీ ఈ మధ్య కాలంలో మన తెలుగు స్క్రీన్ మీద రకుల్ కనిపించడం చాలా అరుదుగా మారింది. బాలీవుడ్ లో బిజీగా ఉన్నా, ఇక్కడ మాత్రం ఆమె ఫ్యాన్స్ కు ఒక వెలితిగానే ఉంది. సరైన సక్సెస్ లేక, గట్టి ఆఫర్స్ రాక రకుల్ కెరీర్ గ్రాఫ్ ఇక్కడ కొంచెం డల్ అయ్యిందనే చెప్పాలి. రీసెంట్ గా ఒక ఈవెంట్ లో పాల్గొన్న రకుల్ కు ఒక ఆసక్తికరమైన ప్రశ్న ఎదురైంది. మీ డ్రీమ్ రోల్ ఏంటి అని అడిగితే, ఆమె టక్కున చెప్పిన సమాధానం ఇప్పుడు వైరల్ అవుతోంది. తనకు తెలుగులో "బాహుబలి" లాంటి భారీ సినిమా పడాలని, అలాంటి ఎపిక్ సినిమాలో నటించడమే తన డ్రీమ్ రోల్ అని మనసులో మాట బయటపెట్టింది. ఆ మాట చెప్పేటప్పుడు ఆమె కళ్ళలో ఆ ఆశ స్పష్టంగా కనిపించింది.

బాహుబలి సినిమా ఇండియన్ సినిమా స్థాయిని పెంచడమే కాదు, అందులో నటించిన వారికి లైఫ్ టైమ్ గుర్తింపు తెచ్చిపెట్టింది. అనుష్క, తమన్నా లాంటి హీరోయిన్స్ కు ఆ సినిమా ఒక బెంచ్ మార్క్ గా నిలిచిపోయింది. రకుల్ కూడా సరిగ్గా అలాంటి ఛాన్స్ కోసమే ఎదురుచూస్తోంది. రొటీన్ గ్లామర్ పాత్రలు, లవ్ స్టోరీలు కాకుండా, తనలోని నటిని పూర్తిగా బయటకు తీసే, చారిత్రాత్మక నేపథ్యం ఉన్న సినిమా చేయాలని ఆమె బలంగా కోరుకుంటోంది. ప్రస్తుతం రకుల్ లైనప్ చూస్తే ఎక్కువగా హిందీ సినిమాలే కనిపిస్తున్నాయి. ఇప్పటికే 'దే దే ప్యార్ దే 2', 'మేరే హస్బెండ్ కీ బీవీ' వంటి బాలీవుడ్ ప్రాజెక్ట్స్ లో నటించింది. సౌత్ లో శంకర్ దర్శకత్వంలో కమల్ హాసన్ తో 'భారతీయుడు 2' లో దిశా అనే పాత్రలో కనిపించినా, అది ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేదు. ఇప్పుడు ఆమె ఆశలన్నీ ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ లో ఉన్న 'భారతీయుడు 3' పైనే ఉన్నాయి. కానీ అ సినిమా ఎప్పుడు వస్తుందో సరైన క్లారిటీ లేదు.

# ఓ మంచి సినిమా ప్రయత్నంలో ఉన్నాం

## డెకాయిట్‌పై అడవి వేష్ కామెంట్



ఆలస్యమైనా ప్రేక్షకులకు మంచి సినిమా అందించాలన్నదే నా తపన. అంతర్జాతీయ ప్రమాణాలతో రూపొందుతున్న 'డెకాయిట్' విషయంలో మేమంతా గర్వపడుతున్నాం అని అడివి శేష్ అన్నారు. ఆయన కథానాయకుడిగా... షానియల్ డియో దర్శకత్వంలో రూపొందుతున్న సినిమానే 'డెకాయిట్'. మృణాల్ ఠాకూర్ కథానాయిక. అనురాగ్ కశ్యప్ కీలక పాత్ర పోషించారు. అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తున్నారు. సునీల్ నారంగ్ సహ నిర్మాత. ఈ చిత్రం వచ్చే ఏడాది మార్చి 19న ప్రేక్షకుల ముందుకు రానుంది. గురువారం హైదరాబాద్‌లో టీజర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కథానాయకుడు అడివి శేష్ మాట్లాడుతూ ఎక్కడికి పోయాడు? ఏం చేస్తున్నాడు? అంటూ నా గురించి ఎక్స్‌లో చర్చ జరుగుతోంది. నేను ఎక్కడికీ పోలేదు. ఈ సినిమానే చేస్తున్నా. ఇలా చాలా పెద్ద సినిమా. తెలుగు, హిందీ భాషల్లో చేశాం. నేను, షానియల్ కలిసి రాశాం. అనురాగ్ కశ్యప్ మాకు మార్గనిర్దేశనర చేశారు. మృణాల్ అద్భుతమైన నటనని ఇందులో చూస్తారు. ఈ సినిమా అంతర్జాతీయ ప్రమాణాలతో రూపొందడానికి కారణం నిర్మాత సుప్రియ. సునీల్, జాన్వి ఈ సినిమాని మరింత ముందుకు తీసుకెళుతున్నారు. ప్రేక్షకుల మనసుల్లో ఎప్పటికీ గుర్తుండిపోయే పాత్రల్లో నటించడమే నా లక్ష్యం అని అన్నారు. మృణాల్ ఠాకూర్ మాట్లాడుతూ నా మనసుకు దగ్గరైన సినిమా ఇది. హృదయం పెట్టి పనిచేశా. 'సీతారామం' సినిమాని స్వప్నతో, ఇప్పుడు సుప్రియ... మహిళా నిర్మాతలతో కలిసి సినిమా చేయడం చాలా బాగుంది. శేష్ పాత్ర చాలా బాగుంటుంది. ఈ సినిమాకోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నా' అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ 14ఏళ్ల కిందట కాలిఫోర్నియాలో శేష్ అన్నను కలిసినప్పుడు ఒక కథ గురించి మాట్లాడుకున్నాం. అక్కడ మొదలైన ప్రయాణం ఈ సినిమా వరకూ చేరింది. నేను ఈ దేశంలో ఉ ండటానికి కారణం ఆయనే. ఆయన మార్గనిర్దేశకత్వరలోనే ఈ సినిమా చేశానని అన్నారు.

Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. **98660 19778, 89789 60131**

## గుంటూరు కలెక్టర్‌కు
# గవర్నర్ అభినందన

**పతాక నిధి సేకరణలో జిల్లాకు ప్రథమ స్థానం**

**రాష్ట్రంలోనే అత్యధికంగా రూ.17.67 లక్షల విరాళాలు**

**సైనికుల త్యాగాలకు అండగా నిలవడం మన బాధ్యత: కలెక్టర్**



**గుంటూరు, డిసెంబర్ 19 (సమయం న్యూస్):**

సాయుధ దళాల పతాక నిధి సేకరణలో గుంటూరు జిల్లా రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిచింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియాను రాష్ట్ర గవర్నర్ జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్ ప్రత్యేకంగా అభినందించారు. శుక్రవారం జరిగిన కార్యక్రమంలో గవర్నర్ చేతుల మీదుగా కలెక్టర్ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. సాయుధ దళాల కోసం జిల్లా నుంచి అత్యధికంగా రూ.17,67,363 నిధులు సేకరించడం ద్వారా గుంటూరు ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. ఈ జాబితాలో బాపట్ల జిల్లా రెండో స్థానంలో, తూర్పు గోదావరి జిల్లా మూడో స్థానంలో నిలిచాయి. అవార్డు స్వీకరించిన అనంతరం కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ.. నిధుల సేకరణలో జిల్లా ప్రథమ స్థానంలో నిలవడం సంతోషంగా ఉందన్నారు. "కుటుంబాలను వదిలి, సియాచిన్ వంటి గడ్డకట్టే ప్రదేశాల్లో, కఠిన వాతావరణంలో ఉంటూ దేశాన్ని రేయింబవళ్లు కాపాడుతున్న సైనికుల త్యాగాలు వెలకట్టలేనివి. వారి వల్లే మనం ప్రశాంతంగా జీవిస్తున్నాం. దేశం కోసం ప్రాణాలర్పించిన వీర జవానుల కుటుంబాలకు, మాజీ సైనికులకు అండగా నిలవడం ప్రతి పౌరుడి బాధ్యత," అని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత, బాపట్ల, తూర్పు గోదావరి జిల్లాల కలెక్టర్లు, గుంటూరు జిల్లా సైనిక సంక్షేమ అధికారి ఆర్. గుణశీల తదితరులు పాల్గొన్నారు.

# 22న 'మన్యం బంద్'

**పోలవరం-రంపచోడవరం కలిపి జిల్లా చేయాలని డిమాండ్**

**పోలవరం లేకుండా పోలవరం జిల్లానా?: కన్వీనర్ రామకృష్ణ**




**పోలవరం, డిసెంబర్ 19 (సమయం న్యూస్):**

పోలవరం, రంపచోడవరం నియోజకవర్గాలను కలిపి ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో ఈ నెల 22వ తేదీన తలపెట్టిన 'మన్యం బంద్'ను జయప్రదం చేయాలని జిల్లా సాధన కమిటీ పిలుపునిచ్చింది. ఈ మేరకు గురువారం నియోజకవర్గంలో విస్తృతంగా బైక్ ర్యాలీ నిర్వహించి ప్రచారం చేశారు. ఈ బైక్ ర్యాలీ బుట్టాయిగూడెం, కోట రామచంద్రపురం ఐటీడీఏ, దొరమామిడి, రామారావుపేట సెంటర్, రెడ్డిగణపవరం గ్రామాల మీదుగా సాగింది. బంద్ ఆవశ్యకతను వివరిస్తూ నాయకులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా సాధన కమిటీ కన్వీనర్ తెల్లం రామకృష్ణ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన జిల్లాల పునర్విభజనలో 'పోలవరం జిల్లా' అని పేరు పెట్టి, అందులో అసలు పోలవరం నియోజకవర్గమే లేకుండా చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజాభిప్రాయాన్ని ఏమాత్రం సేకరించకుండా రంపచోడవరం కేంద్రంగా పోలవరం పేరు పెట్టడం సరికాదని ప్రశ్నించారు. ఈ అసంబద్ధ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని, రెండు నియోజకవర్గాలను కలిపి జిల్లా చేయాలని డిమాండ్ చేశారు. ఈ అన్యాయాన్ని నిరసిస్తూ ఈ నెల 22న జరిగే బంద్‌లో ప్రజలంతా పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు మొడియం నాగమణి, కారం భాస్కర్, పోలోజు నాగేశ్వరావు, కారం ముత్యాలరావు, కురసం భీమరాజు, వెట్టి వీరయ్య, చుంద్రు బుల్లమ్మ, మహేష్, కారం సూర్యచంద్రం, పృథ్వీరాజ్, మధుర తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి పుష్కరాలకు కసరత్తు

**2015 కంటే రెట్టింపు రద్దీ ఉండే ఛాన్స్**

**స్నాన ఘట్టాల వారీగా పక్కాగా మైక్రో ప్లానింగ్ ఉండాలి**

**కార్యదర్శుల కమిటీ సమావేశంలో సీఎస్ విజయానంద్ ఆదేశాలు**

**అమరావతి, డిసెంబర్ 19 (సమయం న్యూస్):**

భవిష్యత్తులో జరగనున్న గోదావరి పుష్కరాల నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి నుంచే దృష్టి సారించింది. జూన్ 26 నుంచి జూలై 7వ తేదీ వరకు వైభవంగా నిర్వహించతలపెట్టిన ఈ పుష్కరాలకు సంబంధించి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) కె.విజయానంద్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం అమరావతి సచివాలయంలో గోదావరి పుష్కరాలపై ఏర్పాటు చేసిన కార్యదర్శుల కమిటీతో సీఎస్ అధ్యక్షతన ఉన్నతస్థాయి సమావేశం జరిగింది. ఇది పుష్కరాలకు సంబంధించి తొలి ప్రాథమిక సమావేశం కావడంతో, సీఎస్ విజయానంద్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. చివరి నిమిషంలో హడావిడి లేకుండా ఇప్పటి నుంచే పక్కా ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. ముఖ్యంగా గోదావరి తీరంలోని జిల్లాల వారీగా, ఒక్కో స్నాన ఘట్టం వారీగా, మరియు శాఖల వారీగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై 'మైక్రో ప్లానింగ్' సిద్ధం చేసుకోవాలని స్పష్టం చేశారు. గతంలో 2015లో జరిగిన పుష్కరాలతో పోలిస్తే, రాబోయే 2027 పుష్కరాలకు దాదాపు రెట్టింపు సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నట్లు సీఎస్ తెలిపారు. ఆ రద్దీని దృష్టిలో ఉంచుకుని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ఏర్పాట్లు ఉండాలని ఆదేశించారు. సమావేశంలో గోదావరి పుష్కరాల ప్రత్యేక అధికారి మరియు వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ జి.వీరపాండ్యన్, దేవాదాయ శాఖ కార్యదర్శి హరి జవహర్ లాల్, కమిషనర్ రామచంద్ర మోహన్, ఆర్టీజీఎస్ సీఈవో ప్రఖర్ జైన్ తదితరులు ప్రత్యక్షంగా పాల్గొన్నారు. అలాగే వర్చువల్ విధానంలో ముఖ్య కార్యదర్శులు ఎస్. సురేష్ కుమార్, శశి భూషణ్ కుమార్, ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమల రావు, శాంతి భద్రతల ఏడీజీ మధుసూదన్ రెడ్డి, సమాచార శాఖ డైరెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్, ఏపీటీడీసీ ఎండీ ఆమ్రపాలి, ఆరు జిల్లాల కలెక్టర్లు పాల్గొని ఏర్పాట్లపై చర్చించారు.

# అవినీతికి తావులేకుండా పనిచేయాలి

- మీ సమస్యలు నేను పరిష్కరిస్తా
- ప్రమోషన్లు, హాజరు విధానంపై అధికారులతో చర్చిస్తా: మంత్రి అనగాని
- వీఆర్వో, వీఆర్ఏ, సర్వేయర్ల సంఘాల నేతలతో భేటీ
- ప్రజలను ఇబ్బంది పెడితే ఉపేక్షించేది లేదని స్పష్టీకరణ



**అమరావతి, డిసెంబర్ 19 (సమయం న్యూస్):**

క్షేత్రస్థాయిలో రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, అయితే సిబ్బంది కూడా అవినీతికి ఆస్కారం లేకుండా బాధ్యతగా పనిచేయాలని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టం చేశారు. శుక్రవారం ఆయనతో ఏపీ వీఆర్వో అసోసియేషన్, వీఆర్ఏల జేఏసీ, గ్రామ సర్వేయర్ల అసోసియేషన్ నాయకులు సమావేశమయ్యారు. ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు కీలక సమస్యలను ఈ సందర్భంగా సంఘాల నేతలు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. వీఆర్వో, వీఆర్ఏ, సర్వేయర్లకు అర్హతను బట్టి పదోన్నతులు కల్పించాలని, గ్రామ సచివాలయాలకు వెళ్లి హాజరు వేయాల్సి వస్తోందని, దీనివల్ల ఫీల్డ్ వర్క్ ఇబ్బంది అవుతోందని వీఆర్వోల సంఘం నేత రవీంద్ర తెలిపారు. తాము క్షేత్రస్థాయిలో ఎక్కడ విధుల్లో ఉంటే అక్కడి నుంచే హాజరు వేసే వెసులుబాటు కల్పించాలని కోరారు. రెవెన్యూ విధులు కాకుండా, సచివాలయ అధికారులు ఇతర పనులు అప్పగిస్తున్నారని, దీనివల్ల రెవెన్యూ పనులకు ఆటంకం కలుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. సచివాలయాల్లో ప్రత్యేకంగా కంప్యూటర్ కేటాయిస్తే ఈ-ఆఫీస్ ద్వారా విధులు సక్రమంగా నిర్వహిస్తామన్నారు. తమ పోస్టులను 'టెక్నికల్ పోస్టులు'గా గుర్తించాలని సర్వేయర్ల సంఘం కోరింది. ఉద్యోగుల సమస్యలపై మంత్రి అనగాని సానుకూలంగా స్పందించారు. ఈ అంశాలపై రెవెన్యూ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సాయి ప్రసాద్‌తో చర్చించి త్వరలోనే తగు నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చిన మంత్రి.. పనితీరు విషయంలో మాత్రం కఠినంగా ఉంటామని హెచ్చరించారు. "ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి ఉద్యోగి పని చేయాలి. రెవెన్యూ సిబ్బందిపై అవినీతి ఆరోపణలు రావడం సరికాదు. ప్రజలు సమస్యల పరిష్కారం కోసం మీ దగ్గరకు వచ్చినప్పుడు వారిని సంతృప్తి పరిచేలా సేవలు అందించాలి," అని మంత్రి అనగాని సూచించారు.

# యువతకు స్ఫూర్తి నితిన్ నబీన్

**బీజేపీలో కష్టపడేవారికే పట్టం**

**జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిని కలిసిన విష్ణువర్ధన్ రెడ్డి**

**గత స్మృతులను నెమరువేసుకున్న నేతలు**

**అర్హులైన వారికి పదవులు ఇవ్వడం బీజేపీకే సాధ్యం**

**న్యూఢిల్లీ, డిసెంబర్ 19 (సమయం న్యూస్):**



బీజేపీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన నితిన్ నబీన్ సిన్హాను ఆ పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యుడు ఎస్. విష్ణువర్ధన్ రెడ్డి గురువారం న్యూఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విష్ణువర్ధన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. కేవలం 45 ఏళ్ల చిన్న వయసులోనే పార్టీలో అత్యున్నత స్థాయికి ఎదిగి, బీజేపీ చరిత్రలోనే అతి పిన్నవయస్కుడైన కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నితిన్ నబీన్ నిలవడం దేశ యువతకు గొప్ప ప్రేరణ అని కొనియాడారు. సిద్ధాంతం, క్రమశిక్షణ, నిజాయితీ, కష్టపడే తత్వం ఉన్న కార్యకర్తలకు జాతీయ స్థాయికి ఎదిగే అవకాశాలు కేవలం బీజేపీలోనే ఉంటాయనడానికి నితిన్ నబీన్ నియామకమే ప్రత్యక్ష నిదర్శనమని అన్నారు. యువమోర్చా రోజులను గుర్తుచేసుకుంటూ.. గతంలో బీజేవైఎం లో నితిన్ నబీన్‌తో కలిసి పనిచేసిన అనుభవాలను విష్ణువర్ధన్ రెడ్డి ఈ భేటీ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. పాత జ్ఞాపకాలను ఇరువురూ పంచుకోవడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని తెలిపారు. ప్రతిభ ఆధారంగా యువ నాయకత్వాన్ని ప్రోత్సహిస్తున్న బీజేపీ జాతీయ నాయకత్వానికి విష్ణువర్ధన్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇలాంటి నిర్ణయాలు దేశ రాజకీయ వ్యవస్థకు మార్గదర్శకంగా నిలుస్తాయని, పార్టీని మరింత బలోపేతం చేస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# అంగన్‌వాడీలకు హైటెక్ హంగులు

**319 మందికి 5జీ ఫోన్ల పంపిణీ**

**గ్రామీణ సేవలను మరింత వేగవంతం చేయాలి: మంత్రి కొలుసు పార్థసారథి**




**ఏలూరు/నూజివీడు, డిసెంబర్ 19 (సమయం న్యూస్):**

గ్రామీణ ప్రాంతాల్లోని పేద, మధ్యతరగతి ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత వేగంగా, పారదర్శకంగా అందించే దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా నూజివీడు నియోజకవర్గంలోని 319 మంది అంగన్‌వాడీ టీచర్లకు అత్యాధునిక 5జీ స్మార్ట్‌ఫోన్లను రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పంపిణీ చేశారు. శుక్రవారం నూజివీడు క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సేవల్లో స్మార్ట్ టెక్నాలజీ: పిల్లల పోషణ, గర్భిణులు, బాలింతల ఆరోగ్య పర్యవేక్షణ సమర్థవంతంగా జరగాలనే ఉద్దేశంతో డిజిటల్ వ్యవస్థను బలోపేతం చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. కొత్తగా ఇచ్చిన 5జీ ఫోన్ల ద్వారా సమాచారాన్ని వేగంగా నమోదు చేయవచ్చని, తద్వారా లబ్ధిదారులకు సేవలు సులభతరం అవుతాయని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా 5 వేల మినీ అంగన్‌వాడీ కేంద్రాలను ప్రధాన కేంద్రాలుగా మారుస్తున్నామని, దీనివల్ల కొత్త పోస్టులు రావడంతో పాటు కేంద్రాల్లో తాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు మెరుగుపడుతున్నాయని చెప్పారు. అంగన్‌వాడీలపై పని ఒత్తిడిని తగ్గించేందుకు.. ప్రస్తుతం ఉన్న అనేక యాప్‌ల సంఖ్యను తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరామన్నారు. రిటైర్మెంట్ తర్వాత సిబ్బందికి రూ. లక్ష గ్రాట్యుటీ, దురదృష్టవశాత్తు ఎవరైనా మరణిస్తే మట్టి ఖర్చుల కింద రూ. 15 వేలు అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. అంగన్‌వాడీలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## హిందూ దేవాలయాలకు
# టీటీడీ భారీ నజరానా

**రాయితీపై విగ్రహాలు, మైక్ సెట్లు**

**తిరుపతి, డిసెంబర్ 19(సమయం న్యూస్):**

ప్రపంచ ప్రఖ్యాత ఆధ్యాత్మిక కేంద్రమైన తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) సనాతన హిందూ ధర్మ ప్రచారంలో భాగంగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. గ్రామీణ ప్రాంతాల్లోని చిన్న ఆలయాలకు, ఎస్సీ, ఎస్టీ కాలనీల్లోని దేవాలయాలకు అండగా నిలిచేందుకు సిద్ధమైంది. ఇందులో భాగంగా హిందూ దేవాలయాలకు అవసరమైన మైక్ సెట్లు, గొడుగులు, శేష వస్త్రం, రాతి మరియు పంచలోహ విగ్రహాలను భారీ రాయితీపై అందించనున్నట్లు టీటీడీ అధికారికంగా ప్రకటించింది.



### మైక్ సెట్లు

ఆలయాల్లో భక్తి గీతాలు, సుప్రభాతం వినిపించేందుకు వీలుగా రూ.25 వేల విలువైన మైక్ సెట్లను టీటీడీ సమకూరుస్తోంది. ఇందులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఎస్సీ, ఎస్టీ కాలనీల ఆలయాల నిర్వాహకులు కేవలం 10 శాతం ధర చెల్లిస్తే సరిపోతుంది. అంటే రూ.2,500 డీడీ తీసి పంపిస్తే.. 90 శాతం రాయితీతో రూ.25 వేల విలువైన మైక్ సెట్ ను అందిస్తారు. ఇక ఇతర వర్గాలకు చెందిన ఆలయాల వారికి 50 శాతం రాయితీ వర్తిస్తుంది. వారు రూ.12,500 చెల్లించాల్సి ఉంటుంది. అలాగే ఉత్సవాల్లో స్వామివారి సేవకు ఉపయోగించే రూ.14,500 విలువైన గొడుగులను, కులమతాల ప్రస్తావన లేకుండా అర్హులైన అన్ని ఆలయాలకు 50 శాతం రాయితీతో రూ.7,250లకే అందిస్తారు. స్వామివారి శేష వస్త్రాన్ని మాత్రం ఆలయాల అభ్యర్థన మేరకు పూర్తిగా ఉచితంగా ఇవ్వనున్నారు.

### విగ్రహాలు..

ఐదు అడుగుల లోపు ఎత్తు ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి, శ్రీ పద్మావతీ అమ్మవారి రాతి విగ్రహాలను పూర్తిగా ఉచితంగా పంపిణీ చేస్తారు. మిగిలిన దేవతా విగ్రహాలకు 75 శాతం సబ్సిడీ వర్తిస్తుంది. ప్రత్యేకించి తెలుగు రాష్ట్రాలైన ఏపీ, తెలంగాణలోని ఎస్సీ, ఎస్టీ వాడల్లోని ఆలయాలకు రాతి విగ్రహాలను ఉచితంగా, పంచలోహ విగ్రహాలను 90 శాతం భారీ సబ్సిడీతో అందిస్తారు. విద్యాసంస్థల్లో సరస్వతీ దేవి విగ్రహ ఏర్పాటుకు, మఠాలు, ఆశ్రమాలకు కూడా 50 శాతం రాయితీ కల్పిస్తున్నారు.

### దరఖాస్తు ఇలా..

ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలనుకునే వారు ఆలయ కమిటీ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. స్థానిక తహశీల్దార్ లేదా దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ జారీ చేసిన తాజా సిఫార్సు లేఖ, ఆలయ ఫోటోలు, కరెంట్ బిల్లు, దరఖాస్తుదారుడి ఆధార్ కార్డు, విగ్రహాలకు సంబంధించిన బ్లూ ప్రింట్ వంటి పత్రాలను జతచేయాలి. రాయితీ పోను మిగిలిన మొత్తానికి డీడీ తీసి.. 'కార్యనిర్వహణాధికారి, టిటిడి పరిపాలనా భవనం, కె.టి.రోడ్డు, తిరుపతి' అనే చిరునామాకు పంపాలి. మరిన్ని వివరాలు కావాల్సిన వారు 0877-2264276 నంబరులో సంప్రదించవచ్చని టీటీడీ అధికారులు తెలిపారు.

# వాటర్ గ్రిడ్‌కు 'అమరజీవి జలధార' పేరు

- తెలుగువారి దాహార్తి తీర్చే బృహత్తర పథకం
- నిడదవోలులో పనులకు శంకుస్థాపన చేయనున్న పవన్ కళ్యాణ్
- ఉభయ గోదావరి జిల్లాల్లో రూ. 3,050 కోట్లతో పనులు




**అమరావతి, డిసెంబర్ 19 (సమయం న్యూస్):**

తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం కోసం ఆమరణ దీక్ష బూని, ప్రాణత్యాగం చేసిన మహనీయుడు 'అమరజీవి' పొట్టి శ్రీరాములు పేరును ప్రతి ఒక్కరూ నిత్యం తలచుకునేలా కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలకు సురక్షితమైన తాగునీటిని సరఫరా చేసేందుకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'జె.జె.ఎం. వాటర్ గ్రిడ్' పథకానికి 'అమరజీవి జలధార' అని నామకరణం చేశారు. ఈ మేరకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ శుక్రవారం మంగళగిరిలోని తన క్యాంపు కార్యాలయంలో 'అమరజీవి జలధార' పోస్టర్‌ను ఆవిష్కరించారు. సమాజం కోసం, భాష కోసం, తెలుగువారి కోసం చివరి శ్వాస వరకు పోరాడిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని పవన్ కళ్యాణ్ కొనియాడారు. అన్నపానీయాలు మాని, 56 రోజుల పాటు మండుతున్న కడుపుతో, ఎండిపోయిన డొక్కకు బంకమట్టి రాసుకుని పోరాడిన ఆ మహనీయుడి త్యాగానికి సరైన నివాళిగా.. ప్రజల దాహార్తిని తీర్చే ఈ పథకానికి ఆయన పేరు పెట్టాలని నిర్ణయించినట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ బృహత్తర పథకంలో భాగంగా ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకు సంబంధించిన పనులకు శనివారం ఉదయం పవన్ కళ్యాణ్ శంకుస్థాపన చేయనున్నారు. నిడదవోలు నియోజకవర్గంలోని పెరవలి గ్రామంలో ఈ కార్యక్రమం జరగనుంది. ఈ రెండు జిల్లాల పరిధిలో దాదాపు 23 నియోజకవర్గాలకు చెందిన 68 లక్షల మంది ప్రజలకు ఈ పథకం ద్వారా తాగునీరు అందనుంది. వచ్చే 30 ఏళ్ల భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని 1.21 కోట్ల మంది దాహార్తి తీర్చడమే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా ఈ ప్రాజెక్టులను డిజైన్ చేశారు. మొత్తం 5 ఉమ్మడి జిల్లాల (ప్రకాశం, చిత్తూరు, పల్నాడు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి) పరిధిలో రూ. 7,910 కోట్ల భారీ వ్యయంతో ఐదు ప్రాజెక్టులను ప్రభుత్వం చేపడుతోంది. ఇందులో భాగంగా ఇప్పటికే ప్రకాశం జిల్లా మార్కాపురంలో పనులకు శంకుస్థాపన జరిగింది. ఇప్పుడు గోదావరి జిల్లాల్లో రూ. 3,050 కోట్ల విలువైన పనులను (పశ్చిమ గోదావరికి రూ. 1400 కోట్లు, తూర్పు గోదావరికి రూ. 1650 కోట్లు) ప్రారంభించనున్నారు. తద్వారా కాకినాడ, ఏలూరు, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాల ప్రజలకు స్వచ్ఛమైన నీటిని అందించేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది.

# జగనన్నకు మహిళల నీరాజనం

**బూడిద గుమ్మడికాయలతో దిష్టి తీసి ముందస్తు బర్త్ డే వేడుకలు**



**మంగళగిరి, డిసెంబర్ 19 (సమయం న్యూస్):**

వైయస్ఆర్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని గుంటూరు జిల్లా మంగళగిరిలో మహిళా విభాగం ఆధ్వర్యంలో సంబరాలు అంబరాన్నంటాయి. డిసెంబర్ 21న జగన్ పుట్టినరోజు కాగా, రెండు రోజుల ముందుగానే శుక్రవారం నాడు మంగళగిరి బైపాస్ రోడ్డులోని పార్టీ కార్యాలయంలో మహిళా నేతలు ఘనంగా వేడుకలు నిర్వహించారు. జగన్ మోహన్ రెడ్డి ఫోటోలకు మహిళలు స్వయంగా చేతితో హారతులు ఇచ్చారు. ఆయనకు ఎటువంటి కీడు జరగకూడదని ఆకాంక్షిస్తూ బూడిద గుమ్మడికాయలతో దిష్టి తీశారు. అనంతరం నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు మహిళలతో కలిసి కేక్ కట్ చేసి జగన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమానికి నేతృత్వం వహించిన మంగళగిరి నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు చిలువూరు ఫిలోమిన మాట్లాడుతూ.. "జగనన్న నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి. బడుగు, బలహీన వర్గాలకు ఆయన ఎప్పుడూ ఆశాజ్యోతిలా ఉంటారు. రాష్ట్రాన్ని కాపాడేందుకు జగన్ మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం," అని అన్నారు. జిల్లా యాక్టివిటీ కార్యదర్శి మల్లవరపు సుధారాణి మాట్లాడుతూ.. జగన్ వల్లే రాష్ట్రంలో పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందని, ఆయన మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. రాష్ట్ర మహిళా విభాగ జాయింట్ సెక్రటరీ భూక్య షాలిని మాట్లాడుతూ.. పేదలను ఉన్నత స్థాయిలో ఉంచాలని తపించే మంచి మనసున్న వ్యక్తి జగన్ అని, మళ్లీ జగనన్న రాజ్యం రావాలని కోరుకున్నారు. వేడుకల్లో జిల్లా యాక్టివిటీ కార్యదర్శి మల్లవరపు సుధారాణి, తాడేపల్లి పట్టణ మహిళా అధ్యక్షురాలు దర్శి విజయశ్రీ, తాడేపల్లి మండల అధ్యక్షురాలు నాగస్రవంతి, మంగళగిరి మండల వర్క్ ప్రెసిడెంట్ రాణి ప్రియ, ఐటి విభాగ అధ్యక్షురాలు తమ్మిశెట్టి గౌతమి, దుగ్గిరాల మండల అధ్యక్షురాలు సంసోనమ్మ, మంగళగిరి పట్టణ కమిటీ కార్యదర్శి తుమ్మ పద్మ, సభ్యులు మిట్ట నిర్మల, ఉపాధ్యాయులు దొడ్డ అనిత తదితర మహిళా కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# నేడు అనకాపల్లిలో చంద్రబాబు పర్యటన

**'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర'లో పాల్గొననున్న ముఖ్యమంత్రి**

**అమరావతి, డిసెంబర్ 19 (సమయం న్యూస్):**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం అనకాపల్లి జిల్లాలో విస్తృతంగా పర్యటించనున్నారు. ప్రతిష్టాత్మకమైన 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో పాల్గొనడంతో పాటు విద్యార్థులు, మత్స్యకారులు, పార్టీ శ్రేణులతో వేర్వేరుగా సమావేశం కానున్నారు. అమరావతి నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి నేరుగా అనకాపల్లి జిల్లాకు చేరుకుంటారు. 11:30 గంటలకు కశింకోట మండలం తల్లపాలెంలో విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొంటారు. బంగారాయ్యపేట గ్రామానికి వెళ్లి అక్కడ ఏర్పాటు చేసిన 'సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్'ను పరిశీలిస్తారు. అక్కడే 'స్వర్ణాంధ్ర ఉ స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో పాల్గొంటారు. తల్లపాలెంలో జరిగే 'ప్రజావేదిక' బహిరంగ సభలో ప్రసంగిస్తారు. ఉగ్గినపాలెం గ్రామంలో నియోజకవర్గ పార్టీ నాయకులు, కార్యకర్తలతో అంతర్గత సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. అనంతరం స్థానిక మత్స్యకారులతో భేటీ అయి వారి సమస్యలపై చర్చిస్తారు. అనకాపల్లి పట్టణంలో మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారి వాజపేయి విగ్రహాన్ని ఆవిష్కరిస్తారు. రాత్రికి పర్యటన ముగించుకుని తిరిగి అమరావతికి చేరుకుంటారు.

# యూత్ లో 'యువ-2025' జోష్

- కేఎల్ లో ఆకట్టుకున్న జానపద నృత్యాలు, గీతాలాపన
- నైపుణ్యాభివృద్ధి, సామాజిక బాధ్యతపై నిపుణుల దిశానిర్దేశం
- నేడు విజేతలకు బహుమతుల ప్రదానం: కమిషనర్ ఎస్. భరణి

**విజయవాడ, డిసెంబర్ 19 (సమయం న్యూస్):**

విజయవాడ సమీపంలోని వడ్డేశ్వరంలో ఉన్న కే ఎల్ యూనివర్సిటీ వేదికగా జరుగుతున్న ప్రతిష్టాత్మక రాష్ట్ర స్థాయి యువజనోత్సవాలు 'యువ-2025' రెండో రోజు అత్యంత ఉత్సాహంగా, కోలాహలంగా కొనసాగుతున్నాయి. ప్రస్తుత పోటీ ప్రపంచానికి దీటుగా యువతలో దాగి ఉన్న





నైపుణ్యాలను వెలికితీయడం, వారిని భవిష్యత్ దిశగా ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ ఉత్సవాలు జరుగుతున్నాయి. శుక్రవారం క్యాంపస్ అంతా యువత కేరింతలు, సాంస్కృతిక కార్యక్రమాలతో సందడిగా మారింది. ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు నిర్వహించిన సాంస్కృతిక పోటీలు కార్యక్రమానికి మరింత శోభను తీసుకొచ్చాయి. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి తరలివచ్చిన కళాకారులు జానపద నృత్యాలు, జానపద గీతాలాపన పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. వారి ప్రదర్శనలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అలాగే చిత్రలేఖన పోటీల్లో యువత తమ సృజనాత్మకతకు పదును పెడుతూ అద్భుతమైన చిత్రాలను గీశారు. కేవలం వినోదమే కాకుండా విజ్ఞానమే ప్రధాన అజెండాగా పలు కార్యక్రమాలు జరిగాయి. యువతను వివిధ అంశాలకు అనుగుణంగా గ్రూపులుగా విభజించి, ఆయా రంగాల్లో నిష్ణాతులైన మార్గదర్శకులతో ప్రత్యేక సెషన్లను నిర్వహించారు. భవిష్యత్తులో ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలి? తమ ఆలోచనలను వాస్తవ రూపంలోకి ఎలా తీసుకురావాలి? అనే అంశాలపై వక్తలు యువతకు క్షుణ్ణంగా దిశానిర్దేశం చేశారు. సమకాలీన సమాజంలో యువత పోషించాల్సిన పాత్ర, సామాజిక అంశాలపై వారి అభిప్రాయాలు, బాధ్యతలపై సుదీర్ఘ చర్చలు జరిగాయి. ఈ సందర్భంగా యువజన సర్వీసుల శాఖ కమిషనర్ శ్రీమతి ఎస్. భరణి మాట్లాడుతూ.. 'యువ సంకల్ప్-2025'లో భాగంగా పలువురు సీనియర్ ఐఏఎస్ అధికారుల సమక్షంలో ఈ కార్యక్రమాలు విజయవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. మూడు రోజుల పాటు సాగే ఈ ఉత్సవాల్లో వివిధ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విజేతలకు శనివారం (మూడో రోజు) బహుమతులు ప్రదానం చేయనున్నట్లు ఆమె వెల్లడించారు.

# భారత ఎన్నికల కమిషనర్ శ్రీశైలంలో ఘన స్వాగతం

**మల్లికార్జున స్వామి వారి దర్శనార్థం విచ్చేసిన జ్ఞానేశ్ కుమార్**



**శ్రీశైలం, డిసెంబర్ 19 (సమయం న్యూస్):**

ప్రముఖ శైవ క్షేత్రమైన శ్రీశైలంలో శుక్రవారం భారత ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ పర్యటించారు. శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకునేందుకు కుటుంబ సమేతంగా ఆయన క్షేత్రానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయనకు జిల్లా యంత్రాంగం మరియు ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. శ్రీశైలంలోని భ్రమరాంబ అతిథి గృహానికి చేరుకున్న జ్ఞానేశ్ కుమార్‌ను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్, జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా, జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్, జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అధికారులు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. ఈ పర్యటనలో ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌తో పాటు వారి ధర్మపత్ని శ్రీమతి అనురాధ కుమార్ కూడా పాల్గొన్నారు. వీరు స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీనివాసరావు దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# ఏజెన్సీ వాసులకు గుడ్ న్యూస్

**నేడు 10 నూతన అంబులెన్స్‌ల ప్రారంభం**

**రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి సౌజన్యంతో అందజేత**

**అత్యవసర సేవల కోసం అరకు ఎంపీ తనూజ రాణి వెల్లడి**

**పాడేరు, డిసెంబర్ 19 (సమయం న్యూస్):**

అల్లూరి సీతారామరాజు జిల్లాలోని మారుమూల గిరిజన ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా మరో 10 నూతన అంబులెన్స్ లు అందుబాటులోకి రానున్నాయి. విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ వి. విజయసాయి రెడ్డి సౌజన్యంతో సమకూరిన ఈ వాహనాలను రేపు (శనివారం, డిసెంబర్ 20న) పాడేరులో లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఈ విషయాన్ని అరకు ఎంపీ గుమ్మ తనూజ రాణి వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి. కృష్ణమూర్తి నాయక్ మాట్లాడుతూ.. కొండల నడుమ ఉండే మారుమూల గ్రామాల నుంచి రోగులను, గర్భిణులను అత్యవసర సమయాల్లో సకాలంలో ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించేందుకు ఈ అంబులెన్స్‌లు ఎంతో దోహదపడతాయని తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో వైద్య వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ఈ అంబులెన్స్‌ల ఏర్పాటు జరిగిందన్నారు.

# 14 మందికి కారుణ్య నియామకాలు

**వారసులకు ఉద్యోగ పత్రాలు అందజేత**



**మచిలీపట్నం, డిసెంబర్ 19 (సమయం న్యూస్):**

వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తూ, సర్వీసులో ఉండగానే మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు అండగా నిలిచేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా 14 మంది మృతుల వారసులకు కారుణ్య నియామక పత్రాలను జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అందజేశారు. శుక్రవారం మచిలీపట్నంలోని కలెక్టరేట్‌లో గల తన ఛాంబర్‌లో ఈ కార్యక్రమం జరిగింది. కుటుంబ పెద్దను కోల్పోయి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న బాధిత కుటుంబ సభ్యులకు ఈ ఉద్యోగాల ద్వారా భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె. చంద్రశేఖర రావు, కలెక్టరేట్ పరిపాలన అధికారి రాధిక తదితరులు పాల్గొన్నారు.


# ఏపీ గజగజ

**ఆంధ్రా ఊటీలో వణికిస్తున్న చలి పులి**

**డుంబ్రిగుడలో అత్యల్పంగా 3.8 డిగ్రీల నమోదు**

**దట్టమైన పొగమంచుతో వాహనదారుల ఇక్కట్లు**

**అరకు/విశాఖ, డిసెంబర్ 19 (సమయం న్యూస్):**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చలి తీవ్రత ఒక్కసారిగా పెరిగిపోయింది. ముఖ్యంగా 'ఆంధ్రా ఊటీ'గా పేరుగాంచిన అరకులోయ, మన్యం ప్రాంతాలు చలి గుప్పిట్లో చిక్కుకున్నాయి. ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోవడంతో ఏజెన్సీ వాసులు గజగజ వణికిపోతున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని పలు ప్రాంతాల్లో సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. డుంబ్రిగుడ లో అత్యల్పంగా 3.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదై రికార్డు సృష్టించింది. జి. మాడుగుల: 4.1 డిగ్రీలు, హుకుంపేట: 6.2 డిగ్రీలు, ముంచంగిపుట్టు, పాడేరు: 6.9 డిగ్రీలు, పెదబయలు: 7.1 డిగ్రీలు, చింతపల్లి: 7.5 డిగ్రీలు నమోదైంది. ఉష్ణోగ్రతలు పడిపోవడంతో ఏజెన్సీ ప్రాంతమంతా దట్టమైన పొగమంచు అలుముకుంది. ఉదయం 9 గంటలైనా మంచు వీడకపోవడంతో రోడ్లపై వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు పర్యాటకులు ఈ చలిని ఆస్వాదిస్తున్నప్పటికీ, స్థానికులు మాత్రం చలి తీవ్రత తట్టుకోలేక ఇబ్బంది పడుతున్నారు.